సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 242, పేజీలు : 10+4 వెల : 6.50


కాబూల్‌లో ఆత్మాహుతి దాడి.. 23 మంది మృతి 5లో

సిడిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ చౌహాన్

# యాదాద్రికి మరో రూ. 43 కోట్లు


సిఎం కెసిఆర్ దంపతులు శుక్రవారం యాదాద్రిలో ప్రత్యేకపూజల్లో పాల్గొన్న దృశ్యం

## అభివృద్ధి చర్యలు సత్వరమే సాగాలని సిఎం కెసిఆర్ ఆదేశం

ఆధ్యాత్మిక వైభవం ప్రతిబింబించేలా నిర్మాణాలు

100 ఎకరాలలో 'నృసింహ అభయారణ్యం'

50 ఎకరాల్లో అద్భుతమైన కల్యాణమంటపం

1 కిలో 16 తులాల బంగారానికి చెక్కు సమర్పించిన కెసిఆర్ దంపతులు


శుక్రవారం వందేభారత్ రైలు ప్రారంభించి బోగీలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## 'వందేభారత్' ఎక్స్‌ప్రెస్ ప్రారంభించిన ప్రధాని

గాంధీనగర్, ముంబయి మధ్య ప్రయాణం 2లో

రైలులో కొంతదూరం ప్రయాణించిన ప్రధాని మోడీ

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో రాజగోపాల్ రెడ్డి భేటీ

2లో


శుక్రవారం న్యూఢిల్లీలో ఆశాపరేఖ్‌కు ఫాల్కే అవార్డు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఆశాపరేఖ్‌కు ఫాల్కే ప్రదానం

**జాతీయ చలనచిత్ర అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము**

**అజయ్‌దేవగన్, సూర్యకు ఉత్తమనటుడు పురస్కారం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** బాలివుడ్ సీనియర్‌నటి ఆశాపరేఖ్ సినీరంగంలో అత్యున్నతంగా భావిస్తున్న దాదాసాహెబ్ పాల్కే అవార్డును స్వీకరించారు. శుక్రవారం విజ్ఞాన్‌భవన్‌లోజరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె ఈఅవార్డు అందుకున్నారు. 79ఏళ్ల సీనియర్‌నటి 2020 సంవత్స రానికి గాను పాల్కే అవార్డుకు నామినేట్ అయ్యారు. తన 80వ పుట్టినరోజుకు ఒకరోజు ముందే ఈ గుర్తింపు తనకు రావడం తన అదృ ష్టంగా భావిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. కరోనా మహమ్మారి కారణంగా జాతీయ ఫిలిం అవార్డులు ఏడాది పాటు ఆలస్యం అయ్యాయి. బాలనటిగా బాలివుడ్‌లో 1952లోనేప్రవేశించి ఆస్మాన్‌తో తెరంగేట్రం చేసారు. తీస్రీమంజిల్, కటిపతంగ్, కారవాన్ వంటి ≫2




## కాంగ్రెస్ అధ్యక్ష బరిలో ముగ్గురు నేతలు

దిగ్విజయ్ కూడా వెనక్కి

తెరపైకి మల్లికార్జున ఖర్గే

శశిథరూర్, త్రిపాఠి నామినేషన్లు


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షపదవికి జరుగుతున్న సంస్థాగత ఎన్నికల్లో నెలకొన్న కోల్డ్‌వార్‌కు తెరపడింది. నిన్న మొన్నటివరకూ రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లాట్‌పేరు ప్రముఖంగా వినవచ్చింది. అయితే జోడుపదవుల సంస్కృతికి స్వస్తిచెప్పాలని, ఒక వ్యక్తికి ఒకేపదవి అన్న సిద్ధాంతాన్ని అమలుచేయడంతో రాజస్థాన్ సిఎం పదవిని వదులుకునేందుకు గెహ్లాట్ ఇష్టపడలేదు. దీనితో ఆయన అధ్యక్ష ఎన్నిక రేసునుంచి తప్పుకున్నారు. అలాగే మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్ సైతం రేసునుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. తాజాగా ఇపుడు కేరళ కాంగ్రెస్ సీనియర్‌నేత శశిథరూర్; రాజ్యసభ విపక్షనేత కేంద్ర మాజీ మంత్రి మల్లిఖార్జున్‌ఖర్గే, కెఎన్ త్రిపాఠిలు మాత్రమే రేసులో ఉన్నారు. నామినేషన్ల దాఖలుకు శుక్రవారం తుదిగడువు కావడంతో ముగ్గురునాయకులు తమతమ నామినేషన్లు దాఖలుచేసారు. మల్లిఖార్జున్‌ఖర్గే తన నామినేషన్ పత్రాలను రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్; మాజీ కేంద్ర మంత్రి ఆనంద్‌శర్మ, మాజీ మహారాష్ట్ర సిఎం పృథ్వీరాజ్ చవాన్‌లతో వెళ్లి నామినేషన్లను దాఖలు చేసారు. శర్మ, చవాన్‌లు ఇద్దరూ ≫7

భారతదేశం గొప్పగా సంకల్పించడమే కాదు... వాటిని సాకారం కూడా చేస్తుంది. ఈ అమృత కాలంలో ప్రగతిశీల భారతావని నిర్మాణానికి దేశం సంకల్పించింది.
- నరేంద్ర మోదీ

ప్రగతి-శీల భారతదేశం కోసం మహా సంకల్పం

భారతదేశంలో నేటి నుంచి డిజిటల్ అనుసంధానంలో నవ శకానికి శ్రీకారం
ప్రారంభం కానున్న 5జి సేవలు
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా
5G
న్యూఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఉదయం 10 గంటల నుంచి భారత మొబైల్ మహా సదస్సు

ప్రగతి-శీల భారతదేశం కోసం ఆధునిక మౌలిక వసతులు
- 'పిఎం గతిశక్తి' కింద బహువిధ మౌలిక వసతుల అభివృద్ధి
- విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 142కు పెంపు; మెట్రో రైలు సౌకర్యం 5 నుంచి 20 నగరాలకు విస్తరణ

ప్రగతి-శీల భారతదేశం కోసం కీలక సంస్కరణలు
- వ్యాపార నిర్వహణ పై భారం... పన్ను భారం తగ్గించిన 'జీఎస్టీ'; పన్ను వసూళ్లలో పారదర్శకత
- ఆర్థిక అశక్తత-దివాలా స్మృతితో బ్యాంకులు, వ్యాపారాలకు ప్రయోజనం

ప్రగతి-శీల భారతదేశం కోసం డిజిటలీకరణలో ముందంజ
- దేశవ్యాప్తంగా ఉమ్మడి సేవా కేంద్రాలు; ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్కుతో 1.81 లక్షల గ్రామాల అనుసంధానం
- ప్రపంచవ్యాప్త డిజిటల్ లావాదేవీల్లో భారత్ అగ్రస్థానం; నేటిదాకా రూ.208 లక్షల కోట్ల మేర యూపీఐ లావాదేవీలు

ప్రగతి-శీల భారతదేశం కోసం ప్రజలకు సాధికారత
- అందరి ఆకాంక్షలు నెరవేర్చే సంకల్పం; ప్రతి ఒక్కరికీ ఇల్లు, నీరు, విద్యుత్తు, మరుగుదొడ్డి వగైరా కనీస వసతుల కల్పన
- పొలం నుంచి మార్కెట్ దాకా రైతుకు సంపూర్ణ మద్దతు
- నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి, స్వయం ఉపాధికి ప్రోత్సాహం

cbc 22201/13/0121/2223

# 'వందేభారత్' ఎక్స్‌ప్రెస్ ప్రారంభించిన ప్రధాని



శుక్రవారం గాంధీనగర్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

**గాంధీనగర్:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్..ముంబయి మధ్య సెమీ హైస్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించారు. ఆ రైలులో కొంతదూరం ప్రయాణించారు. శుక్రవారం ఉదయం 10..30 సమయంలో గాంధీనగర్ క్యాపిటల్ రైల్వేస్టేషన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆ తర్వాత రైలెక్కి అందులో ప్రయాణికులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. అదే రైలులో అహ్మదాబాద్ కాల్పూర్ రైల్వేస్టేషన్ వరకు ప్రయాణించారు. మోదీతోపాటు రైల్వే సిబ్బంది కుటుంబాలు, మహిళా వ్యాపారులు, యువకులు ఆ రైలులో ప్రయాణించారు. ఆ సందర్భంగా ప్రధానితో ఫోటోలు తీసుకున్నారు. ప్రధాని మోదీ తాజాగా ప్రారంభించింది దేశంలో మూడో వందేభారత్ రైలు. గాంధీనగర్ నుంచి ముంబయి మధ్య నడిచే ఈ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు కమర్షియల్‌సేవలు అక్టోబర్ 1 నుంచి ప్రారంభమవుతాయి. ఆదివారం మినహా వారంలో ఆరు రోజులు ఈ రైలును నడిపిస్తారు. 16 కోచ్‌లుండే ఈ రైలులో ప్రయాణికుల సామర్థ్యం 1128. కాగా, ఈ రైలు మధ్యలో మూడు స్టేషన్లు.. సూరత్, వడోదర, అహ్మదాబాద్‌లలో ఆగుతుంది. ఈ మార్గంలో ఈ రైలు కనిష్ట ధర రూ.1385 కాగా, గరిష్ట ధర రూ.2505. దేశంలో తొలి వందేభారత్ రైలును 2019లో న్యూఢిల్లీ..వారణాసి మార్గంలో ప్రారంభించారు. రెండోది న్యూఢిల్లీ..శ్రీమాతా వైష్ణోదేవి మార్గంలో ప్రవేశపెట్టారు. రెండురోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ గురువారం గుజరాత్ వెళ్లారు. ఆరోజు సూరత్,భావ్‌నగర్‌లలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.



అహ్మదాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభించి రైల్లో విద్యార్థినులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## మరో రూ.2,500 కోట్ల అప్పుకు నోటిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మరో 2,500 కోట్ల రూపాయల మేర అప్పు చేసేందుకు నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంక్ సమక్షంలో సెక్యూరిటీ బాండ్లను వేలం వేయడం ద్వారా ఈ అప్పును సేకరించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబర్ 3వ తేదీన రిజర్వ్ బ్యాంక్ ఈ వేలాన్ని నిర్వహించడం ద్వారా 2,500 రూపాయలను సమ కూర్చుకోనుంది. వీటిలో 1,000 కోట్ల రూపాయలు 12 ఏళ్ల కాలపరిమితి, మరో 1,000 కోట్ల రూపాయలు 13ఏళ్ల కాలానికి, మిగిలిన 500 కోట్ల రూపాయలు 14 ఏళ్ల కాలపరిమితితో ఈ అప్పును సేకరిస్తోంది. కాగా కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకూ ఫిజికల్ రెస్పాన్స్ బిటిటీ బడ్జెట్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌ఎంబి) పరిధిలోకి లోబడి సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ఇప్పటి వరకూ 20,000 కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించింది. తాజాగా ఇప్పుడు మరో 2,500 కోట్ల రూపాయల విలువైన బాండ్లను వేలం వేయడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంత వరకూ 22,500 కోట్ల రూపాయలకు అప్పులు చేరుకోనున్నాయి.

## యాదాద్రికి మరో రూ. 43 కోట్లు

**యాదగిరిగుట్ట సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు దంపతులు, కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుంచి శుక్రవారం ఉదయం రోడ్డుమార్గంలో యాదగిరిగుట్టకు చేరుకున్నారు. యాదాద్రి గుట్ట మెట్టు వాహనంలో గిరిప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి అభివృద్ధిపై మంత్రులు, అధికారులతో సీఎం కెసిఆర్ సమీక్ష జరిపారు. యాదాద్రి ఆలయానికి అనుబంధంగా జరిగే నిర్మాణాలు ఆధ్యాత్మిక శోభ విలసిల్లేలా అత్యంత వైభవంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. యాదాద్రి అభివృద్ధి కోసం రూ.43 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావును సీఎం ఫోన్లో ఆదేశించారు. మొత్తం వైటీడీఏకు 2157 ఎకరాల భూమిని రెవెన్యూశాఖ పూర్తిస్థాయిలో అప్పగించు దని, దాని నిర్వహణను వైటీడీఏ అధికారులు చూసుకోవాల్సి ఉంటుందని సీఎం పేర్కొన్నారు. ఈ భూమిలో ఆలయ అవసరాలు, పోలీసుశాఖ, ఫైర్ స్టేషన్, హెల్త్, రవాణా, పార్కింగ్ వంటి యాదాద్రి అభివృద్ధికి సంబంధించిన అనుబంధ సేవల కోసం మాత్రమే వినియోగించాలని సీఎం సూచించారు. ఆలయ అర్చకులు, సిబ్బందికి కూడా ఇందులోనే ఇళ్ల స్థలాలను కేటాయించాలని అధికారులను సీఎం ఆదేశించారు. యాదాద్రిలో ఉన్న విలేకరులకు వైటీడీఏ బయటప్రాంతంలో ఇళ్ల స్థలాలను కేటాయించి, పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేయాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారు. యాదాద్రి టెంపుల్ టౌన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న కాటేజీల నిర్మాణం, ఆలయ వైభవాన్ని ప్రతిబింబించేలా, పవిత్రమైన భావన వచ్చేలా ఉండాలని సీఎం అన్నారు. దాతలు కాటేజీల నిర్మాణం కోసం ఇచ్చే విరాళాలకు ఆదాయ పన్నుమినహాయింపునకు సంబంధించిన 80జి అనుమతులు వెంటనే తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ఒక ప్రణాళిక ప్రకారం యాదాద్రి పరిసరాలు అభివృద్ధి కావాలన్నారు. హెలీపాడ్ ల నిర్మాణం కూడా చేపట్టాలన్నారు. యాదాద్రి ఆలయ వైభవానికి అనుగుణంగా వైటీడీఏ సమీపంలో జరిగే ప్రైవేటు నిర్మాణాలకు, జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే అధికారులు అనుమతులివ్వాలన్నారు. వైటీడీఏ పరిధిలో ఉన్న 100 ఎకరాల అడవిని "నృసింహ అభయారణ్యం" పేరిట అద్భుతంగా అభివృద్ధి చేయాలని, స్వామివారి నిత్య పూజలు, కల్యాణం, అర్చనలకు అవసరమైన పూలు, పత్రాలు ఆ అరణ్యంలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. 50 ఎకరాల్లో అమ్మవారి పేరుమీద ఒక అద్భుతమైన కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టాలన్నారు. ఆలయం సహా రింగు రోడ్డు మధ్యలో ఏ ప్రాంతంలోనూ ఒక్క చుక్క నీరు నిలబడకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు సహా ఇతర అన్నిచోట్ల ఎలాంటి చిన్నఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. దీక్షాపరుల మంటపం, వ్రత మంటపం, ఆర్జీత బస్టాండ్, స్టామ్ వాటర్ డ్రయిన్ల నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 250 ఎకరాలలో నిర్మించే 250 కాటేజీలను నాలుగు భాగాలుగా విభజించి, నాలుగురకాల ఆధ్యాత్మిక డిజైన్లతో సుందరంగా, అద్భుతంగా నిర్మించాలని, వాటికి ప్రహ్లాద, యాద మహర్షి తదితర ఆలయ చరిత్రకు సంబంధించినపేర్లను పెట్టాలని సీఎం సూచించారు. ఆలయ ఆదాయం, ఖర్చులఆడిటింగ్ వ్యవస్థ అత్యంత పారదర్శకంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటూ, ఆలయ నిర్వహణ కోసం నిధుల నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. మినీ శిల్పారామం తరహాలో ఒక మీటింగ్ హాల్, స్టేజ్, స్క్రీన్ ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న సీఎం కేసీఆర్ దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ గారి కుటుంబం తరుపునుంచి మనవడు హిమాన్షు యాదాద్రీశునికి ప్రస్తాలు సమర్పించారు. కిలో బంగారం కోసం చెక్కును అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్..స్వామివారి ఆలయ గోపురానికి బంగారు తాపడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు తమ కుటుంబం తరఫున ప్రకటించిన 1కిలో 16తులాల బంగారానికి సంబంధించిన రూ.52.48 లక్షలచెక్కును సిఎం దంపతులు, కుటుంబ సభ్యుల సమక్షంలో వారి మనవడు కల్వకుంట్ల హిమాన్షురావు చేతుల మీదుగా దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి, ఆలయ అధికారులకు అందజేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి ఇసి షెడ్యూల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు30:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీకి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. ప్రస్తుత ఎమ్మెల్సీ కె. జనార్ధన్‌రెడ్డి పదవీ కాలం వచ్చే ఏడాది మార్చి 29న ముగియనుంది. ఈ క్రమంలో నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్ల జాబితా తయారీకి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. డీనోవో పద్ధతిలో ఓటరు జాబితా తయారీకి ఎన్నికల సంఘం షెడ్యూల్ ఇవ్వగా... దీని ప్రకారం గతంలో ఉన్న ఓటు హక్కుతో సంబంధం లేకుండా మళ్లీ ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఓటు హక్కుకోసం అర్హులైన ఉపాధ్యాయులు ఫారం-18 భర్తీ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఓటు హక్కుకోసం శనివారం నుంచి నవంబర్ 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటించి డిసెంబర్ 9వ తేదీ వరకు అభ్యంతరాలు,వినతులు స్వీకరిస్తారు.

## ఫాల్కే ప్రదానం

≫ చిత్రాలు ఆమెకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దిల్‌దేఖో, జబ్ ప్యార్ కిసిసే హోతాహై, ఫిర్ వోహీదిల్‌లాయాహూ, బహారోంకే సప్నే వంటి చిత్రాలు ఆమెనటనకు గీటురాయిగా నిలిచాయి. గుజరాత్; పంజాబి, కన్నడ చిత్రాల్లో కూడా ఆమె నటించారు. నటిగానే కాకుండా ఆశాపరేఖ్ దర్శకనిర్మాతగా కూడా వ్యవహరించారు. 1999లో తన చివరిచిత్రం సర్ ఆంఖోంపర్ చిత్రంలో కనిపించారు. అలాగే ఇతర అవార్డుల పరంగా 68వ జాతీయ ఉత్తమ చిత్ర అవార్డుల్లో సూరారై పొట్రు, తన్హాజీ చిత్రాలకు అజయ్ దేవ్‌గన్, సూరియా ఉత్తమ నటులుగా అవార్డులు సాధించారు. అపర్ణా బాలమురళి ఉత్తమ నటి అవార్డును స్వీకరించింది.
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగానే వీరంతా అవార్డులు అందుకున్నారు. తమిళచిత్రం సూరారై పొట్రు ఉత్తమ స్క్రీన్‌ప్లే, మంచి బ్యాక్‌గ్రౌండ్ సంగీతం అవార్డు ఉత్తమ ఫీచర్‌ఫిలిమ్ అవార్డును కూడా అందుకుంది.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
62.25 కోట్లు
మరణాలు-65.47లక్షలు

**దేశంలో**
తాజా కేసులు -3938
మరణాలు - 9

**తెలంగాణలో**
తాజా కేసులు- 93
మృతులు -0

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో రాజగోపాల్ రెడ్డి భేటీ

### మునుగోడు వ్యూహంపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు30:** మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. నల్లగొండ జిల్లా మునుగోడు నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన రాజగోపాల్‌రెడ్డి.... ఇటీవలే కాంగ్రెస్ పార్టీతో పాటు మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ వెంటనే ఆయన అమిత్‌షా సమక్షంలోనే బిజెపిలో చేరిపోయారు. కోమటిరెడ్డి రాజీనామాతో త్వరలోనే మునుగోడుకు ఉప ఎన్నిక జరగనుంది. ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థిగా రాజగోపాల్‌రెడ్డే బరిలోకి దిగనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం అమిత్‌షాతో భేటీ అయిన రాజగోపాల్‌రెడ్డి... మునుగోడు ఉప ఎన్నికలపైనే కేంద్ర మంత్రితో చర్చించారు. మునుగోడులో బిజెపికి పెరుగుతున్న ఆదరణతో పాటుగా ఇతర పార్టీల ఎన్నికల వ్యూహాలపైనా ఆయన అమిత్‌షాతో చర్చించారు.

**ట్విట్టర్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని బ్లాక్ చేసిన కెటిఆర్**
కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్‌లో బ్లాక్ చేశారు. ఈ విషయాన్ని రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం రాత్రి ట్విట్టర్ వేదికగానే వెల్లడించారు. కెటిఆర్ తీసుకున్న ఈ నిర్ణయంతో ఆయన చేసే ట్వీట్లు ఇక రాజగోపాల్‌రరెడ్డికి కనిపించవు. కెటిఆర్ చర్యపై రాజగోపాల్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. తెలంగాణ ద్రోహుల జాడ చెప్పలేక భయపడి తనను కెటిఆర్ బ్లాక్ చేశారంటూ ఆయన ఆరోపించారు. తెలంగాణ ద్రోహులు ఇచ్చిన కానుకలు స్వీకరించి వారికి పదవులు కట్టబెట్టిన మీరు... వారికి భయపడకుండా ఎందుకు ఉంటారని కూడా కెటిఆర్‌ను ఎద్దేవా చేశారు. చివరికి టిఆర్ఎస్ ఉద్యమ ద్రోహులతో నిండిపోయిందని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు అంటూ రాజగోపాల్‌రెడ్డి మరో కామెంట్ చేశారు.

## రానున్న రెండు రోజులు పలు జిల్లాలో భారీ వర్షాలు

### ఎల్లో అలర్ట్‌ను జారీ చేసిన వాతావరణ శాఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు30:** రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు,మెరుపులతో వానలు పడే అవకాశం ఉందని ఈ నేపథ్యంలోనే వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. శనివారం ఖమ్మం, సూర్యపేట, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్,నల్లగొండ,మహబూబాబాద్ తదితర జిల్లాల్లో నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షపాతం...**
శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షపాతం విరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 85 మి.మీ., మహబాబాబాద్‌లో 75 మి.మీ., వనపర్తిలో మి.మీ., మహబూబ్‌నగర్‌లో 64 మి.మీ., నాగర్‌కర్నూల్‌లో 59 మి.మీ., నల్లగొండలో 58 మి.మీ., వరంగల్‌లో 54మి.మీ., నారాయణపేటలో 49మి.మీ., జోగులాంబ గద్వాల్‌లో 48మి.మీ., మేడ్చల్ మల్కాజగిరిలో 18మి.మీ., రంగారెడ్డిలో 10మి.మీ., హైదరాబాద్‌లో 5 మి.మీ వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది.

## రాష్ట్రంలో తాజా కేసులు 93

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు30:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 93 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,37,885పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 9099 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,76,77,679మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,33,116 మంది కోలుకోగా (99.43శాతం) శుక్రవారం 103 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 658కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 45 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో1,భద్రాద్రి కొత్తగూడెంలో2, జగిత్యాలలో0, జనగామ్‌లో0,జయశంకర్ భూపాలపల్లిలో0,జోగులాంబ గద్వాలలో0,కామారెడ్డిలో0, కరీంనగర్‌లో4, ఖమ్మంలో2,కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో0, మహబూబ్‌నగర్‌లో1, మహబూబాబాద్‌లో1, మంచిర్యాలలో3, మెదక్‌లో5, మేడ్చల్ మల్కాజిగిరిలో4, ములుగులో0,నాగర్‌కర్నూలులో0, నల్ల గొండలో2, నారాయణ్‌పేటలో2,నిర్మల్‌లో0, నిజామాబాద్‌లో4, పెద్దపల్లిలో 2, రాజన్న సిరిసిల్లలో 0, రంగారెడ్డిలో4, సంగారెడ్డిలో2, సిద్దిపేటలో 0,సూర్యపేటలో 0, వికారాబాద్‌లో1,వనపర్తిలో2,వరంగల్ రూరల్‌లో0, హన్మకొండలో4,యాదాద్రి భువనగిరిలో2 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

1-10-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, శార్తి హస్త
షష్ఠి రా.08-12; జ్యేష్ఠ రా.03-39
వర్జ్యం ఉ.10-17 ల 11-47
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు పూర్తి. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**వృషభం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** తాహతుకు మించిన రుణాలు చేయకండి. చర్చలు వాయిదా.

**కర్కాటకం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి.ముఖ్య నిర్ణయాలు అమలు.

**సింహం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. ఆకస్మిక ఖర్చులుంటాయి.

**తుల:** ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. వ్యవసాయదారులకు సామాన్యం.

**ధనుస్సు:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. చిరు వ్యాపారులకు లాభం.

**మీనం:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:30/09/22

DAY - SINGAM SERIES Dr No:154
1st Prize Rs.100000/- 847195
2nd Prize Rs.7000/- 95512
3rd Prize Rs.3500/-
00017 11325 34438 52183 54471
69248 74861 94805 95413 97603
4th Prize Rs.200/-
1345 2542 2654 6179 6380 8405 9137
9532 9790 9842
5th Prize Rs.100/-
3867 3870 4102 5078 5906 6317 6433
7227 8271 9213
6th Prize Rs.50/-
0012 1617 3065 4301 6507 7631 9107
0054 1742 3182 4371 6566 7656 9182
0118 1779 3338 4445 6645 7771 9228
0162 1872 3340 4446 6815 7800 9242
0313 1874 3386 4683 7008 7856 9263
0519 2052 3416 4735 7074 7933 9367
0671 2064 3423 4748 7090 7946 9419
0675 2339 3424 5235 7259 8121 9435
0904 2399 3428 5239 7380 8395 9692
0906 2431 3469 5359 7432 8629 9812
1077 2513 3648 5438 7534 8671
1185 2612 3714 5711 7554 8703
1204 2635 3990 5762 7595 8858
1230 2702 4088 5890 7602 8933
1461 2750 4146 6172 7611 9049

DAY - KUIL SERIES Dr No:154
1st Prize Rs.100000/- 687258
2nd Prize Rs.7000/- 18527
3rd Prize Rs.3500/-
08102 10831 17538 26292 27911
43197 45686 65821 81780 91662
4th Prize Rs.200/-
0559 3108 3558 4893 6194 7854 8591
9115 9258 9899
5th Prize Rs.100/-
1184 1341 3458 3719 5250 7141 7230
7776 8654 9885
6th Prize Rs.50/-
0011 2101 2994 4340 5862 7030 8171
0151 2167 3043 4421 5913 7031 8271
0165 2176 3141 4442 6135 7035 8277
0234 2222 3175 4496 6234 7268 8290
0773 2239 3402 4558 6251 7545 8620
0986 2272 3585 4638 6298 7578 8819
1014 2326 3709 4767 6373 7682 9170
1260 2410 3869 4834 6475 7791 9826
1294 2466 4000 4854 6536 7869 9888
1430 2741 4006 4993 6613 7979 9970
1440 2789 4029 5120 6675 8023
1696 2812 4044 5129 6884 8048
1854 2861 4095 5173 6905 8090
1894 2889 4105 5747 6959 8145
1898 2954 4268 5750 6988 8154

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:30/09/22

DAY - ROSA SERIES Dr No:154
1st Prize Rs.100000/- 445926
2nd Prize Rs.7000/- 22037
3rd Prize Rs.3500/-
01225 08863 09086 20538 23545
29715 59979 83195 83796 96834
4th Prize Rs.200/-
0232 0995 1376 1414 6201 6398 6708
6949 8170 8407
5th Prize Rs.100/-
2004 2769 3073 3741 3769 4540 6733
7574 7942 8681
6th Prize Rs.50/-
0144 1426 2595 3824 5884 7779 9061
0151 1765 2687 3863 5943 7943 9113
0345 1802 2745 3890 6098 8191 9296
0455 1867 2865 3966 6151 8223 9726
0505 1882 2929 4506 6236 8290 9810
0508 1898 2991 4758 6274 8535 9920
0528 1926 3155 5102 6299 8563 9923
0557 2065 3189 5163 6569 8608 9957
0613 2082 3206 5333 7104 8610 9963
0649 2105 3391 5400 7216 8659 9988
0756 2251 3441 5408 7324 8703
0864 2258 3520 5557 7362 8731
0905 2301 3526 5558 7407 8744
1002 2351 3708 5652 7660 8840
1409 2488 3792 5821 7735 9006

DAY - DEER SERIES Dr No:154
1st Prize Rs.100000/- 134684
2nd Prize Rs.7000/- 02360
3rd Prize Rs.3500/-
27841 34703 39403 39476 40308
50258 71666 76845 81992 91396
4th Prize Rs.200/-
1272 1594 2061 3138 4068 6093 6345
7657 8574 9809
5th Prize Rs.100/-
0648 1054 1167 1595 2097 4448 4918
5183 6091 9138
6th Prize Rs.50/-
0059 0993 2270 3942 5554 7356 9015
0146 1053 2498 3970 5625 7364 9129
0253 1063 2586 4087 5673 7607 9157
0416 1175 2793 4174 5797 7728 9193
0443 1218 2945 4434 6126 7733 9275
0496 1467 2992 4632 6143 7815 9540
0513 1506 3042 4794 6218 7926 9655
0551 1543 3106 4839 6238 7982 9816
0587 1728 3111 4844 6376 8100 9858
0717 1815 3210 5021 6524 8160 9896
0731 1881 3301 5256 6737 8291
0780 1995 3499 5308 7139 8354
0861 2095 3582 5361 7221 8384
0906 2103 3621 5378 7315 8468
0925 2228 3671 5470 7349 8792

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:30/09/22

DAY - THANGAM SERIES Dr No:154
1st Prize Rs.100000/- 732579
2nd Prize Rs.7000/- 44300
3rd Prize Rs.3500/-
05758 28057 31660 40251 41374
49103 52020 57605 72102 96829
4th Prize Rs.200/-
2633 2695 5553 5866 6409 7494 7497
7936 8994 9715
5th Prize Rs.100/-
0175 2148 4493 5525 5653 6062 7593
7988 8306 8987
6th Prize Rs.50/-
0086 1670 3593 5208 6589 7784 8942
0530 1871 3705 5224 6695 7813 9011
0584 2062 3780 5334 6717 7852 9058
0649 2302 3798 5398 6767 7891 9280
0691 2449 3845 5665 6994 7976 9335
0766 2462 3851 5848 7109 8255 9396
0790 2669 3867 5980 7297 8278 9439
0818 2697 3910 6027 7420 8340 9571
1027 2847 4051 6094 7423 8511 9654
1368 2946 4199 6133 7514 8541 9838
1428 3011 4579 6174 7517 8653
1444 3044 4744 6245 7601 8755
1470 3073 4949 6389 7671 8820
1568 3335 4987 6390 7699 8882
1584 3553 5151 6399 7774 8928

DAY - VAIRAM SERIES Dr No:13
1st Prize Rs.50000/- 548731
2nd Prize Rs.7000/- 16384
3rd Prize Rs.3500/-
03967 19597 32009 33140 33206
55028 75281 75557 76774 80628
4th Prize Rs.200/-
0630 0708 0737 0770 1271 1534 1775
2698 6804 7240
5th Prize Rs.100/-
0264 1807 4501 5668 5761 5938 7729
8054 8803 9356
6th Prize Rs.50/-
0061 1463 2503 4326 6497 7971 8964
0122 1500 2632 4775 6725 8158 9008
0147 1537 2728 4882 6797 8386 9094
0197 1617 3082 4924 6818 8462 9143
0214 1656 3293 5087 6821 8565 9336
0372 2037 3373 5158 6915 8577 9438
0387 2120 3482 5259 6978 8670 9630
0533 2163 3787 5309 7298 8675 9642
0598 2200 3836 5458 7475 8717 9798
0701 2212 3936 5572 7480 8728 9930
0962 2324 3991 5617 7497 8752
1081 2448 4018 5657 7571 8758
1286 2467 4134 5708 7597 8786
1374 2470 4257 5883 7714 8813
1450 2495 4289 6231 7861 8940

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:30/09/22

DAY - NALLANERAM SERIES Dr No:154
1st Prize Rs.50000/- 135178
2nd Prize Rs.7000/- 32532
3rd Prize Rs.3500/-
07748 14303 17383 28162 41110
41385 54436 54728 60879 88124
4th Prize Rs.200/-
0446 2493 6566 7373 7428 8650 9355
9392 9431 9869
5th Prize Rs.100/-
3440 3477 4019 5865 5891 5937 6557
7017 7368 8844
6th Prize Rs.50/-
0028 0705 2013 3537 5216 6681 8718
0038 0836 2065 3552 5227 6758 8814
0059 0840 2360 3561 5960 7145 9049
0062 1009 2387 3567 6147 7156 9160
0091 1023 2408 3792 6163 7175 9184
0141 1182 2423 3902 6257 7540 9278
0213 1266 2482 4113 6270 7610 9415
0288 1316 2488 4212 6375 7652 9561
0303 1373 2990 4333 6442 7782 9760
0457 1388 3015 4453 6487 8150 9929
0474 1439 3088 4492 6524 8157
0487 1615 3130 4521 6542 8300
0526 1682 3156 4793 6575 8511
0584 1785 3227 4901 6629 8611
0601 2006 3415 4913 6643 8678

DAY - MANI SERIES Dr No:13
1st Prize Rs.50000/- 827385
2nd Prize Rs.7000/- 55488
3rd Prize Rs.3500/-
08038 09821 13721 22043 22946
24879 32914 34301 46926 84975
4th Prize Rs.200/-
2213 2384 2478 3569 3756 5036 5841
5882 6167 9678
5th Prize Rs.100/-
0140 0566 0619 0786 3356 3489 4177
5197 5435 8495
6th Prize Rs.50/-
0005 1110 2469 3875 5504 7246 8914
0016 1350 2496 3995 5625 7303 9211
0174 1516 2528 4373 5773 7304 9308
0217 1621 2649 4398 5792 7335 9535
0249 1709 2733 4527 6088 7425 9552
0254 1727 2872 4619 6121 7588 9592
0270 1881 3194 4650 6161 7672 9653
0437 1964 3350 4798 6263 7713 9792
0597 2000 3438 4816 6292 7772 9833
0615 2242 3501 4830 6451 7805 9967
0636 2253 3518 5133 6490 8165
0675 2283 3624 5281 6556 8255
0819 2304 3658 5332 6923 8533
0822 2314 3710 5479 7122 8564
0870 2414 3749 5499 7203 8863

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:30/09/22

DAY - KUMARAN SERIES Dr No:154
1st Prize Rs.50000/- 927309
2nd Prize Rs.7000/- 43758
3rd Prize Rs.3500/-
26750 28771 32289 33227 41237
46823 57073 72312 92074 93471
4th Prize Rs.200/-
0160 0255 0268 1181 3370 6971 7000
7536 8884 9499
5th Prize Rs.100/-
1304 2982 3094 3200 3914 3919 5855
7550 7866 9546
6th Prize Rs.50/-
0078 1520 3170 4680 6687 7871 9059
0198 1562 3239 4848 6779 7885 9159
0213 1605 3376 5243 6847 8103 9198
0477 1685 3380 5280 6899 8299 9223
0566 1887 3576 5316 6929 8371 9284
0621 1902 3665 5378 7109 8396 9442
0691 2126 3750 5494 7431 8415 9541
0730 2367 3759 5541 7462 8518 9739
0857 2372 4199 5554 7544 8630 9848
0894 2441 4382 5973 7577 8717 9850
1000 2580 4516 6041 7582 8827
1139 2749 4528 6084 7601 8855
1327 2819 4610 6116 7760 8915
1380 2887 4612 6148 7809 8936
1514 3016 4640 6625 7819 9042

DAY - VISHNU SERIES Dr No:154
1st Prize Rs.50000/- 335642
2nd Prize Rs.7000/- 82892
3rd Prize Rs.3500/-
02167 31567 38936 59565 62228
65875 67408 79871 94035 95027
4th Prize Rs.200/-
0176 0729 3557 7122 7215 8607 9215
9283 9379 9762
5th Prize Rs.100/-
0165 0202 3233 4186 4918 6559 6881
7163 8006 8183
6th Prize Rs.50/-
0185 1485 3116 4682 6003 7347 8927
0216 1730 3312 4834 6043 7374 9150
0343 1930 3365 4863 6179 7597 9222
0399 2086 3423 4866 6331 7743 9240
0447 2155 3510 4976 6393 7826 9293
0796 2193 3542 5164 6431 7889 9401
0839 2341 3545 5282 6592 7997 9711
0928 2354 3600 5428 6814 8024 9714
0936 2635 3701 5476 7076 8029 9726
0956 2660 3772 5478 7191 8045 9844
1035 2735 4041 5652 7193 8111
1058 2742 4135 5724 7276 8255
1227 2809 4140 5898 7302 8317
1398 2899 4162 5926 7307 8464
1456 3072 4410 5962 7322 8804

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:30/09/22

SWARNALAXMI SERIES Dr No:154
1st Prize Rs.50000/- 315579
2nd Prize Rs.7000/- 37339
3rd Prize Rs.3500/-
15283 26306 37136 37932 59125
61314 61936 72405 83614 94220
4th Prize Rs.200/-
0953 1915 2367 2608 3444 4270 5944
6925 7116 8361
5th Prize Rs.100/-
0634 0651 1004 1579 3163 4775 5678
7905 9596 9995
6th Prize Rs.50/-
0185 1050 2698 5050 5957 7078 9031
0222 1166 2712 5074 6029 7495 9065
0358 1366 2848 5130 6092 7536 9112
0417 1428 3023 5270 6128 7694 9216
0419 1577 3036 5328 6402 8120 9261
0571 1646 3041 5403 6413 8130 9286
0585 1647 3073 5452 6416 8193 9296
0605 1710 3078 5508 6540 8241 9499
0712 2042 3459 5563 6608 8314 9538
0745 2113 3526 5582 6618 8421 9940
0836 2143 3581 5602 6619 8493
0859 2197 3925 5815 6640 8510
0940 2327 4487 5826 6742 8529
1007 2342 4509 5861 6928 8601
1033 2511 4879 5951 7013 8708

DAY - LION SERIES Dr No:13
1st Prize Rs.50000/- 558731
2nd Prize Rs.7000/- 93280
3rd Prize Rs.3500/-
14579 25460 36625 47108 47496
58361 69255 71254 82766 93793
4th Prize Rs.200/-
0355 2129 3759 4049 4445 5092 6460
8474 8665 9427
5th Prize Rs.100/-
0089 0257 1062 2305 5713 5947 6917
7032 8495 9329
6th Prize Rs.50/-
0198 1107 2157 3553 5238 7139 8742
0256 1187 2284 3565 5255 7200 8848
0370 1263 2323 3574 5363 7238 8873
0389 1353 2449 3640 5631 7319 9286
0406 1481 2462 3693 5817 7453 9372
0426 1511 2662 3752 6032 7556 9431
0531 1557 2664 3802 6400 7831 9462
0538 1561 2743 3803 6420 7851 9800
0707 1769 2770 3870 6549 8032 9938
0735 1773 3157 4234 6731 8118 9960
0841 1809 3161 4307 6760 8122
0945 1957 3178 4396 6870 8146
0980 1999 3383 4468 6911 8563
0984 2026 3455 4695 6926 8612
1082 2130 3544 5050 7126 8741

రాజద్రోహం కేసులో..

# జెఎన్‌యు విద్యార్థి షార్జీల్ ఇమామ్‌కు బెయిల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 :** జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం(జెఎన్‌యు) విద్యార్థి షార్జీల్ ఇమామ్‌కు దేశద్రోహం కేసులో ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇమామ్ చేసిన రెచ్చగొట్టే ప్రసంగాల వల్లే 2019లో ఢిల్లీలోని జామియానగర్‌లో హింస చెలరేగిందని కేసు నమోదైంది. సెక్షన్ 124ఎ(దేశద్రోహం),ఐపిసిలోని సెక్షన్ 153 ఎ(వర్గాల మధ్య శత్రుత్వాన్ని రగిలించడం) కింద ఇమామ్‌పై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో బెయిల్ మంజూరు చేస్తూ అడిషనల్ సెషన్స్ జడ్జి అనూజ్ అగర్వాల్ శుక్రవారం ఆదేశాలిచ్చారు. రాజద్రోహం కేసులో బెయిల్ దొరికినా, ఇమామ్‌పై ఇతర కేసులున్నందున ఆయన ఇంకా జ్యుడిషియల్ కస్టడీలోనే ఉంటారు. 2020 జనవరి నుంచి ఆయనకు బెయిల్ లభించలేదు. రాజద్రోహం కేసులో బెయిల్ ఇచ్చేందుకు 2021 అక్టోబర్‌లో సాకేత్ కోర్టు నిరాకరించింది. దాంతో,ఇమామ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు ఇమామ్ పిటిషన్‌ను పరిశీలించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇమామ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ తాజా ఆదేశాలు జారీ అయ్యాయి. పౌరసత్వ సవరణ చట్టానికి(సిఎఎకు) నిరసనగా 2019 డిసెంబర్‌లో జామియానగర్‌లో ప్రదర్శన జరిగింది. ఆ సందర్భంగా అక్కడి వాహనాలు, ఆస్తులపై దాడులు జరిగాయి. ఆ సంఘటన జరగడానికి రెండు రోజుల ముందు(డిసెంబర్ 13న) ఇమామ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినందునే ఆందోళనకారులు హింసకు పాల్పడ్డారని పోలీసులు తమ ఎఫ్‌ఐఆర్‌లో ఆరోపించారు.

# ఫెమా నిబంధనలు ఉల్లంఘించిన షావోమి ఇండియా

## రూ.5,551 కోట్లు స్వాధీనం చేసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశ విదేశీ మారకద్రవ్యచట్టాలను ఉల్లంఘించిందన అభియోగాలపై చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ షావోమిపై కేంద్రం చర్యలుచేపట్టింది. అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా విదేశాలకు నగదును తరలించడంపై దర్యాప్తుచేసింది. 5,551 కోట్ల రూపాయల మేర నగదును అక్రమంగా తరలించినట్లు మనీలాండరింగ్ కేసుల దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్ గుర్తించింది. అంతేకాకుండా ఇడి షావోమి టెక్నాలజీ ఇండియా సంస్థనుంచి 5551 కోట్లను స్వాధీనంచేసుకుంది. దేశ చరిత్రలో ఇదే ఇప్పటి వరకూ అత్యంత భారీ మొత్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం లేదా ఫోఎమా పరిధిలో ఈ నగదును స్వాధీనంచేసుకుంది. షావోమి నిధులు మొత్తం స్తంభింపచేసి స్వాధీనం చేసుకోవడంతో కార్పొరేట్ ఐటిరంగంలోనే ప్రకంపనలు సృష్టించింది. గడచిన ఏప్రిల్‌లోనే ఇడి షావోమి ఇండియా విదేశాలకు అక్రమ పద్ధతుల్లో నిధులు తరలిస్తుందని గుర్తించింది. రాయల్టీ సాకుచూపి నిధులన్నింటినీ తరలిస్తున్నట్లు తేల్చింది. రాయల్టీ అనే సాకుతో మొత్తం నిధులన్నింటినీ విదేశాలకు తరలించుకుంటున్నట్లు ఫెమా నిబందనలకు విరుద్ధమని ఇడి ఒక ప్రకటన విడుదలచేసింది. చైనాకు చెందిన షావోమి గ్రూప్‌లోని అనుబంధ సంస్థగా షావోమి ఇండియా కొనసాగుతోంది. 2014లోనే భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించింది. ఏడాది తర్వాతనుంచి చైనాకు తన రాబడుల న్నింటినీ తరలిస్తోంది.

మూడు విదేశీ సంస్థల నుంచి షావోమి ఇండియా ఎలాంటిసేవలు అందుకోలేదు. ఈ మూడు కంపె నీలకు భారత్‌లోని రాబడులను రాయల్టీల సాకునుచూపించి తరలించింది. అంతేకాకుండా ఫోన్ల తయారీ సంస్థ నగదు తరలింపులో బ్యాంకర్లను కూడా తప్పు దారిపట్టించింది. తమ మాతృసంస్థల ఆదేశాలను అనుసరించి భారత్‌లోని రాబడులు మొత్తం చైనాకు తరలించిందని తేలింది. మరో రెండు అమెరికా కేంద్రంగా ఉన్న సంబంధంలేని సంస్థలకు కూడా మళ్లించింది. అయితే మొత్తం నగదు తరలింపు అంతా షావోమి గ్రూప్‌సంస్థ ప్రయోజనాలకే వెళ్లిందని ఇడి ప్రకటించింది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం -VI
కలెక్టర్ వరంగల్ జిల్లా గారి ప్రాథమిక ప్రకటన
(భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ 1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016(నెం.21/2017))
వరంగల్ జిల్లా రాజపత్రము నెం.29/వరంగల్/2022, తేది:27.09.2022
జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఉత్తర్వు నెం.బి./546/2020, తేది:26.09.2022
జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఆదేశానుసారం, శ్రీయుత జిల్లా (R&B) అధికారి (Executive Engineer) వరంగల్ గారి రిక్విజిషన్ ప్రకారం ఈ దిగువ నిర్దిష్టపరచిన వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలం ల్యాబర్తిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.3-13 గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా HLB across Akeruvagu on R/F at Km.3/0-2 జగన్‌తండ నుండి ల్యాబర్తి నిర్మాణం కొరకు, ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016 (నెం.21/2017)అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం.33 రోడ్లు రవాణా మరియు భవనాలు (R.II) శాఖ తేది: 18.08.2021 ద్వారా ఈ యొక్క ప్రాజెక్ట్ ప్రజా ప్రయోజనార్థం భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం 2016 (నెం.21/2017)లోని సెక్షన్ 10ఎ లోని నిబంధనలు అనుసరించి ఛాప్టర్-2 లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3 లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు మినహాయింపబడినది.
కావున, ఈ ప్రాజెక్ట్ వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలం ల్యాబర్తిలో ఉన్న విస్తీర్ణం ఎ.3-13 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణలో ఉన్నదని ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.
గ్రామము : ల్యాబర్తి మండలం : వర్ధన్నపేట జిల్లా : వరంగల్

| క్రమ సంఖ్య | సర్వే నెం/బ టి నెం. | యాజమా న్యపు హక్కు | భూమి రకం | భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎ.గుంటలలో) | భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు | చెట్లు/ కట్టడ ములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 4 | పట్టా | ఖుష్కి | 0-28 | పట్టాదారు చెన్నూరి శ్రావణ్‌కుమార్ అనుభవదారు చెన్నూరి శ్రావణ్‌కుమార్ | - |
| 2 | 5 | పట్టా | ఖుష్కి | 0-08 | పట్టాదారు తక్కలపల్లి శ్రీధర్‌రావు అనుభవదారు తక్కలపల్లి శ్రీధర్‌రావు | - |
| 3 | 6 | పట్టా | ఖుష్కి | 0-28 | పట్టాదారు పేరాల భీమయ్య అనుభవదారు పేరాల భీమయ్య | - |
| 4 | 7 | పట్టా | ఖుష్కి | 0-15 | పట్టాదారు తక్కలపల్లి శ్రీధర్‌రావు అనుభవదారు తక్కలపల్లి శ్రీధర్‌రావు | - |
| 5 | 170 | ప్రభుత్వ | ఖుష్కి | 1-14 | పట్టాదారు మారేపెల్లి యాకయ్య అనుభవదారు మారేపెల్లి యాకయ్య | - |
| | | పూర్తి విస్తీర్ణం | | 3-13 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం 2013 (నెం.30/2013) నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016 (నెం.21/2017) సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీచేయనైనది.
భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, వరంగల్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. జిల్లా కలెక్టర్, వరంగల్ గారు భూసేకరణ అధికారి/రెవిన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.
భూసేకరణ విషయంలో సంబంధించిన భూ యజమానులకు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్,వరంగల్ లేదా భూసేకరణ అధికారి /రెవిన్యూ డివిజనల్ అధికారి, వరంగల్ గారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.
ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినములలోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల, ముందు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.
సం/- భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి వరంగల్ | సం/-అదనపు కలెక్టర్ వరంగల్ | సం/-జిల్లా కలెక్టర్ వరంగల్
DIPR.RO.NO:714 /LA/PP/Advt/Pub/2022-23


# హిమాలయ సాహసయాత్రలో 550 అరుదైన మూలికల గుర్తింపు

- అరుదైన శిఖరాలు గుర్తించిన పతంజలి ఆచార్యజీ
- పక్షంరోజులపాటు నిర్వహించిన హిమానీనదాల యాత్ర విజయవంతం

**హరిద్వార్, సెప్టెంబరు 30:** హిమాలయపర్వతశ్రేణుల్లో ఇప్పటివరకూ ఎవ్వరూ గుర్తించని, పేర్లుకూడా తెలియని మూడు క్లిష్టమైన శిఖరాలను పతంజలి యోగ పీఠ్ ముఖ్యప్రతినిధి ఆచార్య బాలకృష్ణ నేతృత్వంలోని ప్రత్యేక బృందం అధిరోహించి విజయవంతంగా తిరిగి వచ్చింది. యాత్రలో అత్యంత అరుదైన 550 ఆయుర్వేద మూలికలను సైతం గుర్తించారు. వీటిపై ప్రస్తుతం ఆయుర్వేద రీసెర్చి పతంజలి యూనివర్సిటీలో జరుగుతోంది. గంగోత్రిలోని రక్తవర్ణ హిమనీనదం ప్రాంతంలో విజయయాత్ర కోసం ఉత్తరకాశీలోని పతంజలి నెహ్రూ పర్వతారోహణసంస్థ, న్యూఢిల్లీలోని భారతీయ పర్వతారోహణశిక్షణసంస్థలు సంయుక్తంగా పర్వతారోహణ, అన్వేషణ యాత్రను ఈనెల 10వ తేదీనుంచి 25వతేదీ వరకూ నిర్వహించారు. ఆచార్య బాలకృష్ణ నేతృత్వంలోప్రారంభించిన ఈ పర్వతారోహణ బృందానికి కల్నల్ అమిత్‌బిస్త్ నేతృత్వం వహించారు. పతంజలి గౌముఖ్‌పై చాలా దుర్గమమైన ప్రాంతంలో ఈ పేరులేని, ఎవ్వరూ గుర్తించలేని మూడు పర్వతశిఖరాలు అధిరోహించి వాటికి పేర్లుసైతం పెట్టారు. ఈ బృందానికి పతంజలి విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో పాల్గొన్న పతంజలి యోగా గురు రామ్‌దేవ్‌జీ మాట్లాడుతూ ఈ ప్రయాణం చాలా సంక్లిష్టమైనదని మానవ పాదముద్రలు లేని పేరులేని, మౌంట్‌చేయని కొండలను అధిరోహించడం ఎంతో సాహసోతపేతమైన చర్య అని పేర్కొన్నారు. గతంలోకూడా భారీ ఎత్తున ప్రయత్నాలు జరిగాయని, 42 ఏళ్లక్రితం అంటే 1981ప్రాంతంలో ఒకసారి ప్రయత్నం జరిగిందని, ఆతర్వాత ఆ ప్రాంతానికివెళ్లాలని ఎవ్వరూ ప్రయత్నించలేదని రామ్‌దేవ్‌గురూజీ పేర్కొన్నారు. ఆచార్య బాలకృష్ణజీ సనాతన సాంప్రదాయాలకు ప్రాధాన్యత నిచ్చి ఈ మూడు శిఖరాలకు పేర్లుపెట్టి విజయవంతంగా తిరిగిరావడం చరిత్రాత్మకమని కొనియాడారు. అంతేకాకుండా అత్యంత అరుదైన మూలికలను ఆవిష్కరించి ఆరోగ్యరంగంలో మానవసేవకు మరింత ప్రయత్నంచేసినవారయ్యారని





అన్నారు. ఆచార్య బాలకృష్ణజీ మాట్లాడుతూ ఈ సారి హిమాలయాల్లోని మూలికల ఆవిష్కరణతోపాటు మూడు కొత్తపర్వతశ్రేణులను గుర్తించామని, వాటిస్థానం, జీవావరణ శాస్త్రం, సహజస్వభావం ఆధారంగా గుర్తుతెలియని మూడుశిఖరాలను గుర్తించినట్లు తెలిపారు. జాతీయాభిమానం మహానుభావుల సన్యాసం ఇవన్నీ జ్ఞప్తికి వచ్చాయని, ఆరువేల మీటర్ల పైన ఎత్తుఉన్న శిఖరానికి జాతీయ సాంప్రదాయం ఆధారంగా రాష్ట్రరుషి అని పేరుపెట్టాలని, అంతే సమాన ఎత్తులో ఉన్న రెండోశిఖరానికి యోగా అని నామకరణంచేసినట్లు బాలకృష్ణ తెలిపారు. ఇక ఎడమవైపున ఉన్న మూడో శిఖరానికి ఆయుర్వేద సాంప్రదాయం ఆధారంగా ఆయుర్వేద రుషి అని పేరుపెట్టామని తెలిపారు. ఈమూడుశిఖరాలమధ్య ఉన్న విశాలమైన ప్రాంతానికి రిషి హిమనీనదంలేదా రిషి బమక్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. ఈ విజయయాత్రలో సుమారు 550కిపైగా అరుదైన ఆయుర్వేద మూలికలను గుర్తించామని వాటిజాబితాను రూపొందించి వాటిపై పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. రామ్‌దేవ్‌జీ ఆధ్వర్యంలోని పతంజలి ఆయుర్వేదసంస్థ అత్యంత విశిష్టమైన వనమూలి కలతో తయారుచేసిన ఔషధాలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా రామ్‌దేవ్‌జీ నిర్వహించే యోగాకుమరింత ప్రాధాన్యత నెలకొంది. ఈనేపథ్యంలో ఆచార్య బాలకృష్ణజీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాహసయాత్రలో అరుదైన మూలికలను గుర్తించడంతోపాటు ఇప్పటివరకూ ఎవ్వరూ చేరని మూడు ఎత్తయిన శిఖరా లను గుర్తించి వాటికి నామకరణం చేయడంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ఆర్ఎంపి, పిఎంపిలపై కక్ష సాధింపు చర్యలా?

- ఆర్ఎంపి వ్యవస్థను ధ్వంసం చేయాలనుకోవడం దుర్మార్గం
- తక్షణమే ముఖ్యమంత్రి కెసిఆర్ జోక్యం చేసుకోవాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు విస్తృతంగా వైద్య సేవలందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపిల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఆర్ఎంపిలు, పిఎంపిలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి గ్రామాల్లో ప్రాక్టీస్ చేసుకునే అవకాశం కల్పిస్తామని అప్పుడు ఇచ్చిన హామిని గాలికి వదిలేసి ఏకంగా ఆర్ఎంపి, పిఎంపి వ్యవస్థనే లేకుండా చేయాలను కోవడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయింది. డాక్టర్ల భర్తీ లేదు, మందుల్లేవు, పరీక్షలు చేసే నాథుడు లేడు అన్నారు. 104 సేవలను పూర్తిగా నిలిపివేశారన్నారు. ఎమర్జెన్సీ సేవలందించే 108 అంబులెన్సులకు డీజిల్ కూడా పోయించలేదని దుస్థితిలోకి నెట్టేశారన్నారు.

ఈ నేపథ్యంలో గ్రామాల్లో, బస్తీల్లో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్ల 24గంటలు అందుబాటులో ఉంటూ అత్యంత తక్కువ ఖర్చు ప్రాథమిక వైద్య సేవలందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతుంది ఆర్ఎంపి, పిఎంపిలే. ఆ వ్యవస్థలనే లేకుండా చేసి ప్రజలను కాపాడేది ఎవరు అన్నారు. ఊరికో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలందించగలరా? అన్నారు. నియోజవర్గానికో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కట్టిస్తానని మాట తప్పిన సిఎం కెసిఆర్ పట్ల ప్రజల విశ్వాసం కోల్పోయారన్నారు. ఆర్ఎంపి, పిఎంపిల్లో ఎవరైనా తప్పు చేస్తే శిక్షించే అధికారం ప్రభుత్వానికి ఉంది అన్నారు. మొత్తం ఆర్ఎంపి వ్యవస్థనే లేకుండా చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్ఎంపి విషయంలో జోక్యం చేసుకోవాలన్నారు. చిన్నపాటి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కూడా సరిగా చేయలేక ఇబ్రహింపట్నంలో నలుగురు మహిళల మృతి చెందితే కింది స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అందుకు బాధ్యులైె వైద్యశాఖ డైరక్టర్, వైద్యశాఖ మంత్రిపైచర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. సిఎం కెసిఆర్‌కు ఏ మాత్రం చిత్తశుద్ది ఉన్నా తక్షణమే వైద్య, ఆరోగ్యశాఖ డైరక్టర్‌ను సస్పెండ్ చేయాలన్నారు. మంత్రిని సైతం సస్పెండ్ చేయాలన్నారు.

# ప్రజాజీవితంలోకి వచ్చి 16 యేళ్లు

## సాగరహారంలో ప్రతిపక్షాలు ఎక్కడ?

### మంత్రి కెటిఆర్ పలు ట్వీట్లు



**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తాను ప్రజా జీవితంలోకి వచ్చి ఈ సెప్టెంబరుతో 16 ఏండ్లు పూర్తయ్యాయని టిఆర్ఎస్ వర్కింగ్, మంత్రి కెటిఆర్ అన్నారు. ఈ మేరకు ట్విట్టర్‌లో పలు ఫోటోలను షేర్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎనిమిది సంవత్సరాలు, ప్రభుత్వంలో ఎనిమిది సంవత్సరాలుకుపైగా ఈ 16 సంవత్సరాల కాలంలో అనేక స్మృతులు గుర్తుకు వస్తున్నా యంటూ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు గొప్ప మద్దతు ఇచ్చారని కెటిఆర్ తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

**సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన మంత్రి కెటిఆర్**

పెండ్లయినా, కాకపోయినా అబార్షన్ చేయించుకునే హక్కు మహిళలకు ఉన్న దని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా స్పందిం చారు. అబార్షన్ చేయించుకునే హక్కు మహిళలకు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు కెటిఆర్ ట్వీట్ చేశారు.

**సాగర హారంలో ప్రతిపక్షాలు ఎక్కడ?**

తెలంగాణ ఉద్యమ సమయంలో చేపట్టిన సాగర హారానికి శుక్రవారానికి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాగర హారంలో ప్రతిపక్షాలు ఎక్కడా అంటూ ట్వీట్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ నాయకత్వంలో పతాక స్థాయికి తీసుకెళ్లిన సందర్భం, లక్షల గొంతుకలు జై తెలంగాణ అని నినదించిన రోజు అని కెటిఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతి రోజు పనికి మాలిన విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల రేవంత్‌రెడ్డి, బండి సంజయ్, ప్రవీణ్ కుమార్ షర్మిలకు మంత్రి కెటిఆర్ సూటి ప్రశ్న వేశారు. తెలంగాణ ఉద్యమంలో మీ జాడ ఎక్కడా అంటూ నిలదీశారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ సేకరణ) విభాగం
ఫారం -VII
కలెక్టర్, జనగాం జిల్లా
రూఢీ ప్రకటన
(చూడుము సబ్ రూల్1 రూల్-25 సెక్షన్-19 (1) చట్టము-30/2013)
జిల్లా కలెక్టర్ జనగాం ఫైల్ నెం.బి3/1539/2017 తేది: 13.09.2022
గెజిట్ నెం. జనగాం/యల్‌పి/157/2022, తేది: 13.09.2022
ఆర్.డి.ఓ. ఫైల్ నెం.బి/602/2018 తేది: 01.09.2022
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జనగాం జిల్లా జనగాం మండలంలోని ఎల్లంల గ్రామము పరిధిలో ఈ దిగువ షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ.5-06 గుంటలు భూమి ప్రజా ప్రయోజనములకై అనగా జె.జె.చొక్కారావు గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, forming embankment construction of CM & CD works CC lining ధీటకోదూరు కుడి మెయిన్ కెనాల్ కాలువ కొరకు కాలువ త్రవ్వకము నిర్మాణము కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, కలెక్టర్ జనగాం జిల్లా, వారి ద్వారా భూసేకరణ చట్టం- 30/2013 ప్రకారం సేకరించుటకు నిర్ణయించినారు.
పైన తెలిపిన జె.చొక్కారావు గోదావరి ఎత్తిపోతల పథకము కొరకు జనగాం జిల్లా, జనగాం మండలంలోని ఎల్లంల గ్రామములోని భూమిని సేకరించుటకు రూఢీ ప్రకటన (Declaration) జారీ చేయనైనది.
షెడ్యూలు
Forming Embankment Construction of CM & CD Works CC lining ధీటకోదూరు కుడి మెయిన్ కెనాల్ కాలువ
గ్రామము : ఎల్లంల మండలం : జనగాం జిల్లా : జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | టైటిల్ రకం | భూమి రకం మెట్ట/ తరి | భూసేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారులు/ అనుభవదారులు | రిమా ర్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 363 | పట్టా | మెట్ట | 1-13½ | నందికొండ రామ్‌రెడ్డి తండ్రి:భీమ్ రెడ్డి (0-22) నందికొండ వెంకటరెడ్డి తండ్రి:భీమ్‌రెడ్డి (0-31½) | |
| 2 | 377 | పట్టా | మెట్ట | 0-00½ | నందికొండ రామ్‌రెడ్డి తండ్రి:భీమ్ రెడ్డి (0-00½) | |
| 3 | 378 | పట్టా | మెట్ట | 2-09 | నందికొండ రామ్‌రెడ్డి తండ్రి:భీమ్ రెడ్డి (1-03½) నందికొండ వెంకటరెడ్డి తండ్రి:భీమ్‌రెడ్డి (1-05½) | |
| 4 | 379 | పట్టా | మెట్ట | 0-13½ | అంది చంద్రయ్య తండ్రి:యాదగిరి (0-07) అంది లక్ష్మి భర్త (లేట్)కిష్టయ్య (0-06½) | |
| 5 | 380 | పట్టా | మెట్ట | 0-16 | అంది చంద్రయ్య తండ్రి:యాదగిరి (0-13) అంది లక్ష్మి భర్త (లేట్)కిష్టయ్య (0-03) | |
| 6 | 381 | పట్టా | మెట్ట | 0-05½ | అంది శ్రీనివాస్ తండ్రి:(లేట్) సత్యనారాయణ (0-04½) అంది చంద్రయ్య తండ్రి: యాదగిరి (0-01) | |
| 7 | 384 | పట్టా | మెట్ట | 0-28 | అంది లక్ష్మి భర్త: (లేట్) కిష్టయ్య (0-28) | |
| | మొత్తం | | | 5-06 | | |

వృక్షములు/నిర్మాణములు
గ్రామము: ఎల్లంల మండలం : జనగాం జిల్లా : జనగాం

| చెట్ల రకం | సంఖ్య | నిర్మాణరకం | సంఖ్య | సర్వేనెంబరు | విస్తీర్ణంఎ.గుం |
|---|---|---|---|---|---|
| ఏమి లేవు | | | | | |

సెక్షన్ 15 చట్టము 30/2013క్రింద భూసేకరణపై వచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప ఇట్టి రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణ భూసేకరణ ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా పై గ్రామములో నిర్వాసితులు కావడం లేదు.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఖనిజములు, ఇట్టి భూములలో లేదా భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
రెవెన్యూ డివిజనల్ అధికారి, జనగాం, మరియు భూసేకరణ అధికారి, JCRGLIP, జనగాం వారి కార్యాలయంలో భూసేకరణకు సంబంధించి భూముల ప్లానును కార్యాలయము పనిచేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.
సం/- భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి జనగాం డివిజన్. | సం/-అదనపు కలెక్టర్ జనగాం జిల్లా | సం/-జిల్లా కలెక్టర్ జనగాం
DIPR.RO.NO:700 /LA/PP/Advt/Pub/2022-23


అమ్నీషియా పబ్ వద్ద రొమేనియా బాలికపై సామూహిక అత్యాచారం కేసు

# నలుగురు మైనర్లను మేజర్లుగా గుర్తించిన జువనైల్ జస్టిస్ కోర్టు

## ఎమ్మెల్యే తనయుడిని మైనర్‌గా పరిగణింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన అమ్నీషియా వద్ద జరిగిన రొమేనియా బాలిక గ్యాంగ్‌రేప్ ఘటనలో కీలక పరి ణామం చోటుచేసుకుంది. గత మే నెల 28న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం, దీనిపై పోలీసుల స్పందన మొదట్లో సవ్యంగా లేక పోవడం. దీని దరిమిలా రాజకీయ పార్టీలు ఆందోళనకు దిగడం తెలిసిందే. ఒక దశలో ఆందోళనకారులు జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌ను ముట్ట డించే వరకు పరిస్థితులు వెళ్లాయి. ఈ దశలో పోలీసులు కఠిన చర్యలు చేబట్టి బాలికపై గ్యాంగ్‌రేప్‌కు పాల్పడిన ఆరుగురిని అరెస్టు చేయడంతో పరిస్థి తులు సద్దుమణిగాయి. ఆరుగురిలో సాదుద్దీన్ (19) అనే యువకుడు ఒక్కడే మేజర్ కాగా మిగతా ఐదుగురు మైనర్లు. ఐదుగురు మైనర్లలో ఒకడు పాతబస్తీలోని బహదూర్‌పురా నియోజికవర్గం ఎంఎల్ఏ కుమారుడు. ఇంకో బాలుడు వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ కుమారుడు. మరో మాలుడు సంగారెడ్డిలోని ఓ ప్రజాప్రతినిధి కుమా రుడు.

ఇంకో బాలుడు మాజీ ఎంఎల్ఏ మనవడు. ఒక బాలుడు మాత్రమే ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వాడుగా వున్నాడు. వీరందరిని అరెస్టు చేసిన పోలీసులు పోస్కో చట్టంతో పాటు ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అనంతరం ఈ కేసుకు సంబంధించి కోర్టుకు సాక్ష్యాలు కూడా సమర్పించారు. ఇదే సమయంలో ఈ కేసులో ఐదుగురు మైనర్లు చేసిన నేరం తీవ్రమైనదవడంతో వారి ని మేజర్లుగా పరిగణించాని పోలీసులు జువనైల్ జస్టిస్ కోర్టును కోరారు. దీనిపై మూడు నెలలుగా వాదప్రతి వాదనలు జరిగిన తరువాత దీనిపై జువనైల్ జస్టిస్ కోర్టు కీ లక నిర్ణయం తీసుకుంది. ఐదుగురు మైనర్లలో నలుగురు ఈ నేరంలో తీవ్రంగా వ్యవహరించినట్లు జువైనల్ జస్టిస్ కోర్టు నిర్ణయించింది. వయస్సురీత్యా వీరిని మేజర్లుగా పరిగణించేందుకు నిర్ణయించిన జువనైల్ జస్టిస్ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అయితే బహదూర్‌పురా ఎంఎల్ఏ తనయుడు ఈ ఘటనలో తీవ్రమైన పాత్ర లేనందున మైనర్‌గా పరిగణించాలని కోర్టు ఆదేశించింది. జువైనల్ సెక్షన్ 15 ఆధారంగా కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరిగి ందని చెప్పాలి. నిందితుల్లో నలుగురు మేజర్లుగా మారడంతో వీరంతా కఠిన శిక్షల నుంచి తప్పించుకునే అవకాశాలు లేకుండా పోయాయని చెప్పాలి. కాగా తమ వాదనలను అంగీక రించిన జువనైల్ జస్టిస్ కోర్టుకు పోలీసులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోర తామని వారు తెలిపారు. మరోవైపు ఈ కేసులో నిందితులంతా రెండు నెలల తరువాత బెయిలుపై విడుదలయ్యారు. గ్యాంగ్‌రేప్‌కు గురైన బాలిక కోలు కున్నా మానసికంగా ఇంకా ఒత్తిడిలోనే ఉందని పోలీసులు చెబుతున్నారు.

# సిద్ధాంతాలను వదలని మహానేత జైపాల్‌రెడ్డి

- సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి
- అధికారంలోకి రాగానే మెట్రోకు జైపాల్‌రెడ్డి పేరు పెడతాం : పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**మాడ్గుల, సెపెంబరు 30, ప్రభాతవార్త:** తాను నమ్మిన సిద్ధాంతాలను వదలకుండా చివరివరకు కొనసాగిన మహానేత జైపాల్‌రెడ్డి అని సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో కేంద్ర మాజీమంత్రి దివంగత జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి మంద జగన్నాథం, ఎంపి రాములు, సిపిఐ జాతీయ నేత అజీజ్ పాషా, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, బిజెపి నాయకులు ఆచారి, మాజీ ఎంపి మల్లురవితో కలసి ఆయన జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ రాజకీయాల్లో అజాతశత్రువుగా, అందరివాడుగా తనకు ఆయనతో ఉన్న 50 సంవత్సవాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయ విలువలను, సిద్ధాంతాలను చివరివరకు వదలని మహానాయకుడు జైపాల్‌రెడ్డి కొనియాడారు. రాజకీయ మేధావి మనమధ్య లేకపోవడం దేశానికి తీరనిలోటు అన్నారు.

అనంతరం సుప్రింకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ విగ్రహాలు ఎందుకు పెడతారో యువత తెలుసు కోవాలని, వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు.

పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న 12 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్నారు. ఆ వెంటనే హైదరాబాద్ మెట్రోరైలుకు జైపాల్‌రెడ్డి పేరు పెడతా మన్నారు. ఢిల్లీ దాక ఎదిగినా పురటిగడ్డని మరువ లేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి నాగార్జునసాగర్ నుండి హైదరాబాద్‌కు తాగునీరు తరలిస్తుంటే మాడ్గుల మం డలం ప్రజలు ఫ్లోరైడ్‌తో బాధపడుతున్నారని కొట్లాడి తాగునీరు అందించారని గుర్తు చేశారు. మాడ్గుల మండలానికి కరెంట్ పరిచయం చేసింది కూడా జైపాల్‌రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా మెట్రో ట్రైన్‌తో హైదరాబాద్‌ను అభివృద్ధితో పరుగులు పెట్టించారని అన్నారు.

దేశ రాజకీయాల్లో మచ్చలేని, నిబద్ధత గల రాజకీయ నాయకుడు జైపాల్‌రెడ్డి మాజీ ఎంపి, సిపిఐ జాతీయ నాయకుడు అజీజ్‌పాషా అన్నారు.



జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని అవిష్కరిస్తున్న వివిధ పార్టీల నాయకులు

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తను చిన్ననాటి నుండి జైపాల్‌రెడ్డి చూస్తూ పెరిగామన్నారు. ఆయన స్ఫూర్తిలో రాజకీయాల్లోకి వచ్చాన్నారు. జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని పార్లమెంట్‌లో పెట్టాలని నాగర్‌కర్నూలు ఎంపి పోతుగంటి రాములు అన్నారు. దేశ రాజధానిలో జైపాల్‌రెడ్డి అభివృద్ధి కపిస్తుందని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిల కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని సేవలు అందిచారని తన శాఖలో బిసిలకు రిజర్వేషన్ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ ఎమ్మెల్సీ యాదిరెడ్డి, పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు జైపాల్‌రెడ్డి అభిమనులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ, నిజామాబాద్ సర్కిల్, నిజామాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.60/2022-23, తేది: 28.09.2022 క్రింద "1" CC రోడ్డు పనిగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in నుండి 07.10.2022న సా.5.00 గం.ల తర్వాత డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఈ పనికి టెండర్ల స్వీకరణకు చివరి తేది: 21.10.2022న సా.5.00 గం.లు లేదా అంతకుమునుపు, మరిన్ని వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in నుండి పొందవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, (R&B) సర్కిల్, నిజామాబాద్
DIPR.No.1800-DP/CL/Advt/1/2022-23, తేది: 30.09.2022



తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయం :: నర్సంపేట, జిల్లా :: వరంగల్
టెండర్ నోటీసు నెం.ఇ1/164/2022 తేది: 29.09.2022
1) పనుల సంఖ్య: (06) పనులు, 2) పనుల విలువ: రూ.27.38 లక్షలు మునిసిపల్ సాధారణ నిధులు, 3) టెండర్ డాక్యుమెంట్లు లభించు తేదీలు: 30.09.2022 నుండి 01.10.2022 మ.3.00 గం.వరకు, 4) టెండర్లు స్వీకరించు తేది, సమయము: 30.09.2022 నుండి 01.10.2022 మ.3.00 గం.వరకు, 5) టెండర్లు తెరుచు తేది: 01.10.2022 మ.3.31 గంటలకు, 6) టెండర్లకు అర్హతలు: V రిజిస్ట్రేషన్ మరియు ఆపైన. మిగతా వివరాలకు టెండర్, తెలంగాణ. జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో చూడగలరు. సం/- కమిషనర్, పురపాలక సంఘం, నర్సంపేట
DIPR.No.7432-PP/CL/Advt/1/2022-23, తేది: 30.09.2022

వార్త

ఆరోగ్యం కలవాడే యవ్వనవంతుడు,
రుణంలేనివాడు ధనవంతుడు.

-టెన్నిసన్

# కాగితాల్లోనే గిరిజన సంక్షేమం!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశ వ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని, ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొక పక్క కనీస వైద్యం, విద్య లాంటి సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి లక్షలాది మంది గిరిపుత్రులు అనేక వ్యాధుల బారినపడుతున్నారనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా భావిభారత పౌరులుగా ఎదగాల్సిన అనేక మంది గిరి బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ -ఏ లోపంతో క్రమేణా కనుచూపు కోల్పోతున్నారనే వార్తలతో ఆందోళన చెందని ప్రజాస్వామ్యవాదులు ఉండరు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే క్రమేణా మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిపుత్రులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారి దరికి చేరడంలేదు. ఈ విషయం ఎన్నోసార్లు పాలకులు కూడా అంగీకరించక తప్పలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటి అమృతోత్సవాలు జరుపుకుంటున్నావారి బతుకుల్లో మాత్రం ఏమాత్రం మార్పురాలేదనే చెప్పొచ్చు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపతిముర్ము ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై మళ్లీ విస్తృత చర్చ జరుగుతున్నది. ఆరోగ్యం, పౌష్టికాహారం, కనీస వసతులు వంటివి వారికి ఇంకా దూరంగానే ఉన్నాయి. పదకొండేళ్ల క్రితం జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో దాదాపు పదకొండు కోట్ల మంది గిరిజనులు ఉన్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అయితే ఆదివాసుల ఆరోగ్య పరిరక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు అందడం లేదు. ఆదివాసుల ఆరోగ్యపరిస్థితిని సమగ్ర అధ్యయనం చేసేందుకు దశాబ్దం క్రితం గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు డాక్టర్ అబయ్‌బంగ్ నేతృత్వంలో కమిటీని నియమించారు. ఆ కమిటీ అనేక ఆదివాసుల ప్రాంతాలను పర్యటించి సమగ్రంగా అధ్యయనంచేసి 2018లో నివేదిక సమర్పించింది. ఆయా ప్రాంతాల్లో మలేరియా కేసులుఅత్యధికంగా నమోదు అవుతున్నాయని, ప్రతి నలుగురిలో ఒకరు అధికరక్తపోటుతో బాధపడుతున్నారని వెల్లడించింది. దేశవ్యాప్తంగా పౌష్టికాహార లోపంపై జరుగుతున్న పోరాటంలో ఆదివాసుల ప్రాంతాలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా వైద్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యంచేశారనే చెప్పొచ్చు. ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చేమార్పుల వల్ల ఈ మలేరియా, డయేరియా, స్వైన్ ఫ్లూ, డెంగ్యూ లాంటి వ్యాధులు విజృంభించడం ప్రతియేటా సర్వసాధారణ మైపోయింది. గిరిజనుల అనారోగ్యాన్ని, వారుపడుతున్న ఇక్కట్లను రాజకీయ అవసరాల కోసమే వాడుకునే ప్రయత్నం చేస్తున్నారేతప్ప త్రికరణశుద్ధిగా వారి సమస్యల పరిష్కారానికి అడుగులు పడడంలేదనే చెప్పొచ్చు. ప్రతి పక్షంలో ఉన్న నాయకులుకొందరు గిరిజన ప్రాంతాలకు వెళ్లివారిని కలుసుకొని పరామర్శించడం, ప్రభుత్వంపై ధ్వజమెత్తడం, అలాగే అధికారంలో ఉన్న వారు అంతగా పట్టించుకోకపోవడం పరిపాటిగా మారిపోయింది. కొన్ని రాష్ట్రాల్లో వారికికేటాయించిన నిధులు ఇప్పటికీ పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హం కాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులువారికి అందేలా చూడటంలో పాలకులు విఫలమవుతున్నారు. వాస్తవంగా చూస్తే 1970 లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక సంక్షేమశాఖనుంచి విడదీసి గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక్ భీమ్‌రావును తొలి గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హైమండర్ఫ్ నివేదిక లోని సిఫార్సులను అమలు చేసేందుకు శ్రీకారంచుట్టారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏ ఏర్పాటుకు నాంది పలికింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా వందలాది కోట్లు అప్పటినుంచి ఖర్చుపెడుతూనే ఉన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. కొంతవరకు భవనాలను నిర్మించారు. డాక్టర్లను, కిందిస్థాయి ఉద్యోగులను నియమించే ప్రయత్నాలుచేశారు. కానీవారిని గిరిజన ప్రాంతాలకు పంపడంలో విఫలమవుతున్నారు. గిరిజనులకు వైద్య సిబ్బందిని అందు బాటులో ఉంచలేకపోతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి గిరిజనులు తమ పాత నాటువైద్యం వైపే మొగ్గుచూపుతున్నారు. పసర్లతో, వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యం చెడ గొట్టుకుంటున్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా గిరిజనాభి వృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్లప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిజానికి అందులో నాలుగోవంతు వారికిచేరినా ఈ పరిస్థితి దాపురించే అవకాశమేలేదు. రాజకీయాలకు అతీతంగా వారిఅభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగావైద్యం, విద్యవంటికనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

ఏడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

విషం ఒకసారి మాత్రమే పనిచేస్తుంది. చెడు గ్రంథం నిరంతరాయంగా ప్రజల మనసుల్ని కలుషితం చేస్తూంటుంది.



జాన్‌ముర్రే

## ప్రజావాక్కు

### అపరిశుభ్రతకు నిలయం బెంగళూరు

భారతదేశంలోనే ప్రసిద్ధి పొందినటువంటి బెంగళూరు రైల్వే స్టేషన్, పట్టణం కూడా అపరిశుభ్రతకు మారుపేరుగా నిలుస్తుంది. భారతదేశంలోనే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు నిలయంగా, సిలికాన్ సిటీగాపేరుగాంచిన బెంగళూరు పట్టణం చెత్తాచెదారంతో దుమ్ముధూళితో నిండి ఉండి వివిధ ప్రదేశాల నుండి బెంగళూరుకి వచ్చేవారు అసౌకర్యానికి గురి అవుతూ ఉన్నారు. యేటా పర్యాటకుల ద్వారా కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న పాలకులు పరిశుభ్రత మీద దృష్టిపెట్టడం లేదు. అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా బెంగళూరు రైల్వే స్టేషన్ సమీపంలో చెత్తాచెదారం అస్తవ్యస్తంగా ఉంది. దసరా సెలవులు రావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి అనేక మంది ఉపాధ్యాయ, ఉద్యోగ కుటుంబాలు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా బెంగళూరు వైపు వస్తూంటారు. క్లీన్ సిటీగా పేరుగాంచిన బెంగళూరు రాష్ట్రం అపరిశుభ్రతకు నిలయంగా మారడంతో పర్యాటకులు చీదరించుకుంటున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరాల కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందన లేదు. మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధిసాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే విజయవాడ,విశాఖలో ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఆలస్యంచేస్తే ముఖ్యమంత్రి విశ్వసనీయత మరింత తగ్గుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మేడిపండు ప్రగల్భాలు!

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఎపి ఫస్ట్ అని ముఖ్యమంత్రి అంటున్నారు. అయితే సెప్టెంబరు మాసం ముగుస్తున్నా, దాదాపు15వేల చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు ఇవ్వవలసిన 785 కోట్ల రూపాయల ప్రోత్సాహం ఈరోజు వరకు విడుదల చేయలేదు. ప్రోత్సాహకం కోసం పరిశ్రమల వారు ఎదురుచూస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. మరి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి అర్థమేమిటో. అయిన దానికికానిదానికి నిత్యం మీడియా ముందుకు వస్తున్న సలహాదారులైనా వివరణ ఇస్తే బాగుంటుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎలక్ట్రికల్ బస్సులతో ఎంతో మేలు

ప్రజారవాణా రంగంలో ఎపిఎస్‌ఆర్టీసీ నూతన శకానికి నాంది పలికింది. అలిపిరి బస్సు డిపో కేంద్రంగా తిరుమల, తిరుపతి మధ్య తొలిసారిగా ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బస్సులు వినియోగంలోపర్యావరణానికి ఎంతో మేలు జరగనుంది. పర్యావరణాన్ని దెబ్బతీసే హానికరమైన కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి. శబ్ద,వాయుకాలుష్యం తగ్గుతుంది. ఆర్టీసీకి డీజిల్ భారంతగ్గనుంది. ఈబస్సు నడపడానికి కిలోమీటర్‌కు కేవలం రూ.8 ఖర్చు మాత్రమే కావడం ఆర్టీసీకి కూడా ఎంతో లాభదాయకం. ప్రయాణికులకు కూడాశబ్దంలేని ఆహ్లాదకరమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేసే అవకాశం లభించింది. ఎలక్ట్రిక్ వాహనాలకు ఆశాజనకమైన భవిష్యత్తు ఉంది. రానున్న రోజుల్లో ఆర్టీసీ మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు నడపడానికి ముందుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### దురాశ దుఃఖానికి చేటు

సభలు, సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారం చేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజల దృష్టితమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. వీరిరువురు కలిసి కె.సి.ఆర్‌పై నిప్పులు చెరుగుతున్నారు. టి.ఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ ఇంకా మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజీగా ఉంటున్నారు. కె.సి.ఆర్‌ను గద్దెదించాలనే ఏకైకలక్ష్యంతో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎత్తుగడలు వేస్తున్నారు. కెసిఆర్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నారు. పదవులు, అధికారం కోసం దిగజారిపోతున్నారు. రానున్న ఎన్నికలలో ఈ పార్టీల వారికి ప్రజలు తగిన రీతిలో జవాబు చెప్పకమానరు.

-మిథునం, హైదరాబాద్

### ధూమపానానికి దూరంగా ఉండాలి

భూమిలో పండే పొగాకు భూమిని కలుషితం చేయడం తోపాటు ప్రజలఆరోగ్యాన్ని కూడాదెబ్బతీస్తుంది. మనదేశంలో ఊపిరితిత్తుల కేన్సర్‌కి ప్రధాన కారణం పొగాకు ఉత్పత్తుల వినియోగమేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 90శాతం ఊపిరితిత్తుల కేన్సర్‌కు కారణం సిగరెట్ తాగడమే. ఇటీవల ఎక్కడ చూసినా పొగతాగరాదు అనే నోటీసు బోర్డు కన్పిస్తుంది. ఇవి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి. అమలు మాత్రం ఎక్కడా జరగడం లేదు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు, ఒళ్లుపట్టించుకోకుండా తపస్సుమాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికి మించి శ్రమ చేస్తున్నారు. ఈ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. తమ కోసం తల్లితండ్రులు పడుతున్న కష్టాలు, మరోకపక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఆ మధ్య కేంద్రహోం శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2016 ఒక్క ఏడాదిలో 9వేల 474మంది విద్యార్థులు అర్ధాంతరంగా తనువులు చాలించారు. 2011 నుండి 2016వరకు 49వేల 229మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు.

**దామెర్ల సాయిబాబ**

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి బొమ్మగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలనే ఏకంగా అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. కాలేజీలకు కాలేజీలే మూకుమ్మడిగా అమ్మకాల వ్యాపారం జరుగుతున్నది. ఈ రాష్ట్రం, ఆరాష్ట్రం అని కాదు. దేశమంతా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందులో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. విద్యాశాఖ అసమర్థతకు, పాలకుల చేతకానితనానికి, అవినీతి, రాజకీయ జోక్యానికి నిదర్శనంగా విద్యావ్యాపారం మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న వ్యాపారాల్లో గతంలో కోట్లు గడించి లక్ష్మీపుత్రులైన వారిలో దళారులు కొందరు కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు ఇప్పుడు నేరుగా విద్యావ్యాపారంలో పాలుపంచుకుంటున్నారు. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధాలు లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం తలెత్తలేదు. కానీ మారిన పరిస్థితుల్లో పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి నేతలు నీతులు ఎన్ని వల్లిస్తున్నా, విద్యావిధానంలో నానాటికీ రాజకీయ జోక్యం పెరగడంతో అందుకు రెట్టింపుస్థాయిలో ప్రభుత్వ విద్యలో నాణ్యత దిగజారిపోయింది. ఇంకా దిగజారిపోతున్నది. దీనికితోడు మమ్మీ,డాడీ చదువులపై మోజు పెరగడంతో దానిని ఆసరాగా తీసుకొని అత్యంత లాభసాటి వ్యాపారంగా మార్చివేశారు. బీదాబిక్కి జనం సైతం ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేక మరోదారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ఇంతకాలం గ్రామాలకు ఈప్రైవేట్ వ్యాపారం సోకకపోవడంతో పట్టణాలకు పంపించి, చదివించే ఆర్థికస్తోమత లేని మధ్యతరగతివారు సైతం తప్పని పరిస్థితుల్లోనే ప్రభుత్వ విద్యపై ఆధారపడుతున్నారు. గత ఒకటి రెండు దశాబ్దాలుగా మండల కేంద్రాలకు, చివరకు మారుమూల గ్రామాలకు సైతం ఈ విద్యావ్యాపారం విస్తరించింది. ఇంకా విస్తరిస్తున్నది. మరొకపక్క తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మిగిలినవన్నీ పక్కకు పెట్టి ఆ కోణంలో అడుగులు వేస్తున్నారు. తమ పిల్లలను చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగా భావిస్తున్నారు. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సివస్తున్నది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలస వచ్చి వాచ్‌మెన్‌లుగానో, లేక రోజువారీ కూలీగానో ఏదో చిన్న జీవనోపాధి చూసుకొని, ఆ వచ్చే కొద్దిపాటి జీతంలోనే జాగ్రత్తగా పొదుపు చేసుకొని ఫీజులు కడుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా చదువు అంటే ఇంజినీరింగ్, మెడిసిన్ అనే ధ్యేయంగా ఏడెనిమిది తరగతుల నుంచే అధిక శాతం విద్యార్థులు ఈ చదువుల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం ఏమి చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాలవరకు బాగానే ఉంటాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. ప్రాథమిక విద్య పరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య మరింత గందరగోళంగా తయారవుతున్నది. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ దశలోనే. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు పడే కీలకదశ ఇదే. అందుకే ఈ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయల తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు, ఒళ్లుపట్టించుకోకుండా తపస్సుమాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికిమించి శ్రమ చేస్తున్నారు. ఈ

**ఒక్క మాట**

చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. తమ కోసం తల్లితండ్రులు పడుతున్న కష్టాలు, మరొక పక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఆ మధ్య కేంద్రహోం శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2016 ఒక్క ఏడాదిలో 9వేల 474మంది విద్యార్థులు అర్ధాంతరంగా తనువులు చాలించారు. 2011 నుండి 2016వరకు 49వేల 229 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశంలో ప్రతి గంటకు సగటున ఒకవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని జాతీయ నేర గణాంకాల విభాగం ఇటీవల పార్లమెంట్‌కు నివేదించింది. పరీక్షలఒత్తిడి ప్రధాన కారణంతోపాటు కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ప్రేమవ్యవహారాలు లాంటివి కూడా తోడౌతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు దేశ ప్రధాని నరేంద్ర మోడీని సైతం కదిలించాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా తట్టుకొని బయటపడాలి అనే విషయాన్ని తెలియజేస్తూ ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ప్రధానే కాదు ఎందరో మేధావులు విద్యార్థులను ఈ ఒత్తిడి నుండి బయట పడేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయినా ఏమాత్రం తగ్గడంలేదు. పోటీ పెరిగేకొద్దీరెట్టింపు స్థాయిలో ఒత్తిడిపెరిగి ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. మరొక పక్క ప్రభుత్వ కళాశాలలో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరి కొన్ని. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమోమరేమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒకవ్యూహంప్రకారం దెబ్బతీస్తున్నారనే భావనకలిగేలా పరిస్థితి దర్శనం ఇస్తున్నది. ఇంటర్ విద్యాబోధనను, పరీక్షా నిర్వహణ, పర్యవేక్షించాల్సిన ఇంటర్‌బోర్డు నిర్వాకంతో విద్యార్థులు, తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వ రంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకు రెట్టింపుస్థాయిలో ప్రైవేట్‌రంగం నాణ్యత పెంచినట్లు నమ్మించి కోట్లాదిరూపాయలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇంటర్మీ డియేట్ రెండేళ్లకు పదినుంచి పదిహేను లక్షల రూపాయలకుపైగా వసూలు చేసే యాజమాన్యాలు పుట్టుకొచ్చాయి. ఒక్క ఇంటర్‌స్థాయిలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇరవై వేలకోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నట్లు అనధికార అంచనా. ప్రభుత్వ నిబంధనలను కొన్నిప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్నే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ఏ అధికారి ఎక్కడఉండాలో కొన్నికార్పొరేట్ విద్యాసంస్థలు నిర్దేశిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలు ఏ సందర్భంలోనూ తమను ఏమీ చేయలేవనే ధీమాకొందరు ప్రైవేట్ యాజమానులకు పెరిగిపోయింది. నిర్దిష్ట మైన ఫీజులు వసూలు చేయాలని, చట్టవిరుద్ధంగా ఏ రూపంలో ఫీజులుపెంచి వసూలు చేస్తే చర్యలు తప్పవని పాలకుల హెచ్చరికలను పట్టించుకునే పరిస్థితుల్లో కొన్ని యాజమాన్యాలు లేవు. కళాశాలలో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్స్‌ల్యాబ్‌లు, లైబ్రరీలు, మరుగుదొడ్లు సరిపడ వెలుతురు, గాలి ఉండేలా నిబంధనలను రూపొందించారు. వీటిని పాటించేవారికి అనుమతులు ఇవ్వాలన్నారు. కానీ ఎన్నోజూనియర్ కాలేజీలు గాలి, వెలుతురు లేని గదుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా లెక్కకుమించి కుక్కుతున్నారు. ఆటస్థలాల సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలంకూడా లేని కళాశాలలు ఎన్నో ఉన్నాయి. ఇక మరుగు దొడ్లు, మంచినీరు సౌకర్యాలు అంతంత మాత్రమే. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోర స్థితికి చేరుకోవడం, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించకతప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తూ ఉజ్వల భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఈ చిరుదివ్వెలు అర్ధాంతరంగా ఆగిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ●

# సిపిఎస్ పథకం ఎంతవరకు ప్రయోజనకరం!

**సి.హెచ్.ప్రతాప్**

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం) విశ్రాంత ఉద్యోగులకు పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం చందాన అవుతోంది. విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా, ఆర్థికంగా తమ ఇతర కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా అమలు చేసే పెన్షన్ విధానంలో వారికి మరింత ప్రయోజనం చేకూర్చేవిధంగా సంస్కరణలు చేపట్టం అనేది మంచి చర్య. కానీ అందుకు భిన్నంగా ప్రశాంత జీవనాన్ని మరింత కల్లోలభరితం చేసే మార్పులు చేయడం అనేది అహేతుకం. 2004లో గత ఎన్‌డిఏ ప్రభుత్వం రెగ్యులర్ పెన్షన విధానం స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానం ప్రవేశపెట్టినప్పుడు దేశంలో లక్షలాది విశ్రాంత, రెగ్యులర్ ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతింటాయని ఉద్యోగ సంస్థలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలకు చీమైనా కుట్టినట్లు లేదు. ఉద్యోగుల పెన్షన్ డబ్బును షేర్లలో మదుపు పెట్టే ప్రక్రియను నిర్వహించేందుకు ప్రభుత్వం 2005లో ఒక రెగ్యులేటింగ్ ఆథారిటీని నియమించింది. కార్పొరేట్ సంస్థల షేర్ల విలువలను ప్రభావితం చేసే విధంగా ఈ ఆథారిటీ ఉద్యోగుల పెన్షన్ నిధులను ఈ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి తద్వారా వచ్చే లాభనష్టాలను లెక్కలు వేసి ఆ లాభనష్టాలను ఉద్యోగులపెన్షన్ అకౌంట్‌లోకి బదలీ చేస్తుంది. అందువలన ఉద్యోగుల పెన్షన్ ఖాతాలలోడబ్బు హెచ్చుతగ్గులకు గురవుతూ ఉంటుంది. ప్రశాంతంగా బతకాల్సిన జీవితాలలో ఇదేం టెన్షన్ అని లక్షలాది ఉద్యోగులు వాపోతున్నారు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల తరహాలో ఉద్యోగుల పెన్షన్ సొమ్ము నుండి 8 శాతం స్టాక్ మార్కెట్‌లోకి మళ్లించి అక్కడ వచ్చే లాభనష్టాలను బట్టి ఉద్యోగుల పెన్షన్ నిధిలో మార్పులు చేయడం అనే విధానం విశ్రాంత ఉద్యోగులకు అప్రయోజనకారిగా ఉంది. జీవితాంతం రెక్కలు ముక్కలు చేసుకుని ఉద్యోగ విరమణ చేసిన అనంతరం వారి శ్రమకు ఫలితంగా శేషజీవితం గౌరవప్రదంగా బతికేందుకు నిర్దేశించిన పెన్షన్ సొమ్మును ఉద్యోగుల అభిప్రాయాలు, అనుమతులతో పనిలేకుండా స్టాక్‌మార్కెట్‌లో పెట్టే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదు. ఇది చాలక స్టాక్ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా ప్రభుత్వం పెట్టుబడులకు నష్టంవస్తే ఆ బాధ్యత ఈ విధానంతో ఏ మాత్రం సంబంధంలేని ఉద్యోగులే వహించాల్సిరావడం, సదరు స్కీములో ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రైవేట్‌రంగం ఉద్యోగులను కూడా ఇరికించడం అనే ప్రభుత్వ విధానం పెట్టుబడిదారీ వ్యవస్థకు మద్దతు ఇచ్చేదిగా ఉంది. అన్నిరంగాలలో సంస్కరణలు తెచ్చే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే ఉద్యోగుల సొమ్మును స్టాక్‌మార్కెట్‌లో మదుపు చేయడం ఎంతమాత్రం సమంజసంకాదు. ఉద్యోగులు తమ ఆర్జితంపై స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టుకుంటే అది వారి వ్యక్తిగత విషయం. కానీ ప్రభుత్వం ఇందులో తలదూర్చి వారి సొమ్ముతో ఆటలాడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ●

# వృద్ధులు సుదీర్ఘ అనుభవాలకు ఆనవాళ్లు



సుంకవల్లి సత్తిరాజు

బుడిబుడి నడకల ప్రాయం దాటి, వడివడి అడుగులు వేసి అక్షరాల బాటపట్టిన బాల్యంలో అమాయకత్వం ఉట్టిపడుతుంది. ఆటపాటలతో అలరించే బాల్యం కొన్నేళ్లు కొనసాగి, అదృశ్యమై యవ్వన దశ ప్రాప్తిస్తుంది. యవ్వనం మానసిక భావోద్వేగాలతో కూడుకున్న అత్యంత విలువైన దశ. ఉన్నత విద్యలు, ఉపాధి కోసం పోరాటాలు, ప్రేమలు, పెళ్లిళ్లు, ఆతర్వాత పిల్లలతో యవ్వన దశ ముగుస్తుంది. పిల్లలను పెంచి విద్యాబుద్ధులు నేర్పి, వారికి పెళ్లిళ్లు చేసి, కుటుంబ బాధ్యలతో జుట్టు నెరసి మధ్య వయస్కులుగా మారి అనేక కష్టనష్టాల కోర్చి, అన్ని బాధ్యతలు నెరవేర్చి, విశ్రాంతి తీసుకునే తరుణం ఆసన్నమవుతుంది. అదే 'వృద్ధాప్యం'. అదే జీవిత చరమాంకం. సాఫీగా, ప్రశాంతంగా సాగవలసిన వృద్ధాప్యం కూడా నేడు అనేక అలజడులకు, ఆటుపోట్లకు గురవుతున్న నేపథ్యాన్ని విశ్లేషించాలి. కుటుంబంలో విలువలు క్షీణించడం, సంబంధాలు విచ్ఛిన్నం కావడం, మానవత్వం లోపించడం వంటి ఆధునిక నాగరికతా విశృంఖల ప్రవాహంలో వృద్ధులను గౌరవించే వ్యవస్థ ఛిద్రమైపోతున్నది. ప్రేమానురాగాలు పెంపకాలతో, పంపకాలతో అంతరించిపోతున్నాయి. బంధాలమధ్య అనేక అవరోధాలు ఏర్పడుతున్నాయి. అనారోగ్యంతో ఒకవైపు, ఆర్థిక సమస్యలతో మరోవైపు, ఎవరూ పట్టించుకునే వారు లేక దిక్కూమొక్కూ లేని పరిస్థితుల మధ్య వృద్ధాప్యం ఒకశాపంగా పరిణమిస్తున్నది. అన్నీ తామై ఆలనా పాలనా చూసి, విద్యాబుద్ధులు నేర్పి, ప్రయోజకులను చేసి, తమ కాలిలో ముల్లు దిగితే, తమకంట్లో దూలం దిగబడినట్టు కన్నీరు కార్చిన కళ్లల్లో కఠిన, కర్కశ హృదయాల నిర్దాక్షిణ్యం వలన వృద్ధాప్యంలో రక్త ధారలు ప్రవహిస్తున్నాయి. ఎంతో మంది అవసానదశలో అగచాట్లు పడుతున్నారు. స్వేదం చిందించిన శరీరం ఛిద్రమైపోతున్నది. భద్రత కల్పించిన చేతులు భగవంతుడిని వేడుకుంటున్నాయి. ఆపన్నహస్తాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఎవరో వస్తారని, ఏదోఉద్ధరిస్తారని ఎదురు చూసిన కళ్లు కాయలు కాస్తున్నాయి. అవసాన దశలో ఆప్యాయతలు కరవై, అంతిమ ఘడియల కోసం ఎదురుచూస్తున్న వారెందరో చివరికి అనాథలుగా బతుకు చాలిస్తున్నారు. దహన సంస్కారాలు చేసేవారు లేక కుళ్లిన శవాలై ఎక్కడో తేలియాడుతున్నాయి. గతకాలంలో చేసిన త్యాగాలు ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి. కేవలం జ్ఞాపకంగా మిగిలి బాధిస్తున్నాయి. బరువెక్కిన హృదయాల్నీ మౌనంగా రోదిస్తున్నాయి. బతుకంతా త్యాగాలు చేసి, అవసాన దశలో అగచాట్లు పడుతున్న వారెందరో మానసిక క్షోభతో మరణిస్తున్నారు. ఏమిటీ దురవస్థ? ఎందుకీ వివక్ష? చిందించిన చెమటకు, శ్రమించిన కాయానికి, ప్రేమను పంచిన హృదయాలకు ఎందుకీ శిక్ష? వృద్ధాప్యం ఎందుకిలా విషమ సమస్యగా మారింది. ఏమిటీ కర్మ? ఎవరు చేసిన పాపానికి ఎందుకీ శిక్ష? ఎందుకు వార్ధక్యం విలపిస్తున్నది? ఎందుకు వృద్ధాప్యం అనాథ శరణాలయాల చుట్టూ పరిభ్రమిస్తున్నది? నిజాయితీ, నిలకడ, విలువలు, వివేకం లోపించిన సమాజంలో జరుగుతున్న ఈ దుర్మార్గపు సంస్కృతికి అంతం లేదా?



అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

వయసుడిగిన దశలో అనాథలుగా, రోడ్లపైకి విసిరి వేయబడుతున్న వారెందో నిత్యం మనకు తారసపడుతున్నారు. వెలుగు నింపిన జీవితాలు ఎందుకిలా చీకటి పాలవుతున్నాయి? భిక్షాటన చేస్తూ, జీవించవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? వార్ధక్య దశలో అనాథలుగా బతుకీడ్చడంలో కుటుంబాల పాత్ర ఎంత? సమాజం పాత్ర ఎంత? ఇంటా బయటా అన్యాయంగా బలైనవారు స్థాయి అనే పేరుతో ఈ సమాజం చేత తిరస్కరింపబడి, దూరంగా ఆవలికి గెంటి వేయబడుతున్న వారి విలాపం ఎవరికి శాపంలా మారుతున్నది? దీనికి శిక్షఏమిటి? ఎన్నో కారణాలు జీవిత అవసాన దశను అస్తవ్యస్తంచేస్తున్నాయి. ఉన్నత చదువుల పేరుతోనో, ఉద్యోగాల పేరుతోనో, వేరు కాపురాల పేరుతోనో కని పెంచిన పిల్లలు అవసానదశలో తల్లిదండ్రులను దూరం పెట్టడం, వృద్ధాశ్రమాల్లో చేర్పించడం జరుగుతున్నది. మరికొంత మంది తమ స్థాయికి తగరన్నట్టుగా వృద్ధాప్యమని చూడకుండా నిర్దాక్షిణ్యంగా వదిలేయడం అమానుషత్వానికి పరాకాష్ఠ. వృద్ధాప్యం అంటే శాపం కారాదు. వృద్ధాప్యమంటే సుదీర్ఘ జీవితకాల అనుభవాల సారాంశం. తాతలు, తండ్రులు, కొడుకులు, కూతుళ్లు మనవలు, మనవరాళ్లు, ఇలా తమ జీవితాన్నే కాకుండా కడదాకా బతికుంటే నాలుగైదు తరాల జీవిత అనుభవాలను స్పృశించగలరు. తరాల మధ్య అంతరాలను, ఆ తరాల అంతరంగాన్ని మదించి, జీవిత సారాంశాన్ని ఒడిసిపట్టి రాబోవు తరాలకు తమ అనుభవాలను అందించే నిజమైనకుటుంబ వారసత్వ సంపదకు నిదర్శనం 'వృద్ధతరం'. అలాంటి వృద్ధతరం పలు కారణాలవలన అనేక అవమానాలకు గురి కావలసివస్తున్నది. ధనిక, పేద, అనే తారతమ్యం లేదు. కులం, మతం అనే భేదంలేదు. అందరిదీ ఒకటే ఆవేదన. అదే వృద్ధాప్యం కలిగించిన వైపరీత్యం. కోట్లు గడించినా అవసాన దశలో ఆదరించేవారు కరవై, అనారోగ్యంతో అవయవాలు చెడి, మంచంపై నరకయాతన పడుతూ, కనికరించమని చావును బతిమాలాడుతూ, కన్నీరు మున్నీరై విలపిస్తూ, అందరూ ఉన్నా అనాథల్లా జీవశ్చవాల్లా బతుకీడుస్తున్న వృద్ధుల కష్టాలు వర్ణింపనలవికాదు. వయోభారం వలన సంభవిస్తున్న అనారోగ్య కారణాలతో చికిత్సకు నోచుకోక మరణిస్తున్న వారు కొందరైతే, కనిపెంచిన వారిమమకారానికి నోచుకోక, ఈసడింపులకు, నిర్లక్ష్యానికి, అమానుషత్వానికి ఆవేదనతో ఆగిపోతున్న గుండెలెన్నో! వృద్ధుల మనోగతం అవగతం చేసుకోలేకపోతున్నాం. కొన్నాళ్లకు మనదీ అదే గతి అని అవగాహన చేసుకోలేక, వ్యక్తిత్వం, సంస్కారం నశించి, మానవత్వం కోల్పోయి, మానసికంగా పతనమై వృద్ధుల ఆవేదనకు, మానసిక క్షోభకు కారణం కావడం అత్యంత హేయం. మానసికంగా కుమిలిపోతూ, నిరాశానిస్పృహలతో, శూన్యంలోకి చూస్తూ అంతిమ క్షణాలను అతి దుర్భరంగా గడుపుతూ అనాథలుగా మరణిస్తున్న వృద్ధుల జీవిత కథలను లోతుగా విశ్లేషణ చేయాలి. వృద్ధులకు ఎదురవుతున్న పరిస్థితులను ఎలా అధిగమించాలి? వృద్ధులను ఎలా సంరక్షించాలి అనే ఆలోచన చేయాలి. ఇలాంటి ఆలోచనల నుండి ఉద్భవించినదే 'అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం'. వృద్ధుల సంక్షేమంకోసం, వారు ఎదుర్కొంటున్న సాధకబాధకాల గురించి ఐక్యరాజ్యసమితి అనేక తీర్మానాలు ఆమోదించి ప్రపంచ దేశాలకు పంపించింది. వృద్ధులకు సంబంధించిన అంతర్జాతీయ సమావేశం 1984లో ఆస్ట్రియా రాజధాని వియన్నాలో జరిగింది. తర్వాత జరిగిన అనేక సమావేశాల అనంతరం వృద్ధులను గౌరవించాలనే సదుద్దేశ్యంతో ప్రతీయేటాఅక్టోబర్ 1వ తేదీన 'అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం' జరుపుతున్నారు. అంతర్జాతీయ సమాజం వృద్ధులసంరక్షణ కోసం విశేషకృషి చేయాలి. ప్రభుత్వాలు వృద్ధులకు అన్నివిధాలా అండగా నిలవాలి. ప్రభుత్వాలే వృద్ధాశ్రమాలను నిర్మించి, అనాథలుగా మారి విలపిస్తున్న వృద్ధులకు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు కల్పించాలి. ●

## సిడిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్‌చౌహాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** రక్షణరంగంలో అత్యున్నత పదవి సిడిఎస్ కొత్త అధిపతిగా లెఫ్టినెంట్‌జనరల్ అనిల్‌చౌహాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తొలిసిడిఎస్‌గా బాధ్యతలుచేపట్టిన బిపిన్‌రావత్ అకాలమరణం తర్వాత తొమ్మిదినెలలుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టును జనరల్‌చౌహాన్‌తో భర్తీచేసారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత త్రీస్టార్ లెఫ్టినెంట్‌జనరల్ ర్యాంకు అధికారి ఒకరు ఫోర్‌స్టార్ జనరల్ ర్యాంకు పోస్టులో బాద్యతలు స్వీకరించడం ఇదే ప్రథమం. జాతీయ యుద్ధవీరుల స్మారకం వద్ద జనరల్ చౌహాన్ నివాళులర్పించారు. సౌత్‌బ్లాక్‌లాన్స్‌లో గౌరవ వందనం స్వీకరించిన తర్వాత బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఆయన కార్యాలయంలోనే కలిసారు.



జనరల్‌చౌహాన్ తన బాద్యతలతోపాటే సాయుధదళాలనపునర్‌వ్యవస్థీకరణ బాధ్యతలు పర్యవేక్షిస్తారు. 11 గోర్ఖారైఫిల్స్‌లో 1981లో మొదటిసారి సర్వీసులో చేరిన చౌహాన్ మిలిటరీ కార్యకలాపాల డైరెక్టర్ జనరల్‌గా కూడా వ్యవహరించారు. జనరల్‌చౌహాన్ తూర్పుకమాండ్ విభాగానికి కమాండింగ్ ఇన్‌ఛీఫ్ గా కూడా వ్యవహరించారు. 2021 మే 31వ తేదీ పదవీ విరమణచేసేంతవరకూ అదే పదవిలోకొనసాగారు. సర్వీస్‌చీఫ్‌తో సమానంగా సిడిఎస్ ఫోర్‌స్టార్ ర్యాంకు పోస్టు. త్రివిధ దళాధిపతులకున్న ప్రమాణాలే ఆయనకు వర్తిస్తాయి. సిడిఎస్ మిలిటరీ వ్యవహారాల విభాగం పర్యవేక్షిస్తారు. ఆ తర్వాత రక్షణరంగ కార్యదర్శిగా కూడా ఉంటారు. రక్షణ మంత్రికి ప్రిన్సిపల్ మిలిటరీ సలహాదారుగా ఉంటారు. సిఒఎస్‌సికి శాశ్వత ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.



## అంబులెన్స్ వెళ్లడం కోసం ఆగిపోయిన ప్రధాని కాన్వాయ్

**అహ్మదాబాద్, సెప్టెంబరు 30:** త్వరలో గుజరాత్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో పలు ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన బిజెపి సర్కార్ పూర్తిచేసి ప్రారంభోత్సవాలు నిర్వహిస్తోంది. అంబులెన్స్‌కు దారి ఇవ్వడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ తన కాన్వాయ్‌ను కొద్దిసేపు నిలిపివేశారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి గాంధీనగర్‌కు మోడీ వెళుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వీడియోను గుజరాత్ బిజెపి మీడియా విభాగం ట్విటర్‌లో షేర్ చేసింది. అహ్మదాబాద్, గాంధీనగర్ మార్గంలో ప్రధాని కాన్వాయ్‌లోని ఎస్‌యువిలు నెమ్మదిగా ఎడమవైపునకు వెళ్లి అంబులెన్స్‌కు దారి ఇస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ప్రధాని మోడీ గురువారం నుంచి గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లోని దూరదర్శన్ కేంద్రం వద్ద నిర్వహించిన బహిరంగసభలో ప్రధాని పాల్గొని గాంధీనగర్‌లో రాజ్‌భవన్‌కు తిరిగి వెళుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. అహ్మదాబాద్ నుంచి గాంధీనగర్‌కు వెళుతున్న సమయంలో అంబులెన్స్‌కు దారి ఇవ్వడానికి ప్రధాని నరేంద్రమోడీ కాన్వాయ్ నిలిచిపోయింది అని గుజరాత్ బిజెపి ఓ ప్రకటన విడుదల చేసింది. రెండో రోజు శుక్రవారం ప్రధాని గుజరాత్‌లో పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. అహ్మదాబాద్ మెట్రో ప్రాజెక్ట్ తొలి దశతో పాటు గాంధీనగర్, ముంబయి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు పచ్చజెండా ఊపారు. ఈ రోజు సాయంత్రం బనస్కాంత జిల్లాలో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. అలాగే, అక్కడ ప్రముఖ అంబాజీ ఆలయంలో హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గాంధీనగర్, ముంబయి మధ్య వందేభారత్ హైస్పీడ్ రైలు ప్రారంభించిన అనంతరం కాసేపు అందులో ప్రధాని ప్రయాణించారు. రైలులో ఏర్పాట్లను పరిశీలించారు. ఇక ఈ రైలు అక్టోబరు 1 నుండి అందుబాటులోకి రానుంది. ఆదివారం మినహా వారంలో ఆరు రోజులు నడవనుంది. ఈ మార్గంలో టికెట్ కనిష్ట ధర రూ.1385, గరిష్ట ధర రూ.2505గా ఉంది. కాగా దేశంలో ఇది మూడో వందే భారత్ రైలు. 2019లో తొలి వందే భారత్ రైలు దేశంలో అందుబాటులోకి వచ్చింది. న్యూఢిల్లీ, వారణాసి మార్గంలో హైస్పీడ్ రైలు ప్రారంభించగా.. న్యూఢిల్లీ, శ్రీ మాతా వైష్ణోదేవి మార్గంలో రెండో రైలును ప్రవేశపెట్టారు.

## రెండు రోజుల్లో 15 వజ్రాలు లభ్యం రూ.కోటి ధర పలికే డైమండ్స్

**పన్నా, సెప్టెంబరు30:** మధ్యప్రదేశ్‌లోని బుందేల్ ఖండ్ ప్రాంతం పన్నాలో 15 వజ్రాలు దొరికాయి. రెండురోజుల వ్యవధిలోనే అక్కడి కూలీలు, స్థానికులకు ఈ వజ్రాలు దొరికాయని గనులశాఖ అధికారులు తెలిపారు. ఇవన్నీ వేర్వేరు గనుల్లో దొరికాయని తెలిపారు. వీటి మొత్తం బరువు 35.86 క్యారెట్లు. వీటిని వేలంలో అమ్మితే దాదాపు రూ.కోటి వరకూ రావొచ్చని అంచనా. ప్రకాశ్ మజుందార్ అనే కూలీకి 3.64 క్యారెట్ల వజ్రం దొరికింది. కృష్ణకల్యాణ్‌పూర్ పాటి గనుల్లో కల్లు సోంకార్‌కు 6.81 క్యారెట్ల వజ్రం, రాజేశ్‌జెన్‌కు 2.28 క్యారెట్లు, రాహుల్ అగర్వాల్‌కు 4.35 క్యారెట్లు, రాజాబాయ్ రైక్వార్‌కు 1.77 క్యారెట్ల వజ్రాలు దొరికాయని అధికారులు తెలిపారు.

గురువారం కృష్ణకల్యాణ్‌పూర్‌పాటిలోని గనుల నుంచి పలు బరువులు కలిగిన 10 వజ్రాలను అక్కడి స్థానికులు వెలికితీశారు. 2.46 క్యారెట్ల బరువున్న ఆరు వజ్రాలు దుక్‌మన్ అహిర్వాల్ అనే వ్యక్తికి దొరికాయి. అశోక్ ఖరేకు 6.37 క్యారెట్ల బరువున్న రెండు వజ్రాలు దొరికాయి. జగన్‌జాడియాకు 4.74 క్యారెట్లు, లఖన్‌కేవత్‌కు 3.47 క్యారెట్ల వజ్రాలు లభించాయి. ఈ వజ్రాలను డైమండ్ కార్యాలయంలో డిపాజిట్ చేశారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలు



## కల్పవృక్షంపై కలియుగ వైకుంఠవాసుడు

**తిరుమల,సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఉభయదేవేరులతో కలసి చేతిలో బంగారు చర్నాకోలు...మరోచేతిలో దండం ధరించి రాజమన్నార్ అలంకారంలో శ్రీమలయప్పస్వామి కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. కలియుగవైకుంఠం తిరుమలలో కన్నులపండువగా ఏడుకొండల దేవునికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు శుక్రవారం ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకు న్న తరువాత ఆలయంనుంచి మలయప్పస్వామిని వాహన మండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారిని కల్పవృక్షవాహనంపై అర్చకులు అధిరోహింపజేసి, కర్పూరహారతులిచ్చారు. స్వామివారి వాహనం ముందు భక్తులు గోవిందా... వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. భూలోకంలో వృక్షాలు తాము కాసిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అంతటి ప్రత్యేకత వున్న కల్పవృక్షవాహనాన్ని అధిరోహించి తిరు మాఢవీధుల్లో వైకుంఠవాసుడు కరుణించాడు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## మనది పేద ప్రజలున్న ధనిక దేశం సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి గడ్కరీ

**నాగ్‌పూర్, సెప్టెంబరు 30:** ప్రపంచంలో భారతదేశం అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ధనిక దేశంగా నిలిచినప్పటికీ ప్రజలు మాత్రం పేదలుగానే ఉన్నారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. వారంతా ఆకలి, నిరుద్యోగం, కులతత్వం, అంటరానితనం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు. నాగ్‌పూర్‌లో గడ్కరీ భారత్ వికాస్ పరిషత్ అనే సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించారు. దేశంలో ధనిక, పేదల మధ్య అంతరం పెరుగుతోందని దీనికి అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే. పేద జనాభా ఉన్న ధనిక దేశం. మనదేశం సంపన్నదేశమే, కానీ ప్రజలు ఆకలి, నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం, కులతత్వం, అంటరానితనం వంటి అనేక సమస్యలతో బాధపడుతున్నారు. ఇది సమాజ పురోగమనానికి మంచిదికాదు అన్నారు. భారత సమాజంలో సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో రెండు వర్గాల మధ్య అంతరం పెరిగిపోయిందన్న గడ్కరీ సామాజిక అసమానతల్లాగే ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు విద్య, ఆరోగ్యం, సేవా రంగాల్లో కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దేశంలోని సామాజికంగానూ, విద్య, ఆరోగ్య రంగాల్లో వెనుకబడిన 124 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు ఐక్యంగా కృషి చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలు అభివృద్ధికి తార్కాణాలుగా నిలు స్తుండగా గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాలు, అవ కాశాలు తగినంతగా లేకపోవడంతో అక్కడి జనం భారీగా నగరాలకు వలస వెళుతున్నారన్నారు.

## కాబూల్‌లోని ఓ విద్యా కేంద్రం వద్ద ఆత్మాహుతి దాడి

## 23 మంది మృతి, 100మందికి గాయాలు



**కాబూల్, సెప్టెంబరు 30:** అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్‌లో శుక్రవారం ఓ విద్యా కేంద్రం వద్ద ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో 23 మంది చనిపోగా, 100 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు ఓవైపు యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతుండగా ఈ పేలుడు ఘటన జరిగింది. కాబూల్‌కు సమీపంలో మైనార్టీ కమ్యూనిటీకి చెందిన హాజారా ప్రజలు అధికంగా ఉండే దష్త్ ఇ బార్చి ప్రాంతంలో ఈ దాడి జరిగింది. కాజ్ హయ్యర్ ఎడ్యుకేషనల్ సెంటర్ వద్ద ఈ దాడి జరిగింది. ఆ విద్యాకేంద్రంలో యువకులు, యువతులైన విద్యార్థులు యూనివర్సిటీ ప్రవేశ పరీక్షల కోసం సిద్ధమవుతుండగా ఈ దాడి జరిగింది. ఈ దాడిని ఆ దేశ హోంశాఖ తీవ్రంగా ఖండించింది. అఫ్ఘానిస్థాన్ నుంచి అమెరికా బలగాలు వెళ్లిపోయిన తర్వాత అక్కడి తాలిబన్లు అధికారం చేపట్టారు. అప్పటి నుంచి ఆ దేశంలో షియా వర్గానికి చెందిన హాజారా కమ్యూనిటీ ప్రజలపై దాడులు జరుగుతున్నాయి. ఈ దాడుల వెనుక ఐసిస్ ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నదని పరిశీలకులు చెబుతున్నారు. ఓవైపు తాలిబన్ల ప్రభుత్వం బాలికలు, యువతుల విద్యపై పలు ఆంక్షలు విధించగా, మరోవైపు ఇతర ఉగ్రసంస్థలు సున్నీయేతర మైనార్టీ ముస్లింలపై దాడులు జరుపుతున్నాయి. తాలిబన్లతోపాటు దాడులు జరుపుతున్న ఇతర ఉగ్ర సంస్థలకు చెందినవారు సున్నీలు అన్నది గమనార్హం.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**

1st Floor, Triveni Complex, Abids, Hyderabad

**OA.151 OF 2022**

Between

HDFC BANK LIMITED ... Applicant

AND

SHARE MICROFIN LTD & ORS. ...Defendants

**NOTICE ISSUED TO SHOW CAUSE AS TO WHY THE RELEIF PRAYED SHOULD NOT BE GRANTED**

To,

4. Small Industries Development Bank (SIDB), Micro Finance Branch, 101, 1st Floor, Hermitage, Office complex, Hill fort road, Saidabad, Hyderabad-500004.
6. State Bank of India, Commercial branch, Ashoka My Home Chambers, S.P.Road, Secunderabad-500033.
13. YES Bank, Nehru Centre, 9th Floor, Discovery of India, DR.A.B.Road, Worli, Mumbai-400018
16. ING Vysya Bank Limited, Abids Road branch, D.No.4-1-317 to 319, Abids, Hyderabad-500001.
24. Allahabad Bank, Industrial Finance branch, 6-3-850/3, Srinivas Plaza,1st Floor, Ameerpet, Hyderabad-500016.
26. State Bank of Travancore, Commercial Branch, Travancore Palace, K.G.Marg, New Delhi-110001.
32. Reliance Capital Limited, Commercial Finance Division, 570, Rectifier House, 3rd Floor, Naigaum Cross road, Nr. Royal Industrial Estate, Wadala, Mumbai-400031

Whereas, the Applicant filed an Application under Section 19(4) of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of a sum mentioned therein together with interest, costs and for other reliefs. You are hereby required to show cause and appear before the Honourable Tribunal on 03.11.2022 at 10.30 AM, in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.

Take Notice that in case of default, the application will be heard and determined in your absence

By Order Sd/-

Registrar, Debts Recovery Tribunal – II, Hyderabad



**తెలంగాణ ప్రభుత్వం**

**పబ్లిక్ నోటీసు**

**జిల్లా అటవీ అధికారి మేడ్చల్ Rc No.5975/2014/S6/D, తేది: 30.09.2022** ద్వారా మేడ్చల్ మండలం, రాజబొల్లారం గ్రామానికి చెందిన, గుబ్బడి తాండకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన 0.8175 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపు కొరకు రెండవ దశ అనుమతిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR, హైదరాబాద్ (ప్రస్తుతం మేడ్చల్ జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వారికి ఇవ్వడమైనది. అటవీ శాఖ సూచనలకు అనుగుణంగా ఈ నోటీసు వార్తాపత్రికలో ప్రచురించబడింది. ఇట్టి రెండవ దశ ఆమోదించిన ఉత్తర్వుల వివరాలను జిల్లా అటవీ అధికారి, మేడ్చల్ జిల్లా ద్వారా పొందవచ్చును.

సం/- జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, (పి.ఆర్) పి.ఐ.యు మేడ్చల్-మల్కాజ్‌గిరి

DIPR.No.1786-DP/CL/Advt/1/2022-23, తేది: 30.09.2022



**తెలంగాణ ప్రభుత్వం**

**రోడ్లు మరియు భవనముల శాఖ**


**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

నిట్ నెం.**28/EE(R&B)/CBD/DB/HD/e-proc/22-23/666, తేది: 29.09.2022,** పని పేరు: హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.12 యందలి మినిస్టర్స్ రెసిడెన్షియల్ క్వార్టర్లులోని క్వార్టర్ నెం.10లో నిర్దేశిత సివిల్ పనులు-పిలుపు నెం.3, ECV: రూ.4,38,238/-, డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 29.09.2022న సా.4.30 గం.ల నుండి, డౌన్‌లోడ్ ముగింపు తేది: 03.10.2022న సా.4.30 గం.ల నుండి, బిడ్ తెరుచు తేది: 03.10.2022న సా.4.45 గం.ల తదుపరి. ఇ-మెయిల్: ee_rnb_cbdhyd@yahoo.co.in. ఫోన్ నం.9440818112. మరిన్ని వివరములను https://www.eprocurement.gov.in పై దర్శించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్

DIPR.No.1799-DP/CL/Advt/1/2022-23, తేది: 30.09.2022










భారతదేశం గొప్పగా సంకల్పించడమే కాదు... వాటిని సాకారం కూడా చేస్తుంది.
ఈ అమృత కాలంలో ప్రగతిశీల భారతావని నిర్మాణానికి దేశం సంకల్పించింది.
- నరేంద్ర మోదీ

**ప్రగతిశీల భారతదేశం కోసం మహా సంకల్పం**

భారతదేశంలో నేటి నుంచి డిజిటల్ అనుసంధానంలో నవ శకానికి శ్రీకారం

**ప్రారంభం కానున్న 5జి సేవలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా

5G

న్యూఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఉదయం 10 గంటల నుంచి భారత మొబైల్ మహా సదస్సు

**ప్రగతిశీల భారతదేశం కోసం ఆధునిక మౌలిక వసతులు**

- 'పిఎం గతిశక్తి' కింద బహువిధ మౌలిక వసతుల అభివృద్ధి
- విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 142కు పెంపు; మెట్రో రైలు సౌకర్యం 5 నుంచి 20 నగరాలకు విస్తరణ

**ప్రగతిశీల భారతదేశం కోసం కీలక సంస్కరణలు**

- వ్యాపార నిర్వహణ పై భారం... పన్ను భారం తగ్గించిన 'జీఎస్టీ'; పన్ను వసూళ్లలో పారదర్శకత
- ఆర్థిక అశక్తత-దివాలా స్మృతితో బ్యాంకులు, వ్యాపారాలకు ప్రయోజనం

**ప్రగతిశీల భారతదేశం కోసం డిజిటలీకరణలో ముందంజ**

- దేశవ్యాప్తంగా ఉమ్మడి సేవా కేంద్రాలు; ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్కుతో 1.81 లక్షల గ్రామాల అనుసంధానం
- ప్రపంచవ్యాప్త డిజిటల్ లావాదేవీల్లో భారత్ అగ్రస్థానం; నేటిదాకా రూ.208 లక్షల కోట్ల మేర యూపీఐ లావాదేవీలు

**ప్రగతిశీల భారతదేశం కోసం ప్రజలకు సాధికారత**

- అందరి ఆకాంక్షలు నెరవేర్చే సంకల్పం; ప్రతి ఒక్కరికీ ఇల్లు, నీరు, విద్యుత్తు, మరుగుదొడ్డి వగైరా కనీస వసతుల కల్పన
- పొలం నుంచి మార్కెట్ దాకా రైతుకు సంపూర్ణ మద్దతు
- నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి, స్వయం ఉపాధికి ప్రోత్సాహం

cbc 22201/13/0121/2223

## వేణుగోపాలస్వామి ఆలయంలో చోరీ

### కోటి విలువైన విగ్రహం ఎత్తుకెళ్లిన దుండగులు



దొంగలు ఎత్తుకెళ్లిన స్వామివారి విగ్రహం

**వర్గల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన వర్గల్‌లోని శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘ టనకు సంబంధించి గౌరారం ఎస్‌ఐ సంపత్ కుమార్ తెలిపిన వివరా లిలా ఉన్నాయి. వర్గల్ లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పూజారి గురువారం పూజ కార్యక్రమాలు ముగించు కొని రాత్రి 8 గంటలకు ఆలయంకు తాళంవేసి వెళ్ళాడు. కాగా శుక్రవారం ఉదయం 5 గంటలకు ఆలయానికి వచ్చి చూడగా ఆలయం తాళం పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్ళి పరిశీలించగా ఆలయంలో ఉన్న పంచలోహ విగ్రహాలలో స్వామివారి విగ్రహం కనిపించలేదు. దీంతో గౌరారం పోలీసులకు సమాచారం అందించగా ఆలయానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. చోరీకి గురైన శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహం సుమారు కోటి రూపాయల వరకు ఉండవచ్చునని తెలిపారు. ఆలయ పూజారి మురళీధరచార్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్‌ఐ సంపత్‌కుమార్ తెలిపారు.

## జై తెలంగాణ నినాదం ఢిల్లీ గద్దెను కదిలించింది

### బిజెపి నేత దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** జై తెలంగాణ నినాదం ఢిల్లీ గద్దెను కదిలించిందని బిజెపి నేత దాసోజుశ్రవణ్ అన్నారు. పది సంవత్సరాల కింద హుస్సేన్‌సాగర్ తీరంలో లక్షల గొంతుకలు ఏకం చేసిన జై తెలంగాణ నినాదం ఢిల్లీ గద్దెను కదిలించి తెలంగాణ ఏర్పాటుకు తోడ్పడింది. ఆరోజు పోలీసుల లాఠీలు, తూటాలు, బాష్పవాయువుల, ఉరుములు మెరుపులతో భారీవర్షం మరిచిపోలేని ప్రజాఉద్యమంలో భాగంఅవ్వడం అదృష్టం అన్నారు.

### అమీన్‌పూర్ అనాథ బాలిక 'హత్యాచారం' కేసు

## సంగారెడ్డి కోర్టు తీర్పుపై డబ్ల్యు.ఎస్.డబ్ల్యు చీఫ్ స్వాతిలక్రా హార్షం

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ప్రైవేటు అనాధ ఆశ్రమంలో 14 ఏళ్ల అనాధ బాలికపై జరిగిన హత్యాచార ఘటనలో దోషులకు జీవిత ఖైదు విధిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోస్కో ఫాస్ట్ ట్రాక్ కోర్టు వెలువరించిన తీర్పుపై రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) చీఫ్ స్వాతి లక్రా హార్షం వ్యక్తం చేశారు. అనాధ ఆశ్రమంలో వున్న 14 ఏళ్ల బాలిక పట్ల ధాతగా వున్న వ్యక్తి దారుణంగా వ్యవహరించడం సభ్య సమాజానికే సిగ్గుచేటుకగా ఈ దారుణాని కి ఆశ్రమ నిర్వాహకురాలు సహకరించడం మరింత నీచమైనదని ఆమె అభివర్ణించారు. ఈ కేసును విచారించిన అమీన్‌పూర్ సిఐ మురళి, కేసును పర్యవేక్షించిన నారాయ ణ్‌ఖేడ్ డిఎస్‌పి సత్యనారాయణరాజు ఇతర సిబ్బందిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను స్వాతి లక్రా అభినందించారు. ఈ కేసు తీవ్రతను వెంటనే పరిగణించి నేరగాళ్లకు కఠినశిక్షలు పడేలా చేసేందుకు తనవంతుగా కృషి చేసిన రాష్ట్ర మహిళా శిశుసంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివ్య దేవరాజన్, ఫోరెన్సిక్ నిపుణుడు డాక్టర్ సుధా, వైద్యాధికారి డాక్టర్ మాధవి తదితరులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘటన రాష్ట్రంలో ప్రైవేటు అనాధశ్రమాల నిర్వాహకులకు గుణపాఠమని స్వాతిలక్రా పేర్కొన్నారు. అనాథాశ్రమాల నిర్వాహకులు అడ్డగోలుగా వ్యవహరిస్తే పరిణామాలు ఎంతతీవ్రంగావుం టాయో... సంగారెడ్డి ప్రత్యేక పోస్కో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు తీర్పు తేల్చిచెప్పిందన్నారు.

## తెలంగాణలోని 3 పట్టణాలకు ఇండియన్ స్వచ్ఛత లీగ్ అవార్డులు

### కేంద్రమంత్రి కౌశల్‌కిశోర్ నుంచి అవార్డులు అందుకున్న కమిషనర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** తెలంగాణలోని మరో మూడు పట్టణాలకు అవార్డులు వచ్చాయి. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, అలంపూర్,కోరుట్ల మున్సిపాలిటీలను ఇండియన్ స్వచ్ఛత లీగ్ అవార్డులకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. శుక్రవారం ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గృహ,పట్టణాభివృద్ది శాఖ సహాయమంత్రి కౌశల్ కిశోర్ చేతుల మీదుగా సంబంధిత పట్టణాల మున్సిపల్ కమీషనర్లు, ఛైర్మన్లు అవార్డులను అందుకున్నారు. గార్బెజ్ ఫ్రీ సిటీస్‌లో భాగంగా ఇండియన్ స్వచ్ఛత లీగ్ అవార్డులను అందించారు. ఇందులో 15వేల లోపు జనాభా ఉన్న పట్టణాల కేటగిరీలో అలంపూర్ పట్ట ణం ఎంపికైంది. 25 నుంచి 50వేల వరకు జనాభా ఉన్న పట్టణాల విభా గంలో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, 50వేల నుంచి లక్ష జనాభా ఉన్న కేటగిరీలో కోరుట్ల పట్టణాలు ఎంపికయ్యాయి. కార్యక్రమంలో మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కమిషనర్, డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ, వరం గల్,హైదరాబాద్ పట్టణ పరిపాలన శాఖ ప్రాంతీయ డైరెక్టర్లు, పీర్జాదీ గూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణ,కోరుట్ల మున్సిపల్ కమి షనర్ అయాజ్,అలంపూర్ మున్సిపల్ కమీషనర్ నిత్యానంద్ పాల్గొన్నారు.




## బ్యాంకులకు తగ్గిన రూ.2,073 కోట్ల డిపాజిట్లు

### ఎస్‌ఎల్‌బిసి అధ్యక్షుడు జింగ్రాన్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు 2,073 కోట్ల రూపాయల మేర తగ్గాయని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎల్‌ఎల్‌బిసి) అధ్యక్షులు ఎ జింగ్రాన్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జూలై నుండి సెప్టెంబర్ వరకూ రెండో త్రైమాసికంలో బ్యాంకుల పనితీరును సమీక్షించామన్నారు. ఈ కాలంలో బ్యాంకుల్లో మొత్తం డిపాజిట్లు 6,30,451.27 కోట్ల రూపా యలుగా ఉన్నాయని చెప్పారు. గత త్రైమాసికంలో మొత్తం అడ్వాన్స్‌లు 22,182 కోట్ల రూపాయలు తగ్గాయన్నారు. అయితే సిడీ నిష్పత్తి 100 శాతం పైన కొనసాగుతోందని వెల్లడించారు. ఈ ఏడాది జూన్ 30వ తేదీ నాటికి 112.64 శాతంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఖరీఫ్ కింద బ్యాంకులు 9,771.96 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వివరించారు. అలాగే మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ కింద నిధులు పంపిణీ చేయడం ద్వారా వార్షిక లక్ష్యంలో 45.59 శాతాన్ని సాధించడం జరిగిందని తెలియచేశారు. ఇక ప్రధాని ముద్రా యోజన కింద వార్షిక లక్ష్యాలలో 12.37శాతం సాధించినట్లు చెప్పారు. వార్షిక లక్ష్యం రూ. 8,872 కోట్లకు బ్యాంకులు 1,097.91 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ రీజనల్ డైరక్టర్ కె నిఖిల, ఎస్‌ఎల్‌బిసి కన్వీనర్ దేబాశీష్ మిత్ర, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, నాబార్డ్ సీజీఎం చింతల సుశీల తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కెసిఆర్ చేసినంత దోపిడీ

# మరే సిఎం చేయలేదు

- పాపాల పరిహారానికే యాదాద్రికి కానుకలు
- మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య ధ్వజం



**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** దేశంలో కెసిఆర్ చేసినంత దోపిడి ఏ ముఖ్యమంత్రి చేయలేదని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసిన పాపాలు పరిహారం కోసమే కెసిఆర్ యాదాద్రికి కానుకలు అన్నారు. వెయ్యి ఎలుకల తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్లు ఉంది కెసిఆర్ తీరు అన్నారు. చేసిన దోపిడితో జాతీయ పార్టీ పెడతానని దేవుడికి మొక్కితే వరం ఇస్తాడా? అన్నారు. కెసిఆర్ పాలనలో దేవాదుల ప్రాజెక్టులో మూడో మోటారుఎందుకు నడపలేదు. వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గురించి మాట్లాడిన కెసిఆర్ ఎందుకు ఇప్పటి వరకు ఒక్కపైసా ఖర్చు చేయలేదన్నారు. టెక్స్‌టైల్ పార్కు హామి ఎటుపోయిందన్నారు. వరంగల్ స్లమ్స్‌లో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం హామి ఏమైందన్నారు. కొద్దో గొప్పో కట్టిన ఇళ్లను ఎందుకు లబ్దిదారులకు పంపిణీ చేయలేదన్నారు. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎందుకు పూర్తి కాలేదన్నారు. వచ్చిన పరికరాలు ఎందుకు పట్టాయి. వరంగల్ ఎయిర్‌పోర్టుకు ఒక్కపైసా నిధులుమంజూరు చేశాడా? అన్నారు. కోచ్ ఫ్యాక్టరీని ఎందుకు సాధించలేకపోయారన్నారు. భద్రకాళి దేవాలయం దగ్గర ట్యాంక్‌బండ్ ఏర్పాటు చేస్తానని చెప్పిన హామి ఏమైందని ప్రశ్నించారు. కెసిఆర్ వరంగల్ టూర్‌లో జిల్లా ప్రజలకు వీటిపై సమాధానం చెప్పాలి.

## సింగరేణి బోనస్‌కు హాజరు, ప్రతిభే ప్రామాణికం

### స్పష్టం చేసిన యాజమాన్యం

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ కార్మికులకు బోనస్ చెల్లించే విషయంలో వారి ప్రతిభ, హాజరును పరిగణనలోకి తీసుకో వాలని యాజ మాన్యం నిర్ణయించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో సంస్థకు వచ్చిన నికర లాభం 1,227 కోట్ల రూపాయల్లో 30 శాతం చొప్పున 368 కోట్ల రూపాయలను కార్మికుల బోనస్‌గా ఇవ్వనున్నట్లు ఇప్పటికే యాజమాన్యం ప్రకటించింది. ఈ నేపథ్యంలో బోనస్‌కు ఎవరు అర్హులనే విషయమై సింగరేణి యాజమాన్యం స్పష్టతనిచ్చింది. హాజరుకు సంబంధించి 84 శాతం, సామూహిక ప్రతిభకు 14 శాతం, వ్యక్తిగత ప్రతిభ ఆధారంగా 2 శాతం చొప్పున చెల్లించనున్నారు. హాజరుకు సంబంధింది 84 శాతం వాటా చొప్పున 368 కోట్ల రూపాయల్లో 309.21 కోట్ల రూపాయలను పంపిణీ చేయనుంది. గత ఆర్థిక సంవత్సరం సింగరేణిలో 65.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. ఇందులో ఒక్కో కార్మికులు 6.09 టన్నుల బొగ్గును సాధించినట్లు లెక్క వేయగా, దీని ప్రకారం హాజరు ప్రాతిపదికన ఎక్కువ శాతం పంపిణీ చేసి మిగిలిన వాటిని ప్రోత్సాహక పథకానికి అర్హత సాధించిన ఉద్యోగులకు పంపిణీ చేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది.

## మహిళలను ముట్టుకుంటే ఇక జైలే గతి

### మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** అమ్మాయిలను ముట్టుకుంటే జైలుపాలవడం ఖాయమని, నిరంతరం సిఎం కేసీఆర్ మహిళలకు అన్నలా అండగా ఉంటున్నారని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. స్థానిక మధురానగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో శుక్ర వారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానికంగా ఉన్న చిన్నారులు బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సత్యవతిరాథోడ్ చిన్నారులు తయారు చేసిన బతుకమ్మలను చూసి ఆశ్చర్యం వ్యక్తంచేసి చాలా అందంగా ఉన్నాయని అభినందించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ అమీన్‌పూర్‌లో అమ్మాయిలపై అఘాయిత్యం చేసిన వారికి కోర్టు జీవితకాలం శిక్ష విధించడం మహిళలంతా సంతోషించదగ్గ విషయ మన్నారు. ఇలాంటి వారికి తగిన శిక్ష పడిందని మహిళాలోకం ఆనందించారన్నారు. ఇకపై ఎవరైనా మహిళలను, అమ్మాయిలను తాకాలని చూసినా ఇలాంటి శిక్షలు పడ తాయని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. అనాథలనే పదాన్ని ప్రభుత్వం నిషేధిం చిందని అయితే ఎవరూ లేని ఆడపిల్లలకు రాష్ట్ర ప్రభుత్వమే అండగా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలన్నారు. మహిళలకు, ప్రభుత్వానికి మధ్య ఈ శాఖ వారధిగా అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశుసంక్షేమశాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, బాలల హక్కుల కమిషనర్ శ్రీనివాసరావు, జేడీలు లక్ష్మీదేవి, సునంద, టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ టీఎస్ సురేందర్, నగర అధ్యక్షులు శ్రీరామ్, కార్యదర్శి శ్రీకాంత్, రమణకుమార్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్

### హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిబంధనలు

# మరింత కఠినం

- సిగ్నల్స్ వద్ద స్టాప్‌లైన్ దాటితే రూ.100 జరిమానా
- ఫ్రీలెఫ్ట్‌కు ఇబ్బందులు కలిగిస్తే రూ. 1000 జరిమానా
- ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే భారీ జరిమానా
- సోమవారం నుంచి కొత్త రూల్స్ అమలు: సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో సోమవారం నుంచి ట్రాఫిక్ నియమాలు మరింత కఠినంగా అమలు కానున్నా యి. ఇప్పటి వరకు వున్నట్లుగా వాహనదారులు అడ్డగోలుగా వెళితే భారీ జరిమానాలు చెల్లించాల్సి వుంటుంది. సిగ్నళ్ల వద్ద స్టాప్ లైన్‌ను వాహనదారులు దాటితే వంద రూపాయల జరిమానా పడుతుంది. ఇక ఫ్రీ లెఫ్ట్‌ను ఇబ్బంది కలిగించే వాహనదారులకు వెయ్యి రూపాయల జరిమానా వడ్డిస్తారు. ద్విచక్ర వాహనాలను నో పార్కింగ్ జోన్‌లు పార్క్ చేస్తే వాటి కి వంద రూపాయల జరిమానా వడ్డించడంతో పాటు ఆ వాహనాన్ని తొలగించినందుకు టోయింగ్ చార్జి కింద మరో 200 రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. ఇదే కార్లు తదితర ఫోర్ వీలర్లకు వంద రూపాయల జరిమానాతో పాటు టోయింగ్ ఛార్జిలు 600 రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. ఫుట్‌పాత్‌లను ఆక్రమించే వ్యాపారు లకు కూడా భారీగా జరిమానాలు విధించనున్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారులు వాటిని స్వచ్ఛందంగా తొలగించి పాదచారుల రాకపోకలకు అనువుగా వుం చాల్సి వుంటుంది. ఇలా చేయని వారిపై భారీగా జరిమానాలు విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ ఎ.వి రంగనాథ్ శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

### కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్‌తో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** జాతీయ క్రీడలు జరుగు తున్న అహ్మదాబాద్‌లో కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాగూర్‌తో తెలంగాణ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భేటీ అయ్యారు. సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో క్రీడాభి వృద్ధికి తీసుకుంటున్న చర్యలు, ప్రగతిపై ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ప్రత్యేక క్రీడా పాలసీ తీసుకొచ్చి ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం,ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు, ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2శాతం రిజర్వేషన్ అందిస్తున్న వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్న అంశంపై కేంద్ర మంత్రి ఆశ్చర్యపోయారు. కామన్‌వెల్త్ క్రీడల్లో దేశంలో రెండో స్థానంలో నిలిచినట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఈ భేటీలో ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఉన్నారు.

# దోపిడీ పాలనకు చరమగీతం పాడుదాం

- నన్ను ఆశీర్వదిస్తే మళ్లీ వైఎస్ సంక్షేమ పాలన తెస్తా
- వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**జోగిపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ఆశయాలకు విరుద్ధంగా తెలంగాణలో దోపిడీ పాలన జరుగుతున్నా ప్రజల పక్షాల ప్రశ్నించే గొంతుకలు కరువైన నేపథ్యంలో వారి పక్షాన నిలబడి, ప్రజాసమస్యలను తీర్చేందుకే ప్రజాప్రస్థానం పాదయాత్ర చేస్తు న్నానని, నన్ను ఆశీర్వదిస్తే వైఎస్ఆర్ సంక్షేమాన్ని చేసి చూపిస్తానని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రజాప్రస్థానం పేరిట ఆమె చేపట్టిన పాదయాత్ర శుక్రవారం జోగిపేటకు చేరుకున్న సందర్భంగా జోగిపేట లోని జోగినాథ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆమె మట్లాడారు. బంగారు భవిష్య త్తు ఉంటుందని తెలంగాణ సాధించుకుంటే, ఇప్పుడు రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రజలు కేసిఆర్ పాలనలో ఆగమయ్యారని ఆమె విమర్శించారు. తెలంగాణలో ప్రతీ రంగాన్ని కేసిఆర్, ఆయన కుటుంబం కలిసి దోచుకున్నారని, ప్రజలకు మాత్రం ఉట్టి చేయి చూపిస్తున్నారన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి తీసుకెళ్లారన్నారు. ఎనిమిదేళ్లలో కేసిఆర్ ఎంత మోసం చేశారో కాంగ్రెస్, బిజెపిలు కూడా రాష్ట్రప్రజలను అంతేమోసం చేశాయని, ఈ మూడు పార్టీలు ఒకే తాను ముక్కలని ఎద్దేవా చేశారు. ఇలాంటి పాలన మనకవసరమా అని ఆమె ప్రశ్నించారు. అందుకని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని, ఓటును అమ్ముకుంటే కన్న తల్లీబిడ్డలను అమ్ముకున్నట్లే నని ఆమె అన్నారు.



జోగిపేటలో నిర్వహించిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల

**అందోలు ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌పై ఘాటు విమర్శలు**

ఇకపోతే అందోలు ఎమ్మెల్యే క్రాంతికిరణ్ కబ్జాల కిరణ్ అని, కంత్రి కిరణ్ అని వైఎస్ షర్మిల ఘాటుగా విమర్శలు చేశారు. ఎక్కడ భూములు కనబడితే అక్కడ కబ్జాలు చేయటం, దళితబిడ్డ అయి ఉండికూడా దళితుల భూములు కూడా కబ్జాలు చేశారని ఆమె విమర్శించారు. ఇవన్నీ నా స్వంత విమర్శలు కావని, స్వయంగా ఆయన తండ్రే బహిరంగా ఈ విమర్శలు చేశారని ఆమె పేర్కొన్నారు. జర్నలిజం వృత్తి నుంచి వచ్చిన ఈ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ జర్నలిస్టు సోదరులకు కూడా చేసిందేమీ లేదన్నారు.

## డిఎస్సీలో మిగిలిన ఖాళీలు భర్తీ చేయండి

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

### డిఎస్సీ-2008 అభ్యర్థుల పిటిషన్లపై ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన 2008 డిఎస్సీ నోటిఫికేషన్‌లో మిగిలిన పోస్టులను అప్పటి మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం సుమారు 30వేల,558 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 2008లో నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత 30శాతం(10,200) పోస్టులను డీఈడీ అభ్యర్థులకు రిజర్వ్ చేస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఈ మేరకు 2009,జనవరి 1వ తేదీన జీవో నంబర్ 28న విడుదల చేసింది. అయితే ఈ ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ బీఈడీ అభ్యర్థులు పి.ఉమామహేశ్వర్‌రెడ్డితో పాటు 69 మంది హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

ఈ పిటీషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం హైకోర్టు తీర్పు వెల్లడించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలీ, జస్టిస్ కె.శరత్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటీషనర్ల తరఫున న్యాయవాదులు బొబ్బిలి శ్రీనివాస్, ఎల్.రవిచంద్ర, జి. విద్యాసాగర్, బి.రచనారెడ్డి, ప్రతాప్ నారాయన్ సంఘి వాదనలు వినిపించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున న్యాయవాది ఎ.సంజీవ్‌కుమార్,ఏపీ ప్రభుత్వం తరఫున గోవిందరెడ్డి వాదించారు.

వాదనలు విన్న ధర్మాసనం మొత్తం పోస్టుల్లో 3,500 పోస్టులు భర్తీ కాలేదని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. వీటిలో ఏపీ ప్రభుత్వం కాంట్రాక్టు ఉపాద్యాయులతో భర్తీ చేయగా, తెలంగాణలో సుమారు 1815 ఖాళీలు ఉన్నాయని పేర్కొంది. తెలంగాణలో ఉన్న ఆ ఖాళీలను 2008 డిఎస్సీలో మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ఎవరి పాలయిందో తెలంగాణ?

### ట్విట్టర్‌లో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** అమరవీరుల కుటుంబాలను కలిసేది లేదు, ఆత్మహత్యలు చేసుకున్న రైతులను కలిసేది లేదు అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ఏరోజు పరామర్శించలేదన్నారు. ప్రగతిభవన్ ఏసి గదిని వీడింది లేదు, ఫాంహౌజ్‌ను దాటింది లేదన్నారు. ఇప్పుడు దేశ దిమ్మరిలా తిరగడానికి విమానం కొంటున్నాడు అన్నారు. ఏమైందిరో తెలంగాణ అంటూ ట్వీట్ చేశారు.

## మహిళల సమగ్ర వికాసానికి సర్కారు అవిరళ కృషి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలోని మహిళల సమగ్ర వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టింది. ఇందుల భాగంగా మహిళలను సంఘటిత శక్తిగా తయారు చేయడమే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 4,30,648 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉండగా, వీటిలో 46,09,843 మంది సభ్యులు ఉన్నారన్నారు. ఈ సంఘాలు ప్రారంభించిన 6 నెలల అనంతరం వారి ఉపాధికి బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ రుణాలతో అనేక మంది స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడానికి రాష్ట్రంలో 32 జిల్లా, 553 మండల, 17,980 గ్రామ సమాఖ్యలు పనిచేస్తున్నాయన్నారు. స్వయం సహాయక సంఘాలకు రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి గత ఆర్థిక సంవత్సరం వరకూ



65 వేల కోట్ల 35 లక్షల రూపాయలను బ్యాంకు లింకేజీ కల్పించిబడింది. 2014-15లో 1,96,447 సంఘాలకు 3,692 కోట్ల రూపాయలు కల్పించగా, 2021-22లో 2,56,779 సంఘాలకు 12,200 కోట్ల 59 లక్షల రూపాయలు బ్యాంకు లింకేజ్ కల్పించబడిందని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెర్ఫ్ ద్వారా 3,70,825 సంఘాలకు 15 వేల కోట్ల 15 లక్షల రూపాయలు లింకేజీ కల్పించాలని లక్ష్యంకాగా, ఇంత వరకూ 1,18,118 సంఘాలకు 6,887 కోట్ల 31 లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. మహిళా సంఘాలకు సంబంధించి 140 రకాల ఉత్పత్తులు దేశ విదేశాల్లో మార్కెటింగ్ చేసేందుకు సెర్ఫ్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ ఏడాది 500 కోట్ల రూపాయల వ్యాపార లక్ష్యంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే ఎండుమిర్చి మార్కెటింగ్ ద్వారా 200 కోట్ల రూపాయల వ్యాపార లక్ష్యంగా కలిగి ఉన్నట్లు చెప్పారు. ఇక సంఘాల సభ్యులు తీసుకుంటున్న వడ్డీ లేని రుణాలు సకాలంలో చెల్లిస్తుండడంతో రికవరీ రేటు 98 శాతంగా ఉందని వెల్లడించారు. బ్యాంకు రుణం గ్రూప్స్ ఒక్కింటికి 5.41 లక్షల రూపాయలకు చేరుకుంది. మహిళలు తయారు చేసిన వస్తువుల విక్రయానికి మేళాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. దేశంలోనే కాకుండా బాంగ్లాదేశ్ సహా అనేక దేశాల్లో తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు.

### గ్యాంగ్‌స్టర్ నయీం ప్రధాన అనుచరుడు

## శేషన్న కస్టడీకి పోలీసుల పిటిషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమైన గ్యాంగ్ స్టర్ నయీం ప్రధాన అనుచరుడు మద్దునూరి శేషన్న అలియాస్ శేషయ్య కస్టడీ కో రుతూ గోల్కొండ పోలీసులు శుక్రవారం నాడు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శేషన్ననను మంగళవారం రాత్రి అరెస్టు చేయడం తెలిసిందే. బుధవారం నా డు అతన్ని కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి రెండు వారాల రిమాండు విధించడం తెలిసిందే. ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వున్న శేషన్నను మరింత లోతుగా విచారించేందుకు నాలుగు రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని గోల్కొండ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. నయీంకు ముఖ్య అ నుచరుడుగా వున్న శేషన్న అనేక నేరాలు, ఘోరాలకు పాల్పడ్డాడని, నయీం కేసులో శేషన్నది కీలక భూమిక అని పోలీసులు కోర్టుకు విన్నవించారు. నయీంకు ఎకె 47 ఎక్కడి నుంచి వచ్చింది...? ఈ ఆయుధాన్ని అతను ఎలా సంపాదించాడు...? ఎక్కడి నుంచయినా ఖరీదు చేశాడా...? నక్సలైట్‌గా వున్న సమయంలో మావోయిస్టుల నుంచి దొంగిలించాడా...? లేదా పోలీసుల వద్ద నుంచి దొంగిలించాడా...? అనేది తేలాల్సి వుందని, ఈ విషయాలు శేషన్నకు కచ్చితంగా తెలిసి వుంటాయని పోలీసులు కోర్టుకు వివరించారు. నయీం బతికివున్న సమయంలో జరిగిన అనేక సెటిల్మెంట్లలలో శేషన్న ముఖ్య పాత్ర వహించాడని, ఈ వివరాలు కూడా తెలియాల్సి వుందని పోలీసులు కోర్టుకు తెలిపారు. దీంతో పాటు నయీం జమానాలో శేషన్న ఒక యాక్షన్ టీంను నిర్వహించే వాడని, ఇందులో ఎంత మంది సభ్యులు వుండేవారనేది తెలి యాల్సి వుందని, వీరంతా ఇప్పుడు ఎక్కడ వున్నారు...? ఏం చేస్తున్నారనేది కూడా తెలియాల్సి వుందని పోలీసులు కోర్టుకు తెలిపారు. ఈ వివరాలన్నీ వెలుగు చూడా లంటే శేషన్నను నాలుగు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. కాగా దీనిపై విచారించిన కోర్టు తుది నిర్ణయాన్ని వాయదా వేసంది



## ప్రధాని మోడీ చేతుల మీదుగా 5జి సేవలు షురూ

### నేటి నుంచే వారణాసి, అహ్మదాబాద్‌లో అందుబాటులోకి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశంలో 5జి సేవలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ లాంఛనంగా శనివారం ప్రారంభిస్తున్నారు. తన లోక్‌సభా నియోజకవర్గం వారణాసిలోను, స్వరాష్ట్రం అహ్మదాబాద్ సమీపంలోని ఒక గ్రామంలోను 5జిసేవలను లాంఛనంగాప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, భూపేంద్రపటేల్‌లు ఇరువురూ పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని ఎయిర్‌టెల్, జియో కంపెనీలు ప్రత్యక్ష ప్రసారంచేయనున్నాయి. ఎయిర్‌టెల్ 5జి కనెక్షన్ వారణాసిలో అమలుకు వస్తుంటే జియోసేవలు అహ్మదాబాద్‌లోప్రారంభం అవుతాయి. 5 జిసేవలు ప్రాథమికంగా అహ్మదాబాద్‌లోని ఎంపికచేసినప్రాంతాల్లో అందుబాటులోకి వస్తాయి. వారణాసిలో కూడా కొన్ని సైట్లలోనే అందుబాటులోకి వస్తుంది. క్రమేపీ ఈ సౌకర్యం ఈనగరాలంతటికీ విస్తరించనున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. రానున్న రెండేళ్లలో దేశం మొత్తం 5జి సేవలు అందుబాటులోకి వస్తాయని ఈ కంపెనీలుచెపుతున్నాయి. ఎయిర్‌టెల్ సిఇఒ గోపాల్ విట్టల్‌ఈ నెల ఏడో తేదీనే నెలరోజుల్లోనే కంపెనీ 5జి సేవలుప్రారంభిస్తుందని ప్రకటించారు. డిసెంబరునాటికి కీలకమైన మెట్రోనగరానల్నింటికీ విస్తరిస్తామని, ఆ తర్వాత దేశవ్యాప్తంగా అమలుచేస్తామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ జియో దీపావళినాటికి దేశంలోని నాలుగు మెట్రోనగరాలకు విస్తరిస్తామని వెల్లడించింది. 1.5 లోలకోట్లవిలువైన స్పెక్ట్రమ్‌ను ఈకంపెనీలుకొనుగోలుచేసాయి. జియో 88,078 కోట్లు, ఎయిర్టవల్ 43,084 కోట్లరూపాయల విలువైన స్పెక్ట్రమ్ కొనుగోలుచేసిన సంగతి తెలిసిందే.

## నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు అందుకున్న టి కాంగ్రెస్ నేతలు

### పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు ఢిల్లీకి వెళ్లి ఆడిటర్లతో సమావేశం

### రేణుకా, షబ్బీర్ అలీ, గీతారెడ్డి, అంజన్, సుదర్శన్‌రెడ్డిలకు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** ఢిల్లీలో నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ శాఖ (టీపీసీసీ)కి చెందిన ఐదుగురు సీనియర్ నేతలు నోటీసులు అందుకున్నారు. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఈడీ నోటీసులు అందుకున్న తెలంగాణ నేతలంతా శుక్రవారం ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. వీరిలో కొందరు గురువారం రాత్రికే ఢిల్లీ చేరుకోగా... మరికొందరు శుక్రవారం ఉదయం హస్తిన చేరారు. ఈడీ విచారణ నేపథ్యంలో ఢిల్లీ వచ్చేయాలన్న అధిష్ఠానం ఆదేశాల మేరకే వారంతా ఢిల్లీ చేరుకున్నారు. అక్కడ పార్టీ ఆడిటర్లతో సమావేశమయ్యారు. ఆడిట్ పరంగా, న్యాయపరంగా చర్చించారు. నేషనల్ హెరాల్డ్ కేసుల విచారణ జరుగుతున్న సమయంలో నేతలంతా అందుబాటులో ఉండాలని ఎఐసిసి ఆదేశించింది. నేషనల్ హెరాల్డ్(అసోసియేట్ జర్నల్స్) ఆస్తుల బదలాయింపు కేసులో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ తదితరులకు కోర్టు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. సోనియాగాంధీతో పాటు అగ్ర నేత రాహుల్ గాంధీని కూడా విచారించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో పార్టీతో పాటు పార్టీ అనుబంధ సంస్థలకు విరాళాలు ఇచ్చిన నేతలపై దృష్టి సారించిన ఈడీ... తెలంగాణకు చెందిన కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ,గీతారెడ్డి,మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, గాలి అనిల్ కుమార్‌లకు నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 11,12 తేదీల్లో విచారణ నిమిత్తం ఢిల్లీలోని తమ కార్యాలయంలో హాజరు కావాలంటూ వీరికి ఈడీ నోటీసులు పంపింది. నేషనల్ హెరాల్డ్ కేసు ఏమిటీ? దాని పూర్వాపరాలు, దర్యాప్తులో భాగంగా ఈడీ అడుగుతున్న ప్రశ్నలు,ఆ ప్రశ్నలకు సంబంధించిన వివరాలు, సోనియా,రాహుల్ విచారణలో ఈడీ అధికారులు సంధించిన ప్రశ్నలు, వాటికి సోనియా,రాహుల్ చెప్పిన సమాధానాలు, భవిష్యత్తులో ఎదురు కానున్న సమస్యలపై అవగాహన కల్పించేందుకే తెలంగాణ నేతలను అధిష్ఠానం ఢిల్లీకి పిలిపించినట్లు సమాచారం.



మీడియా సమావేశంలో మంత్రి అమర్నాథ్

## విశాఖలో ఐటి అభివృద్ధికి చర్యలు

### ఎపి పరిశ్రమల మంత్రి అమర్నాథ్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖలో ఐటీ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నట్టు రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శుక్ర వారం మంత్రి జిల్లా కలెక్టర్, పోలీసు కమి షనర్‌లతో, ఇన్ఫోసిస్ ప్రతినిధులతో కలిసి సిరిపురం ప్రభుత్వ అతిధిగృహంలో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మం త్రి గుడివాడ మాట్లాడుతూ రుషికొండ ఐటి హిల్స్ వరకూ ఉద్యోగుల సౌకర్యార్థం ఎసి బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉద్యోగుల భద్రత నిమిత్తం రోడ్లలో లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, పోలీస్ పెట్రోలింగ్, టాక్సీలకు జిపిఎస్ ఏర్పాటు చేస్తున్నామ న్నారు. శానిటేషన్ నిర్వహణకై జివిఎంసీ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళా ఉద్యోగినుల భద్రతకై తగు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రవాణా, సెక్యూరిటీ, హెల్త్‌కేర్ సదుపాయాలు, సిసి కెమె రాలు, ఏర్పాటు శానిటేషన్ ఇంకా అవస రమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిం చడం జరుగుతుందన్నారు. ఐటి హిల్స్‌కు దగ్గర్లో వెల్‌నెస్ సెంటర్లు ఉన్నాయని, గీతం వైద్య కళాశాల ఆరిలోవ హెల్త్ సిటీ దగ్గర్లో ఉన్నాయన్నారు. ఇన్ఫోసిస్ అధ్యక్షుడు రఘు బొడ్డుపల్లి మాట్లాడుతూ విశాకలో డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి ఇక్కడి ఇంజనీరింగ్ విద్యార్థులకు సంస్థకు అసవరమైన రీతిలో శిక్షణ ఇచ్చి తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఇన్ఫోసిస్ ప్రతినిధులు బి. శ్రీనివాస్ సెక్యూరిటీ హెడ్, ఎ.కులకర్ణి, రీజ నల్ హెడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, వెంకటేష్ సంగం రీజనల్ హెడ్ ఫెసిలిటీస్, ఎన్. సురేష్ డెలివరీ హెడ్, గణేష్ రిజనరల్ మేనేజర్ సెక్యూరిటీ , ఎస్‌డిసి రంగయ్య, జనరల్ మేనేజర్ డిపిసి రామలింగరాజు, రీజనల్ ఆర్టీసీ తదితరులు పాల్గొన్నారు.

# గజిబిజి ట్రాఫిక్‌కు ఎట్టకేలకు కాయకల్ప చికిత్స

### • ఇప్పడైనా హైదరాబాద్‌లో మెరుగైన ఫలితాలు వచ్చేనా?

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహా నగరంలో అతిపెద్ద సమస్యల్లో గజిబిజి ట్రాఫిక్ మొదటి వరుసలో వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు అనేక కారణాలు వున్నాయని చెప్పాలి. భారతంలో కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు వున్నట్లు జంట నగరాలలో అడ్డగోలు ట్రాఫిక్‌కు అంతకు మించి అనేక కారణాలున్నాయి. ఈ క్రమంలో దీనిని చక్కదిద్దేందుకు నగర పోలీసులు ఏడాదిగానూ భారీ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి దానిని అమలు చేయడానికి నడుంబిగి ంచడం పెద్ద సాహసమే. సిటీ ట్రాఫిక్‌ను ఒక దారిలో పెట్టేందుకు తమ వంతుగా కృషి చేసిన వారిలో అప్పటి డిసిపిలు ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సిఆర్ నాడుడు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సహా మరికొందరు వున్నారని చెప్పాలి. అయితే రాజకీయ కారణాలతో పాటు అనేక రంగాలకు చెందిన పెద్దల ఒత్తిళ్లలో వారి కృషి మధ్యలోనే ఆగిపోయింది. అయితే ఈసారి సిటీ కొత్వాల్ ఆనంద్ తానే రంగంలో దిగి దీనిని పక్కాగా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యల గురించి చెప్పాలంటే రామాయణం, భారతాన్ని మించి పోతుందనేది అందరికి తెలిసిందే. సిటీ ట్రాఫిక్ విభాగం కోసం మొదట్లో డిసిపి స్థాయి అధికారి చీఫ్‌గా వుండే వారు. ఆ తరువాత ఈ పోస్టును ఐజి స్థాయికి పెంచారు. దీని తరువాత దీనిని కొన్నిసార్లు డిఐజి స్థాయికి మార్చి, ఇంకొన్నిసార్లు ఐజి స్థాయిలో వుంచారు. ప్రస్తుతం డిఐజి స్థాయి అధికారి రంగనాథ్ బాస్‌గా వున్నారు. ముక్కుకు సూటిగా వెళ్లే వ్యక్తిగా, నిజాయితీగా, ధైర్యంగా ముందుకు సాగే అధికారి గా ఆయనకు పేరుంది. ఆయనకు డిప్యూటీలుగా ఇద్దరు డిసిపిలు, ఇంకొందరు అదనపు డిసిపిలు, ఎసిపిలు ఇతర సిబ్బంది వున్నారు. గతంతో పోలిస్తే ట్రాఫిక్ విభాగం ప్రస్తుతం పరిపుష్టిగానే వుంది. అయితే ఇదే సమయంలో సిటీ ట్రాఫిక్ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వుందని చెప్పాలి. సిటీ ట్రాఫిక్‌ను పట్టి పీడిస్తున్న సమస్యల్లో మొదటిది చౌరస్తాలు, బస్ స్టేషన్ల వద్ద ఆక్రమణలు. అన్ని చౌరస్తాలు, బస్ స్టేషన్ల వద్ద తోపుడు బళ్లలో వ్యాపారాలు సాగించే వారు వేలల్లో వుంటారు. వీరి కి ఆయా ప్రాంతాల నాయకుల మద్దతు వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక రకంగా చెప్పాలంటే రాజుకన్నా మొండి వాడు పవర్‌ఫుల్ అన్నట్లుగా వీరి వ్య వహారం వుంటోంది. ప్రధాన బస్ స్టేషన్లతో పాటు చౌరస్తాలలో తోపుడు బళ్లతో పాటు ఆటోలు, క్యాబ్‌ల అక్రమ పార్కింగ్ మరో సమస్య. కొన్నిచోట్ల పోలీసు స్టేషన్ల సమీపంలోని బస్‌స్టేషన్లు, చౌరస్తాలలోనూ ఈ సమస్య అధికంగా వుందని చెప్పాలి. ఉదాహరణకు మొహదీపట్నం చౌరస్తాను తీసుకుంటే ప్రస్తుతం అక్కడ హుమాయూ న్ నగర్ పోలీసు స్టేషన్ నిర్మాణంలో వుంది. నిన్నటి వరకు ఈ పోలీసు స్టేషన్ అక్కడే వుండేది. ప్రస్తుతం అక్కడ ఆసిఫ్‌నగర్ ఎసిపి కార్యాలయం కూడా వుంది. ఎసిపి కార్యాలయం ఎదుట మొహదీపట్నం డిపో నుంచి బస్‌స్టాండ్‌కు వచ్చే మార్గం చిన్నదిగా వుంది. అయినా ఈ మార్గంలో ఉదయం నుంచి అర్ధరాత్రి దాటే వరకు వరుస గా తోపుడు బళ్లను ఏర్పాటు చేసి కొందరు వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో బస్సులు వచ్చేందుకు దారి లేకుండా పోయింది. దీంతో పాటు మొహదీపట్నం చౌరస్తాలోనూ ఇదే పరిస్థితి. ఎప్పుడైనా పోలీసులు సైరన్ మోగించినపుడు తప్పించి ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు ఇక్కడ పదుల సంఖ్యలో తోపుడు బళ్లు వుంటాయి. ఇక్కడి వ్యాపారులకు పాతబస్తీ కేంద్రంగా రాజకీయం చేస్తున్న ఓ ప్రధాన రాజకీయ పార్టీ, ఆ పార్టీకి చెందిన ఎంఎల్ఎల అండ వుండడంతో పోలీసులు ఏమీ చేయలేక పోతున్నారు. ఇక మొహదీపట్న చౌరస్తా నుంచి రేతీబౌలి మార్గంలో వున్న షాపింగ్ మాల్స్ బయట పదుల సంఖ్యలో తోపుడు బళ్లు, కార్లు, ఇతర వాహనాలు గంటల తరబడి నిలిచి వుండడం వల్ల ఈ మార్గంలో ప్రయాణం సాగించాలంటేనే వాహనదారులకు నరకంగా వుంది. దీని తరువాత నగరంలోని రద్దీగా వుండే మార్గమైన అబిడ్స్ నుంచి బ్యాంక్ స్ట్రీట్ మీదుగా కోఠి వెళ్లే మార్గం. ఈ మార్గంలో ఫుట్‌పాత్ అంతా ఆయా ప్రాంతాల వ్యాపారుల ఆక్రమణలో వుండడం వల్ల పాదచారుల నడిచేందుకు దారి లేకుండా పోయింది. కోఠి నుంచి వుమెన్స్ కాలేజి బస్‌స్టాప్ మార్గంలో ఒకవైపు ఫుట్‌పాత్ ఖాళీగా వుండగా రెండవ వైపు ఫుట్‌పాత్ వా వ్యాపారుల ఆక్రమణలో వుంది. ఇక బ్యాంక్ స్ట్రీట్ మార్గంలో నే వున్న పలు ఉప మార్గాలలో గల ట్రూప్‌బజార్, జాంబాగ్‌లలో గల వ్యాపార సంస్థలన్నీ తమ వస్తువుల ను రోడ్లపైనే వుంచడం బహిరంగ రహస్యమే. ఇక అమీర్‌పేట్ చౌరస్తా గురించి చెప్పాలంటే చాంతాడంత వుంది. ఈ మార్గంలో ఫుట్‌పాత్‌లను చిరు వ్యాపారులు ఆక్ర మించి దర్జాగా వ్యాపారాలు సాగించడం వల్ల పాదచారులకు దారి లేకుండా పోయింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు ఇమ్లీబన్, జెబిఎస్, రేతీఫైల్ బస్ స్టేషన్ల గురించి కూడా చాలా చెప్పాల్సి వుంటుంది. ఈ ప్రాంతాలలో ఆటోలతో పాటు వ్యాపారుల హంగామా చూస్తుంటే పోలీసులు వున్నారా,...? అనిపిస్తుంది. ఇలాంటివి దాదాపు అన్ని చౌరస్తాలలో కనిపిస్తుంటాయి. ఇక నగ రంలోని పే రొందిన గుడిమల్కాపూర్ పూల, కూంగాయల మార్కెట్ల బయట ఫుట్‌పాత్‌ల ఆక్రమణ ఒక మాఫియాగా మారింది. ఇక్కడ ఆక్రమణలు ఎంతలా అంటే రోడ్లపైనే అంతా జరిగిపోతుం టుంది. ఈ విషయంలో శాంతి భద్రతల పోలీసులు కానీ ట్రాఫిక్ పోలీసులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని అక్కడి లైసెన్స్‌డ్ వ్యాపారులు వాపోతున్నారు. ఇక చారిత్రాత్మక చార్మినార్ నుంచి అటు మదీనా వరకు ఇటు శాలీబండ వరకు ఫుట్‌పాత్‌ల ఆక్రమణ ఎంత దారుణంగా వుందో... అందరికి తెలిసిందే. చౌరస్తాలలో తిష్టవేసిన ఈ తరహా సమస్యలు, గుడిమల్కాపూర్, చార్మినార్ వంటి ప్రాం తాలలో ఫుట్‌పాత్‌ల ఆక్రమణ సమస్యలను కొత్వాల్ ఆనంద్ యాక్షన్ ప్లాన్ ఏ మేరకు పరిష్కరిస్తాయో... చూడాల్సి వుంది. చౌరస్తాలతో పాటు బస్ స్టేషన్లలో ఆటోలు, వ్యాపారుల తిష్టవల్ల బస్సులు నిలిపేందుకు దారిలేక రోడ్డు మధ్యన నిలపాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనివల్ల అరకిలోమీటర్ నుంచి కిలోమీటర్ వరకు ట్రాఫిక్ నిలి చిపోతోంది. ఈ సమస్య దాదాపు అన్ని బస్ స్టేషన్లు, చౌరస్తాలలో నూ నిత్యం కనిపించేవే. వీటిపై ముందుగా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం వుంది.

**రాజకీయ ఒత్తిళ్లను ట్రాఫిక్ పోలీసులు అధిగమించేనా?**

ఇదిలా ఉండగా నగర పోలీసు విభాగంలో పనిచేస్తున్న పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా ఉండడం తెలిసిందే. ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో ఈ సమస్య మ రింత ఎక్కువగా వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయా ప్రాంతాలలోని అక్రమ పార్కింగ్ కేంద్రాలతో పాటు ఫుట్‌పాత్‌ల ఆక్రమణల వెనుక స్థానిక రాజ కీయ నేతల అండదండలు వున్నాయి. వీటిపై గతంలో కొందరు ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్ల స్థాయి అధికారులు కఠినంగా వ్యవహరిస్తే వారిని నెలల తరబడి విఆర్‌లో వుంచి పోస్టింగులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిన ఘటనలూ వున్నాయి. దశాబ్దాలుగా తీరుతెన్ను లేకుండా వున్న ట్రాఫిక్‌కు కొత్వాల్ ఆనంద్ చేబట్టిన యాక్షన్ ప్లాన్ వల్ల ఈసారైనా దారిలోకి వస్తుందా...? అనేది చూడాల్సి వుంది.

# సప్తగిరులు కిటకిట

### • బ్రహ్మోత్సవాలలో అత్యధికంగా పెరిగిన రద్దీ • గరుడసేవకు ముందే నిండిన కొండ

**తిరుమల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** సాధారణంగా తమిళభక్తులకు అత్యంత పవిత్ర మైన పెరటాసి మాసం, ఏడుకొండల శ్రీవేం కటేశ్వరుని ఈ మాసంలో భక్తితో మొక్కితే కోర్కెలు తీర్చుతాడనే విశ్వాసంతో దక్షిణ భారతదేశంలోని భక్తులు ఏడుకొండలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శనం చేసుకుంటారు. ఈ మాసంలో ఐదు శని వారాలకు అత్యంత విశేషముంది. అక్టోబర్ 1(నేడు) పెరటాసి మాసం శనివారం రెండవ వారం కావడం, శ్రీవారి సాలకట్ల బ్రహ్మో త్సవా ల్లో ఐదవరోజు గరుడసేవ శనివారమే జరు గుతుండటంతో భక్తులు తండోపతండాలుగా తిరుమలకు చేరుకుంటున్నారు. మూడురోజులు సాధారణంగా ఉన్న గ్యాలరీలు, తిరుమలకొండ శుక్ర వారం ఉదయానికి భక్తులతో నిండిపోయింది. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో సుమారు 1.50లక్షలమంది భక్తులు చేరారు. ఈ భక్తజనం శనివారంరాత్రి గరుడసేవ వరకు ఇలాగే కొనసాగుతుంది. ఇంకా భక్తులు పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వేంకటేశ్వరునికి జరిగే బ్రహ్మో త్సవాల్లో అత్యంత కమనీయమైన, ప్రాధాన్యత ఉన్న గరుడవాహనసేవ రాత్రి 7గంటలకు మొదలవుతుంది. గరుడవాహనసేవ విశిష్టతను దృష్టిలోవుంచుకుని 3లక్షల మంది భక్తులకు వాహనసేవ వీక్షించేలా టిటిడి ఏర్పాట్లుచేపట్టింది. ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.50 లక్షలమంది భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. దసరా సెలవులు రావడంతో ఇప్పటికే తిరుమల భక్తజన సంద్రంగా మారి పోయింది. నాలుగు మాఢ వీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందు బాటులో ఉన్నాయి.



**గరుడసేవ వీక్షణకు ప్రవేశమార్గాలు:** బ్రహ్మోత్స వాల్లో ఐదవరోజురాత్రి అత్యంత విశిష్టతమైన గరుడసేవ వాహనాన్ని వీక్షించేందుకు వీలుగా టిటిడి అధికారులు, నిఘాభద్రత,పోలీసు విభాగాలు ప్రత్యేక మార్గాలను ఏర్పాటుచేశారు. ఈమార్గాల్లో ఆయా భక్తులు చేరుకుని ప్రశాంతంగా గరుడసేవను దర్శిం చుకునేలా క్యూలు సిద్ధం చేశారు. ప్రముఖుల కోసం రాంభగీచా విశ్రాంతి గృహాల వరకు వారివారి వాహ నాల్లో చేరుకుని ఇ-4గేట్‌లో వాహనమండపం వద్దకు రావాలి. వాహనసేవ అనంతరం ఇటి 4 గేట్‌లో వెలు పలకు వెళతారు.

-తూర్పుమాఢవీధిలో 47గ్యాలరీల్లో 34వేలమంది భక్తులకు సరిపడేలాఉంది. ఇక్కడకు భక్తులు ఇ2,ఇ8 ప్రవేశగేట్లవద్ద లోపలకుచేరుకుని, దర్శనానంతరం ఇ1,ఇ,7,ఇ9,ఇ10 గేట్ల ద్వారా వెలుపలకు వెళతారు,

-దక్షిణమాఢవీధిలో 15గ్యాలరీల్లో 17వేలమంది భక్తులకు దర్శనం చేయించేలా భక్తులు డబ్ల్యు1 గేట్‌లో లోపలకు చేరుకుని ఎస్1 గేట్‌లో వెలు పలకు వెళతారు.

-పడమరమాఢవీధిలో 72గ్యాలరీల్లో 59వేల మంది భక్తులను డబ్ల్యు 4,డబ్ల్యు 7గేట్ల ద్వారా లోపలకు అనుమతించివాహనసేవ వీక్షణం అనంతరం డబ్ల్యు1,డబ్ల్యు 4,డబ్ల్యు7గేట్లద్వారా వెలుపలకు వెళతారు.

-ఉత్తరమాఢవీధిలో 54 గ్యాలరీల్లోకి 61వేలమంది భక్తులను ఎన్ 1,ఎన్ 4, ఎన్ 8గేట్లద్వారా లోపలకుఅనుమతించి వాహనసేవ వీక్షణం అనంతరం ఎన్ 4,ఎన్ 9 గేట్లద్వారా వెలుపలకు వెళతారు.

**భారీగా పెరిగిన రద్దీ:** బ్రహ్మోత్సవాల్లో గరుడసేవజరగ నుండటంతో 24గంటలు ముందుగానే తిరు మలకు భారీగా భక్తులు చేరుకున్నారు. శనివారం, పెరటాసిమాసం వరసగా మరుసటిరోజు ఆదివారం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. సామాన్యభక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 12గంటలు నిరీక్షించాల్సిన అవసరం వస్తోంది. శుక్రవారం ఉదయం నుంచే వైకుంఠంలోకి ప్రవేశించే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగింది. కాలినడకన కూడా భక్తులు ఎక్కువగా వస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి సర్వదర్శనం కోసం భక్తులు బారులుతీరారు. వైకుంఠం-2లో 33కం పార్టుమెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు సర్వదర్శనానికి 12గంటలు సమయం పడుతోంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

## ముగ్గురు నేతలు

≫ కూడా గతంలో సోనియాకు లేఖరాసిన జి23 గ్రూపులో ఉన్న సీనియర్లే కావడం విశేషం. అలాగే ఖర్గే నామినేషన్‌కు మనీశ్‌తివారి, సీనియర్లు ఎకె అంటోని, గెహ్లాట్, అంబికాసోని, అజయ్‌మాకెన్, సల్మాన్‌కుర్షీద్ తదితరలుకూడా హాజరయ్యారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో తన్కుఉ మద్దతిచ్చిన అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతలకు ఖర్గే ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తనకు ఓటువేసి గెలిపిం చాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒక భారీ మార్పుకోసమే పార్టీకృషిచేస్తుందని పేర్కొన్నారు. కేరళ ఎంపి శశిథరూర్ రాజ్‌ఘాట్‌ను సందర్శించి నివాళి అర్పించిన తర్వాత తన నామినేషన్‌పత్రాలను అందచేసారు. కేరళనుంచే ఎన్నికైన ఎంపి ఎంకె రాఘవన్ ఒక్కరే థరూర్ నామినేషన్‌పత్రాలపై సంతకంచేసారు. పార్టీలో సంస్కరణలు అవసరం అని అభిలషించేవారు తనకు ఓటు వేస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ తటస్థవైఖరితోనే ఉంటామని ఇచ్చిన హామీమేరకే తాను పోటీచేసినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్ కూడా రేసునుంచి ఉపసంహరించుకున్నారు. ఖర్గేను ఆయన నివాసంలో కలిసి తన మద్దతును పలికారు. ఖర్గేకు వ్యతిరేకంగా పోటీచేసే ఆలోచన కూడా చేయలేనని ఆయన అన్నారు. తాను ఆయనకు ప్రతిపాదకునిగా కూడా ఉంటానని స్పష్టంచేసారు. కాంగ్రెస్ ఎంపి ధీపేందర్‌సింగ్ హూడా మాట్లాడుతూ మల్లికార్జున్ ఖర్గే నామినేషన్‌ను స్వాగతిస్తున్నామని ఆయన గెలుస్తారన్న నమ్మకం తమకున్నదన్నారు. పార్లమెంటులోప్రజల వాణిని వినిపించడంలో ఖర్గే దిట్ట అని పేర్కొన్నారు. ఆయన నామినేషన్‌పత్రాలపైప్రతిపాదకునిగా సంతకం చేసానన్నారు. జార్ఖండ్‌నుంచి వచ్చిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు త్రిపాఠి మాట్లాడుతూ తాను ఒక రైతు కుటుంబానికి చెందినవాడినని, భారత వాయుసేనలోను, రాష్ట్ర ప్రభుత్వంలోమ ంత్రిగాను, జార్ఖండ్ అసెంబ్లీలో డిప్యూటి నేతగా పనిచేసిన తానుసైతం ఎఐసిసి అధ్యక్షుడిగా నిలవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. ఆయనకూడా తన నామినేషన్ పత్రాలను దాఖలుచేసారు. అధ్యక్షపదవికి నామినేషన్ల తుదిగడువు మూడుగంటలతో ముగిసింది. 25ఏళ్ల తర్వాత గాంధీకుటుంబేతర నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షపదవికి పోటీచేస్తున్నారు. ఇకపై వచ్చేదికూడా గాంధీకుటుంబేతర నాయకుడు కావడం గమనార్హం.

**కర్ణాటక ఎన్నికల దృష్టితోనే ఖర్గే నామినేషన్**

నెహ్రూ గాంధీ కుటుంబానికి అత్యంత విధేయునిగా కొనసాగిన వృద్ధ కాంగ్రెస్ నాయకుడు రాజ్యసభ విపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గే పేరు తుదిగడువు సమీపిస్తున్న తరుణంలో వెల్లడి కావడం అందరూ ఆయన్నే బలపరచడం కూడా కాంగ్రెస్ హైడ్రామాలోభాగమే. బిజెపియేతర పార్టీలన్నీ ఏకం కావాలని నినదిస్తూ పార్లమెంటులో విపక్షాల ఐక్యతకోసం వివేష కృషిచేసిన నాయకుడిగా ఖర్గేకు పేరుంది. స్వచ్ఛమైన ప్రతిష్టకలిగిన ఖర్గేను శతాధిక వర్ష పార్టీకి అధిపతిని చేయాలనిభావించడంలో ఎలాంటి లోపం లేదని కూడా కాంగ్రెస్‌నేతలే పేర్కొంటున్నారు. అంతేకాకుండా మరో ఎనిమిదినెలల్లో ఎన్నికలకు వె ళుతున్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ కేడర్‌కు మంచి బూస్ట్ ఇస్తుందని చెపుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖర్గే ఎన్నికయితే కాంగ్రెస్‌పార్టీకి జాతీయ అధ్యక్షుడుగా కర్ణాటకనుంచి ఎన్నికైన రెండోనాయకుడుగా గుర్తింపు తెచ్చుకుంటారు. అంతకుముందు లింగాయత్ వర్గానికి చెందిన నాయకుడు ఎస్ నిజలింగప్ప 1968:69 ప్రాంతంలో పార్టీ అధ్యక్షుడుగా పనిచేసారు. అలాగేప్రస్తుతం ఖర్గే ఎన్నికైన పక్షంలో కర్ణాటకనుంచి ఇద్దరునేతలు ఎఐసిసిలో ప్రాతినిధ్యం వహించినట్లవుతుంది. బివి శ్రీనివాస్ ప్రస్తుతం పార్టీ యువజన కాంగ్రెస్‌కు అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు. 1942 జులై 21వ తేదీ జన్మించిన ఖర్గే న్యాయవిద్యలో పట్టాపొందారు. కర్ణాటక అసెంబ్లీకి 1972నుంచి 2008వరకూ తొమ్మిదిపర్యాయాలు ఎన్నికయ్యారు. రెండుపర్యాయాలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2009, 2014లో ఆయన కాలాబురాగి నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎగువసభకు ఎలాంటి పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఆరు విభిన్న ప్రభుత్వాల్లో ఆయన మంత్రిగాపనిచేసారు. మన్మోహన్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా కొనసాగారు. కర్ణాటకలో కూడా ఆయన ఆరుజిల్లాలకు ప్రత్యేక హోదాకోసం విశేష కృషిచేసారు. రాజ్యాంగంలోని 371జె అధికరణం కింద కల్యాణ కర్నాటక ప్రాంతంకోసం ఆయన పనిచేసారు.1999: 2004 మధ్య ఆయన ముఖ్యమంత్రి రేసులో కూడా ఉన్నారు. అయితే ఆయన ఆపదవిని తిరస్కరించారు. ఎస్ఎంకృష్ణ ప్రభుత్వంలో హోంమంత్రిగాపనిచేసారు. కర్ణాటక పిసిసికి అధ్యక్షుడుగాకూడా 2005 నుంచి 2008వరకూ పనిచేసారు. అప్పటి సంకీర్ణజెడిఎస్, బిజెపిల కూటమితో పోటీచేసి అత్యధిక స్థానాలు గెలుపొందింది. 1994, 2008ల్లో రెండుపర్యాయాలు కర్ణాటక అసెంబ్లీ విపక్షనేతగా కూడా కొనసాగారు. కాంగ్రెస్ లోక్‌సభలో కూడా విపక్షనేతగాపనిచేసారు. ఆయన కుమారుడు ప్రియాంక్ ఖర్గే గత కాంగ్రెస్‌ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేసారు.

## వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాల వెబ్‌సైట్ ప్రారంభం

### నేటి నుంచి పథకాలు అమలు

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** పిల్లల చదువును ప్రోత్సహించడంతో పాటుగా, బాల్య వివాహాలను నివారించడం,పాఠశాలల్లో చేరిక శాతాన్ని పెంచడం,చదువు మధ్యలో ఆపే వారికి సంఖ్యను నియంత్రించడం లక్ష్యంగా ఏపీ ప్రభుత్వంవైఎస్సా ఆర్ కల్యాణమస్తు, వైఎస్సా ర్ షాదీతోఫాల పథకాలను అందుబాటులోకి తెచ్చిం ది.అక్టోబరు1 నుంచి ఈ పథకాలు అమలులోకి రానున్నాయి.వీటికి సంబంధించిన వెబ్‌సైట్‌ను ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. వైఎస్సా ఆర్ కల్యాణమస్తు, వైఎస్సా ర్ షాదీ తోఫాల పథకాలకు దరఖాస్తు చేసుకునే వధువువరులిద్దరు కచ్చితంగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించాలి. చదువును ప్రోత్సహించే దిశలో ఈ నిబంధనను తప్పనిస రిగా అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిం చింది. వివాహ తేదీ నాటికి వరుడు వయస్సు 21ఏళ్ళు, వధువు వయస్సు 18 ఏళ్ళుగా ఉండా లనే నిబంధన కచ్చితం చేసింది. ప్రభు త్వం కల్యాణమస్తు కార్యక్రమం కింద ఎస్సీలకు రూ.లక్ష, ఎస్సీల కులాంతర వివాహాలకు రూ.1.20లక్షలు,ఎస్టీలకు కల్యాణమస్తు కింద రూ.లక్ష,ఎస్టీలు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు,బీసీలకు కల్యాణమస్తు కింద రూ.50 వేలు,బీసీలు కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు, షాదీతోపా కింద ముస్లిం మైనార్టీలకు రూ. లక్ష, దివ్యాంగులకు కల్యాణమస్తు కింద రూ.1,50లక్షలు, భవన నిర్మాణ కార్మికుల వివాహాలకు రూ.40 వేలు కల్యాణమస్తు కింద అందజేస్తారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నాగరాజు, నరసింహారెడ్డి

### ప్రకటించిన పిడిఎఫ్ పక్షనేత లక్ష్మణరావు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో:** రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు డాక్టర్ పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను పిడిఎఫ్ అభ్య ర్థులుగా పిడిఎఫ్ (ప్రొగ్రసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్) పక్ష ఉప నాయకులు కెఎస్.లక్ష్మణరావు ప్రకటించారు. అనంతపురం నగరంలోని కనకదాసు కళ్యాణ మండపంలో అభ్యర్థుల పరిచయ కార్యక్రమం జరి గింది. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అభ్యుదయ, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ, సామాజిక తరగతులకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా కెఎస్.లక్ష్మణరావుపై ఇద్దరి పేర్లను ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2007లో ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లో శాసనమండలి ఏర్పాటైన తరువాత ప్రజాస్వామి క గొంతుకలుండాలన్న ఉద్దేశ్యంతో పిడిఎఫ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని 3వ తరుపున ప్రజా సమస్య లను మండలిలో వినిపించడం జరుగుతోందన్నారు. ఇప్పు దున్న రాజకీయ పరిస్థితుల్లో ఈ ఇద్దరు అభ్యర్థులను గెలి పించుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. శాసనసభలో ఇప్పుడు వ్యక్తిగత దూషణలు తప్ప ప్రజా సమస్యలను అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులుచర్చించే పరిస్థి తుల్లేకుండా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. పిడి ఎఫ్‌ఎమ్మెల్సీలు ఒక్కటే ప్రజా సమస్యలను మండలిలో గట్టిగా వినిపించడం జరుగుతోందన్నారు. అందుకే రాయలసీమ పశ్చిమ నియో జకవర్గానికి నాగరాజు, కత్తి నరసింహ్మా రెడ్డిలను గెలిపించా లని కోరారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. గఫూర్ మాట్లాడుతూ సిఐటియు తరుపున ఇద్దరు అభ్య ర్థులకు మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. వారి విజ యానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని పేర్కొన్నారు. అధి కార, ధన, బలంతో గెలిచేందుకు కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. పిడిఎఫ్ అభ్యర్థులకున్నది ప్రజా బలమన్నారు. కావున వీరి విజయానికి సమిష్టిగా పనిచేయా ల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ మార్గదర్శ కాలకు అనుగుణంగా నడుచుకుంటూ డాక్టర్ పోతుల నాగ రాజు ప్రజాసమస్యల పరిష్కారానికి అహర్నిశలు పని చేస్తున్న సీనియర్ పిడిఎఫ్ నాయకుల మార్గదర్శకాలకు అనుగుణంగా తాను నడుచుకోవడం జరుగుతుందని పోతుల నాగరాజు పేర్కొన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలు అనేకమున్నాయన్నారు. వీటి పరిష్కారం కోరుతూ పోరా టాలు నిర్వహించేవారి పట్ల ప్రభుత్వం నిర్బంధం విధి స్తోందన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్టు ఉద్యో గులను రెగ్యులర్‌చేయాలని, ప్రభుత్వశాఖల్లో అనేక ఉద్యో గాలు ఖాళీగానున్నాయని తెలిపారు. వీటిని మూడు న్నరేళ్లుగాభర్తీచేయలేదన్నారు.వెనుకబడిన ప్రాంతాల సమస్యలను పట్టించుకోవడం లేదనిచెప్పారు. తమ అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతున్న ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక ప్రజా సంఘాలన్నింటికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర సహా అధ్య క్షులు సురేష్, కార్యదర్శి లక్ష్మణరాజు, కార్యదర్శి లింగన్న, ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న,జిల్లా నాయ కులు సూర్యుడు, సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్; సిఐటియు నాయకులు వి.రాంభూపాల్, డా.వీరభద్రయ్య, డా.సురేష్, ఎఐటియు నాయకులు సి.జాఫర్, ఉద్యోగుల సంఘాల నాయకులు నాగ భూషణ తదితరులు పాల్గొన్నారు.

# పాన్ ఇండియన్ చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్న క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైగర్ నాగేశ్వరరావు. రాజీ లేని భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పిస్తున్నారు. టైగర్ నాగేశ్వరరావు 1970 స్టువర్ట్‌పురం నేపథ్యంలో పేరు మోసిన దొంగ బయోపిక్‌గా రూపొందుతోంది. ఈ చిత్రంలో రేణు దేశాయ్ పాత్రను పరిచయం చేస్తూ మేకర్స్ ఈ రోజు ఒక చిన్న విడియో గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఈ చిత్రంలో రేణు దేశాయ్ హేమవతి లవణం అనే చాలా ముఖ్యమైన, పవర్ ఫుల్ పాత్రను పోషిస్తోంది. ఇది నిజ జీవిత పాత్ర. హేమలత లవణం భారతీయ సామాజిక కార్యకర్త, రచయిత, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకం గా పోరాడారు. విడియోలో రేణు దేశాయ్ తెల్లచీరలో కనిపించే మరో ఇద్దరు మహిళా కార్యకర్తలతో కలిసి రోడ్డుపై నడుస్తూ పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చారు. జివి ప్రకాష్ కుమార్ బిజిఎమ్ పాత్రను మరింత ఎలివేట్ చేసింది.

ఈ సినిమాలో రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరో యిన్లుగా నటిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం రూపొందిస్తున్నారు. ఆర్ మదీ ఐఎస్‌సి సినిమా టోగ్రాఫర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అం దిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ విస్సా మాటలు అందిస్తున్నారు. తారాగణం: రవితేజ, నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్, రేణు దేశాయ్ తదితరులు. రచన, దర్శకత్వం: వంశీ, నిర్మాత: అభిషేక్ అగర్వాల్, బ్యానర్: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్. సమర్పణ: తేజ్ నారాయణ్ అగర్వాల్. సహ నిర్మాత: మయాంక్ సింఘానియా, డైలాగ్స్: శ్రీకాంత్ విస్సా, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డిఒపి: ఆర్ మదీ, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా.



# 'సింబా' థీమ్ సాంగ్ రిలీజ్!





సింబా ది ఫారెస్ట్ మ్యాన్ సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచి అందరి దృష్టిని ఆకర్షిస్తూ వస్తోంది. విలక్షణ నటుడు జగపతి బాబు, అనసూయ, వశిష్ట ఎన్.సింహా, కబీర్ దుహాన్ సింగ్, బిగ్ బాస్ ఫేమ్ దివి తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. అటవీ నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కథను అందించారు.

ఇటీవల విడుదలైన సింబా ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా నుంచి థీమ్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సాంగే సినిమాకు హార్ట్ ఆఫ్ ది సాంగ్. పవర్‌ఫుల్ బీట్, భీకరమైన సన్నివేశాలను వెంటనే సాంగ్ చార్ట్ బస్టర్ అయింది. జగపతి బాబు అడవులు, పర్యావరణాన్ని రక్షించే రక్షకుడిగా కనిపించారు. సినిమాలోని ఇతర నటీనటులు, వారి క్యారెక్టర్స్‌ను కూడా పరిచయం చేశారు. యదు కృష్ణన్ ఈ సాంగ్‌ను ఆలపించారు.

పాటలో లిరిక్స్ చాలా ఇంపాక్ట్‌ను కలిగించేలా పవర్‌ఫుల్‌గా ఉన్నాయి. ఈ పాటలో తందనాన అహి తందనానాపురే తందనాన భల తందనాన' అనే లైన్‌ను అన్నమయ్య కీర్తన నుంచి తీసుకున్నారు. కృష్ణ సౌరభ్ ఎక్స్‌ట్రార్డినరీ సంగీతాన్ని అందించారు.

ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కే సింబా ది ఫారెస్ట్ మ్యాన్ సినిమా కోసం సంపత్ నంది, అతని టీమ్ వర్క్ చేస్తున్నారు. మురళీ మనోహర్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కృష్ణ ప్రసాద్ ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ సౌరభ్ సంగీతాన్ని అందిస్తోన్న ఈ చిత్రాన్ని రాజేంద్ర రెడ్డి.డి, సంపత్ నంది నిర్మిస్తున్నారు.

# అల్లు శిరీష్, అను ఇమ్మాన్యూల్ జంటగా 'ఉర్వశివో రాక్షసివో' టీజర్ విడుదల

భలేభలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాల, ప్రతి రోజు పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ లాంటి ఎన్నో సూపర్ హిట్ సినిమాలను నిర్మించిన జిఎ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం ఉర్వశివో రాక్షసివో.

కొత్త జంట, శ్రీరస్తు శుభమస్తు, ఒక్క క్షణం, ఎబిసిడి లాంటి చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకుని జనాదరణ పొందుతున్న అల్లు శిరీష్ తాజా చిత్రం ఉర్వశివో రాక్షసివో ఈ చిత్రానికి విజేత సినిమా దర్శకుడు రాకేష్ శశి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో శిరీష్ సరసన అను ఇమ్మాన్యూల్ హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఉర్వశివో రాక్షసివో చిత్ర టీజర్‌ను రిలీజ్ చేసింది మూవీటీం. రిలీజ్ చేసిన టీజర్ చూస్తుంటే అల్లు శిరీష్, అను ఇమ్మాన్యూల్ మధ్య కెమిస్ట్రీ పర్ఫెక్ట్‌గా సెట్ అయింది అని చెప్పొచ్చు. టీజర్ మొత్తం ఆకట్టుకునేలా ఉంది. టీజర్ చూస్తుంటే ఈ సినిమా యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్ అని అర్థమవుతుంది. టీజర్‌లోని కొన్ని డైలాగ్స్, అలాగే కొన్ని సీన్స్ యూత్‌కి బాగా కనెక్ట్ అవుతాయని చెప్పొచ్చు. అంతర్లీనంగా ప్రేమకి, స్నేహానికి ఉన్న తేడాను దర్శకుడు ఆవిష్కరించినట్లు అర్థమవుతుంది. స్మాల్‌గ్యాప్ తర్వాత శిరీష్ నుంచి ఈ చిత్రం రావడంతో మంచి అంచనాలు నెలకొన్నాయి. రిలీజైన పోస్టర్స, టీజర్ చూస్తుంటే కచ్చితంగా అంచనాలను అందుకుంటుంది అనే నమ్మకం కలుగుతుంది.

ఈ చిత్రాన్ని జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ సినిమాకి అచ్చు రాజమణి సంగీతం సమకూర్చారు. ఈ సినిమాను నవంబర్ 4న విడుదల చేయనున్నారు. హీరో: అల్లు శిరీష్, హీరోయిన్: అను ఇమాన్యుయేల్, దర్శకుడు: రాకేష్ శశి, సంగీత దర్శకుడు: అచ్చు రాజమణి, నిర్మాత: ధీరజ్ మొగిలినేని, బ్యానర్ పేరు: జిఎ2 పిక్చర్స్, సమర్పకులు: అల్లు అరవింద్, సహ నిర్మాత విజయ్ ఎం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబు, డిఒపి: తన్వీర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, పిఆర్ఒ: ఏలూరు శ్రీను, మేఘశ్యామ్.

# లోకమెరుగని కథ టీజర్ విడుదల



తండ్రీ, కొడుకుల మధ్య జరిగే రైవల్రీ కథే లోకమెరుగని కథ. శ్రీమతి సుజాత సమర్పణలో క్రియేటివ్ డైరెక్టర్స క్లబ్ ప్రొడక్షన్స్ పతాకంపై సురేంద్ర కుమార్, హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు పూజిత హీరోయిన్. రవికాంత్ జమి నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో గ్రాండ్‌గా చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సురేంద్ర కుమార్ మాట్లాడుతూ నిర్మాత రవికాంత్ జమి గారికి నేను చెప్పిన కథ నచ్చడంతో మేము కొత్త వారిమైనా మమ్మల్ని నమ్మి సినిమా చేయడానికి ముందుకు వచ్చారు. వారికి హృదయ పూర్వక ధన్యవాదములు. ఈ సినిమా విషయానికి వస్తే ఇది ఒక విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో జరిగే లవ్ అండ్ మెసేజ్ ఓరియెంటెడ్ స్టోరీ. పాతకాలపు ఆచారాలతో ఉన్న తండ్రి, ప్రస్తుతం ట్రెండ్‌కు తగ్గట్టు నడుచుకునే కొడుకుల మధ్య వినూత్న స్క్రీన్ ప్లేతో జరిగే రైవల్రీ కథే లోకమెరుగని కథ. ఈస్ట్ గోదావరి ప్రాంతాల్లో షూట్ చేసుకున్న ఈ సినిమాకు పాటలు చాలా బాగా వచ్చాయన్నారు.

ఈ పాటలను కాల భైవర, సత్య యామిని, వంటి ప్రముఖ సింగర్స్ పాడడం జరిగింది. ఈ పాటలు సరిగమ తెలుగు ద్వారా రిలీజ్ అవుతాయి. ఈ సినిమాకు పని చేసిన వారందరూ కొత్త వారైనా మంచి టాలెంట్ ఉంది. నటీనటులు, టెక్నిషియన్స్ అందరూ ఫుల్ సపోర్ట్ చేయడంతో సినిమా బాగా వచ్చింది. మంచి లవ్, మెసేజ్ ఓరియెంటెడ్‌తో వస్తున్న లోకమెరుగని కథ సినిమాను అందరూబ్లేస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ శ్రీకాంత్ కొప్పుల మాట్లాడుతూ ఇంతకు ముందు నేను చేసిన షార్ట్‌ఫిల్మ్స్ చూసి నన్ను ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా సెలెక్ట్ చేయడం జరిగింది. ఇందులోని పాటలు బాగా వచ్చాయి. అందరినీ ఈ సినిమాలోని పాటలు అలరిస్తాయి. ఇలాంటి మంచి సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు.

నటుడు విజయ్ విశ్వనాథన్ మాట్లాడుతూ తమిళంలో కొన్ని సినిమాలు చేశాను. మంచి కంటెంట్ ఉన్న తెలుగు సినిమాలో నటిస్తుందన్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.

హీరోయిన్ పూజిత మాట్లాడుతూ, ఇది నా మొదటి చిత్రం. మా టీం అందరూ చాలా హార్డ్‌వర్క్ చేశాం. ఇలాంటి మంచి సినిమాలో నటించే అవకాశంఇచ్చిన దర్శకనిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు.

కెమెరామెన్ శ్రీ ప్రసాద్ తుమ్మల మాట్లాడుతూ దర్శక, నిర్మాతలు మా దగ్గర నుంచి మంచి అవుట్‌పుట్ రాబట్టుకున్నారు. శ్రీకాంత్ గారు మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా కొరకు మా అసిస్టెంట్ డైరెక్టర్ బాగా సపోర్ట్ చేశారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ చిత్రం అందరికీ కచ్చితంగా నచ్చుతుంది అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర యూనిట్ సభ్యులు అందరూ ఇలాంటి మంచి సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు. నటీ నటులు సురేంద్ర కుమార్, పూజిత, విజయ్ విశ్వనాథ్ తదితరులు. సమర్పణ: శ్రీమతి సుజాత, బ్యానర్: క్రియేటివ్ డైరెక్టర్స్ క్లబ్ ప్రొడక్షన్స్, నిర్మాత: రవి కాంత్ జమి, దర్శకత్వం: సురేంద్ర కుమార్, కెమెరామెన్: శ్రీ ప్రసాద్ తుమ్మల, మ్యూజిక్: శ్రీకాంత్ కొప్పుల. ఎడిటర్: మ్యూడి. కో డైరెక్టర్: సాయి కుమార్ ముత్యాల, మాటలు: ఎస్ఎన్ఆర్, తరిణిక, అసిస్టెంట్ డైరెక్టర్స్: సాయికుమార్ సైదు, హరి కిరణ్, శ్రీనివాస్ బాలె, ఆర్ట్: జమీర్, పిఆర్ఓ: పవన్ పాల్.

# ఆదరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: దర్శకురాలు వి.వి.రుషిక



సెప్టెంబరు 23వ తేదీ రిలీజ్ అయిన సినిమాలలో ప్రేక్షకాదరణ పొంది పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న సినిమా పద్మజా ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌లో రూపొందించిన "ఇక్రు". రామ్ అగ్ని వేత్ హీరోగా, రాజీవ్ కనకాల, చిత్రం శ్రీను, కాలకేయ ప్రభాకర్, చమ్మక్ చంద్ర, అదిరే అభి ముఖ్యపాత్రలు పోషించిన ఈ సినిమా సక్సెస్ మీట్ సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. హీరో రామ్ అగితనేత్ మాట్లాడుతూ సినిమా రిలీజ్ రోజు ఏం అవు తుందోనని చాలా భయపడ్డాను. మీ అందరి దయవల్ల సక్సెస్ అయింది. మీకు, నాకీ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు పాదాభి వందనాలు అన్నారు. దర్శకురాలు వివి రుషిక మాట్లాడుతూ దర్శకురాలిగా నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. చాలా మంది ఫోన్ చేసి చాలా బాగా తీశావని ప్రశంసి స్తున్నారు. నాలో విశ్వాసం పెరిగింది. నాకీ అవకాశం కల్పించిన నిర్మాత హనుమంతరావు నాయుడు గారికి రుణపడి ఉంటానని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ ఈ రెస్పాన్స్ నాలో ధైర్యం నింపింది. ఈ ధైర్యంతోనే త్వరలో ఇదే డైరెక్టర్‌తో రెండు ప్రాజెక్ట్స్ స్టార్ట్ చేస్తున్నానని సిసిమా చూసి ఆదరించిన ప్రేక్షక దేవుళ్లకు వందనాలు అన్నారు.

# ఆదిపురుష్ నుంచి ప్రభాస్ పోస్టర్ రిలీజ్, అక్టోబర్ 2న అయోధ్యలో గ్రాండ్‌గా టీజర్ రిలీజ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం ఆదిపురుష్. రామాయణ ఇతిహాస నేపథ్యంలో దర్శకుడు ఓం రౌత్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. కృతిసనన్ నాయికగా నటిస్తోంది. సూన్ అలీఖాన్, సన్నీసింగ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక విలువలతో భారీ బడ్జెట్‌తో టీ సిరీస్, రెట్రో ఫైల్స్ సంస్థలు ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. చిత్ర నిర్మాణంలో యూవీ క్రియేషన్స్ నుంచి వంశీ, ప్రమోద్ భాగస్వాములుగా వ్యవహరిస్తున్నారు. మోస్ట్ అవేటింగ్ మూవీగా దేశ వ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఇవాళ ఈ మూవీ నుంచి ప్రభాస్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. బాణాన్ని ఆకాశం వైపు ఎక్కువ పెట్టినట్లు ఉందీ పోస్టర్. సినిమా క్యాప్షన్‌లో రాసినట్లు చెడపై మంచి విజయాన్ని సాధించేందుకు శ్రీరాముడి పాత్రలో ప్రభాస్ ఎలాంటి ధర్మ పోరాటం చేశారనేది సినిమాలో అద్భుతంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

ఈ పోస్టర్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు ఓం రావత్ స్పందిస్తూ "ఈ మ్యూజికల్ జర్నీలో భాగమయ్యేందుకు అక్టోబర్ 2న సాయంత్రం 7.11 నిమిషాలకు అయోధ్యకు వచ్చేయండి" అని ఆహ్వానించారు. అక్టోబర్ 2న శ్రీరాముడు జన్మించిన అయోధ్యలో ఆదిపురుష్ టీజర్ విడుదల వేడుక జరగనుంది. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభాస్, కృతిసనన్, దర్శకుడు ఓం రావత్‌తో పాటు ఇతర చిత్ర బృందం పాల్గొననున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి పర్వదినం సందర్భంగా జనవరి 12న 'ఆదిపురుష్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఐమాక్స్ ఫార్మట్‌తో పాటు త్రీడీలో ఈ సినిమా తెరపైకి రానుంది.

# 'జిన్నా' అక్టోబర్ 21న విడుదల



డైనమిక్ హీరో మంచు విష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'జిన్నా'. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి ఈశాన్ సూర్య హెల్మ్ దర్శకుడు. పాయల్ రాజ్‌పుత్, సన్నీలియోన్‌లు హీరోయిన్స్‌గా నటించారు. జి.నాగేశ్వర్ రెడ్డి మూల కథ. కోన వెంకట్ స్క్రిప్ట్ అందించడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుంది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ "నేను మోహన్‌బాబుగారి సంస్థలో సినిమా చేస్తానని అనుకోలేదు. నాకు అవకాశం ఇచ్చిన మోహన్‌బాబు గారికి, విష్ణు గారికి నా ధన్యవాదాలు. ఈ చిత్రం మీ అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. పెద్ద హిట్ అవుతుంది" అని తెలిపారు. దర్శకుడు జి.నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ "జిన్నా చిత్రం దీపావళి పండుగ కానుకగా అక్టోబర్ 21న విడుదల అవుతుంది. విష్ణు గారి కెరీర్‌లో ఎంటర్టైన్‌మెంట్ చిత్రాలన్నీ బ్లాక్ బస్టర్‌లే. ఈ చిత్రం కూడా బ్లాక్ బస్టర్ అవుతుంది. దర్శకుడు సూర్య చాలా బాగాచేశాడు. ఇంత పెద్ద కాస్టింగ్‌తో సినిమా చేయడం చాలా కష్టం. కానీ ఫస్ట్ కాపీ చూసాక బ్లాక్ బస్టర్ సినిమా రెడీ అయిందని అనుకున్నాను. నేను ఈ సినిమా దర్శకత్వం చేయడం లేదు అని బాధపడను. మోహన్‌బాబు గారి బలమే మహిళా ప్రేక్షకులు, మాస్ ప్రేక్షకులు. కొత్త సన్నీలియోన్‌ని చూస్తారు. విష్ణు పెర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంటుంది. ఫైట్స్ అద్భుతంగా ఉంటాయి. ఈ చిత్రం కచ్చితంగా హిట్ అవుతుంది" అని తెలిపారు. మంచు విష్ణు మాట్లాడుతూ "మా జిన్నా చిత్రం అక్టోబర్ 21న విడుదల అవుతుంది. చాలా కష్టపడి చిత్రాన్ని నిర్మించాం. జి.నాగేశ్వరరెడ్డి గారి మొల్ల కథ అందించారు. కోన వెంకట్ కథ అందించారు. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ అక్టోబర్ 5న విడుదల అవుతుంది. మా అందరికీ ఇది ఒక అద్భుతమైన జర్నీ, సినిమా చాలా బాగా వచ్చింది. మంచి హిట్ అవుతుంది" అని తెలిపారు. నటీనటులు: విష్ణుమంచు, సన్నీలియోన్, పాయల్, రాజ్‌పుత్ తదితరులు; సాంకేతిక నిపుణులు, నిర్మాతలు: అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ; దర్శకత్వం: ఈషన్ సూర్య హెల్మ్; సినిమాటోగ్రఫీ: ఛోటా కె.నాయుడు; కథ, స్క్రీన్‌ప్లే: కోన వెంకట్; మ్యూజిక్: అనూప్ రూబెన్స్

# సత్యదేవ్ 26, డాలీ ధనంజయ 26, ఈశ్వర్ కార్తీక్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ప్రొడక్షన్ నం.1 షూటింగ్ ప్రారంభం

వెర్సటైల్ హీరో సత్యదేవ్ 26వ చిత్రానికి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. మల్టీ స్టారర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్పతో తెలుగులో గుర్తింపు తెచ్చుకున్న కన్నడ స్టార్ డాలీ ధనంజయ మరో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ చిత్రం ధనంజయకు కూడా 26వ చిత్రమే. ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ప్రొడక్షన్ నంబర్1గా నిర్మాతలు బాలసుందరం, దినేష్ సుందరం క్రైమ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

గ్రాండ్‌గా పూజా కార్యాక్రమాలు జరుపుకున్న ఈ చిత్రం షూటింగ్ నిన్న ప్రారంభమైంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో సత్యదేవ్, ధనంజయ, నిర్మాతలు కనిపించారు. పోస్టర్‌పై కరెన్సీ నోట్లు కూడా కనిపించడం ఆసక్తికరంగా వుంది. మణికంఠన్ కృష్ణమాచారి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చరణ్‌రాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. మీరాఖ్ డైలాగ్స్ అందిస్తున్న ఈ చిత్రానికి అనిల్ క్రిష్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర ప్రముఖ నటీనటులను మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు. తారాగణం: సత్యదేవ్, డాలీ ధనంజయ; సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఈశ్వర కార్తిక్; అడిషనల్ స్క్రీన్‌ప్లే: యువ; నిర్మాతలు: బాల సుందరం, దినేష్ సుందరం; బ్యానర్: ఓల్డ్ టౌన్ పిక్చర్స్; డీవోపీ: మణికంఠన్ కృష్ణమాచారి; సంగీతం: చరణ్ రాజ్; ఎడిటర్: అనిల్ క్రిష్; డైలాగ్స్: మీరాఖ్; స్టంట్స్:సుబ్బు; కాస్ట్యూమ్ డిజైనర్:అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు; పీఆర్వో: వంశీ-శేఖర్.



# ప్రభాస్ ఫ్యామిలీని ఆత్మీయంగా స్వాగతించిన మొగల్తూరు స్థానికులు, అభిమానులు

ఇటీవల స్వర్గస్తులైన రెబల్‌స్టార్ కృష్ణంరాజు స్మారక కార్యక్రమం ఇవాళ కృష్ణంరాజు స్వస్థలమైన మొగల్తూరులో ఘనంగా జరిగింది. ప్రభాస్, కృష్ణంరాజు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మొగల్తూరు వెళ్లారు. దాదాపు పదేళ్ళ తర్వాత ప్రభాస్ ఈ ప్రాంతానికి వచ్చారు. ఇన్నేళ్ల తర్వాత ప్రభాస్, ఆయన కుటుంబ సభ్యులు ఊరికి రావడంతో స్థానిక ప్రజలు ఆత్మీయంగా వారికి స్వాగతం చెప్పారు. తాము ఎంతగానో అభిమానించే కృష్ణంరాజు భౌతికంగా దైరమవడం అక్కడి వారిలో ఉద్వేగాన్ని నింపింది. స్మారక కార్యక్రమానికి భారీ ఎత్తున స్థానిక ప్రజలు, అభిమానులు తరలివాచ్చరు. వచ్చిన వారిని పలకరించి, అభివాదాలు తెలిపారు ప్రభాస్. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. వచ్చిన ప్రతి ఒక్కరూ సంతృప్తిగా తినేందుకు భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రభాస్ ప్రతి ఒక్కరినీ లంచ్ తిని వెళ్లమని కోరారు. ఈ కార్యక్రమం ఆసాంతం ఉద్వేగపూరితంగా సాగింది.



ఏడేళ్ల వయసులో స్కూల్ మాక్ జనరల్ ఎలక్షన్స్‌లో యుకె తొలి మహిళా ప్రధాని మార్గరెట్ థాచర్ పాత్ర పోషించారామె. పెద్దయ్యాక తానూ ఆమెలా ముందుండి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఆ ఆశ, ఆశయం నెరవేరడానిక సుమారు నాలుగు దశాబ్దాలు పట్టిందని చెప్పాలి. ఆనాడు ఆ ఉత్తుత్తి ఎన్నికల్లో తనకు ఏ ఒక్కరూ మద్దతు పలక్కపోయినా..

ఈనాడు అసలు సిసలైన పోటీలో పార్టీ మద్దతును కూడగట్టుకున్నారు. తాజాగా బ్రిటన్ ప్రధానిగా తిరుగులేని విజయం సాధించారు. నాటి ఆ అమ్మాయే.. నేటి బ్రిటన్ కొత్త ప్రధాని లిజ్ ట్రస్. కన్జర్వేటివ్ పార్టీకి చెందిన 47 ఏళ్ల లిజ్ తాజాగా బ్రిటన్ ప్రధానిగా ఎంపికై చరిత్ర సృష్టించారు. మార్గనెట్ థాచర్, థెరిసా మే తర్వాత.. ఈ పదవిని అలంకరించనున్న మూడో మహిళగా నిలిచారామె. ఈ నేపథ్యంలో ట్రస్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

# దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని..

**అప్పుడు 'సున్నా' ఓట్లు!** లిజ్ ట్రస్ అసలు పేరు.. మేరీ ఎలిజబెత్ ట్రస్. 1975లో ఆక్స్‌ఫర్డ్‌లో జన్మించిన ఆమె తల్లిదండ్రులిద్దరూ ఉన్న విద్యావంతులే! తండ్రి గణిత ప్రొఫెసర్ కాగా, తల్లి నర్సు, చిన్న వయసులో లిజ్‌ను తన తల్లి అణు నారాయుధీకరణ కోసం జరిగిన ఉద్యమాలు, ర్యాలీలకు తీసుకెళ్లేది. ఈ క్రమంలోనే ఆమెకు రాజకీయాలపై మక్కువ పెరిగింది. ఏడేళ్ల వయసులో తాను చదువుకునే స్కూల్లో మాక్ జనరల్ ఎన్నికలు జరిగాయి. అందులో యుకె తొలి మహిళా ప్రధాని మార్గరెట్ థాచర్ పాత్ర పోషించింది ట్రస్. అయినా తన ప్రసంగంతో ఆకట్టుకోలేకపోయిందామె. 'దీన్నే మహదవకాశంగా భావించి.. భావోద్వేగపూరిత ప్రసంగం చేశాను. కానీ ఆఖరికి నాకు ఒక్క ఓటు కూడా దక్కలేదు. కనీసం నాకు నేనే ఓటు వేసుకోలేకపోయా..' అంటూ చానాళ్ల తర్వాత ఆనాటి సంఘటనను గుర్తుచేసుకున్నారామె. ఇక కుటుంబంతో కలిసి ఎంతో సరదాగా సమయం గడిపే ట్రస్.. వాళ్లతో కలిసి ఆడే ఆటల్లో ఓడిపోవడానికి అస్సలు ఇష్టపడేవారు కాదట! రౌండే పాఠశాలలో స్కూలింగ్ పూర్తిచేసిన ఆమె. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనమిక్స్.. సబ్జెక్టుల్లో డిగ్రీ పట్టా అందుకున్నారు.

**ఓడినా.. అలుపు లేకుండా !....** విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా ఉండే ట్రస్.. తొలుత లిబరల్ డెమోక్రాట్స్‌కు తన మద్దతు పలికారు. ఇక ఆక్స్‌ఫర్డ్‌లో చేరాక కన్జర్వేటివ్ పార్టీకి మారారు. చదువు పూర్తయ్యాక 'షెల్' అనే సంస్థలో అకౌంటెంట్‌గా తన కెరీర్ ప్రారంభించిన ఆమె.. అందులోనే తన సహ ఉద్యోగి హ్యూ ఓ లియారీని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు కూతుళ్లున్నారు. 2001, 2005 ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయినా నిరాశ చెందలేదు ట్రస్. 'ఓటమే గెలుపుకి నాంది' అన్నట్లుగా.. ఆగ్నేయ లండన్‌లోని గ్రీన్‌విచ్ నుంచి కౌన్సిలర్‌గా విజయం సాధించారు. ఇక అప్పట్నుంచి వెనుదిరిగి చూసే అవకాశం రాలేదామెకు. 2012లో విద్యాశాఖ మంత్రిగా ఎన్నికయ్యారు. 2014లో అప్పటి ప్రధాని కేమరూన్ ట్రస్‌ను తన కేబినెట్‌లోకి తీసుకొని.. పర్యావరణ శాఖ సెక్రటరీగా నియమించారు. 2016లో థెరిసా మే ప్రభుత్వంలో 'న్యాయ శాఖ రాష్ట్ర కార్యదర్శి'గా బాధ్యతలు చేపట్టారు. 2019లో బోరిస్ జాన్సన్ ప్రభుత్వంలోనూ.. 'ఇంటర్నేషనల్ ట్రేడ్ సెక్రటరీ'గా 'విదేశాంగ శాఖ సెక్రటరీ'గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో బ్రిటన్ చరిత్రలో అత్యంత కీలకమైన బ్రెగ్జిట్ ఒప్పందాన్ని ముందు వ్యతిరేకించినా.. ఆమోదం పొందాక మనసు మార్చుకున్నారు ట్రస్.

**ఆహార్యంలో ఆమెను తలపించేలా..** ఏడేళ్ల వయసులో మార్గరెట్ థాచర్ పాత్ర పోషించిన తాను నిజంగానే థాచర్ అభిమానిని అంటారామె. తలకట్టు దగ్గర్నుంచి డ్రెస్సింగ్ దాకా.. ఇలా చాలా అంశాల్లో ఈ మాజీ ప్రధానిని తలపిస్తుంటారు ట్రస్. తాజాగా జరిగిన ఎన్నికల్లోనూ ఈ ఆహార్యంతోనే ట్రస్ అందరినీ ఆకట్టుకోవడం గమనార్హం. ఇలా తన వస్త్రధారణతోనే కాదు.. తన హోరాహోరీ ప్రచారంతోనూ బ్రిటన్ ప్రజల మనసులు గెలుచుకున్నారామె. పెరుగుతున్న ధరలను ప్రజలు తట్టుకునేలా పన్ను రాయితీ కల్పిస్తానని వారికి వాగ్దానం చేసి.. అందరి దృష్టినీ ఆకర్షించారు. తద్వారా అప్పటి థాచర్ ప్రజాకర్షక హామీల్ని మరోసారి గుర్తు చేశారు. ఆమె కూడా ప్రధాని రేసులో ఉన్నప్పుడు వ్యక్తిగత ఆదాయపు పన్నును తగ్గిస్తానని ప్రకటించారు. ఇలా చాలా విషయాల్లో థాచర్‌ను అనుకరించే ట్రస్‌కు 'మార్గరెట్ థాచర్ 2.0' అనే పేరు కూడా ఉంది. తాజాగా జరిగిన ఎన్నికల్లో భారత సంతతికి చెందిన రిషీ సునాక్‌పై విజయం సాధించి.. ఆ దేశ




మూడో మహిళా ప్రధానిగా చరిత్రకెక్కారు ట్రస్. మార్గరెట్ థాచర్, థెరిసా మే తర్వాత.. ఈ పదవిని చేపట్టబోయే మూడో మహిళగా ఘనత సాధించారామె. ❑

## నేటి అలంకరణ

# శ్రీ మహాలక్ష్మిదేవిగా దుర్గమ్మ



" లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం"

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 6వ రోజున కమలాలను రెండు చేతులతో ధరించి, వరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, ఇరు దిశలా గజరాజులు సేవిస్తుండగా శ్రీమహాలక్ష్మి రూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. మహాలక్ష్మీ దేవి సర్వమంగళకారిణి. ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ముల సమిష్టి రూపమే మహాలక్ష్మి. ఈ తల్లి క్షీరాబ్ధి పుత్రిక. చంద్రుని సహోదరి. శ్రీహరి పట్టపురాణి. డోలాసురుడనే రాక్షసుడ్ని సంహరించిన దేవత.

**అలంకారం:** అమ్మవారిని గడపపచ్చ, ఎరుపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మి స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. ఎరుపు రంగు పూలతో, లక్ష్మి స్తోత్రాలు పఠిస్తూ లక్ష్మి యంత్రాన్ని పూజించాలి.

**నివేదన:** శ్రీమహాలక్ష్మిదేవి అమ్మవారికి పూర్ణాలు నివేదన చేయాలి.

–భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# వేపకాయ బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఏడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఏడు వరుసఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు. వేపకాయ బతుకమ్మగా ఆడతారు.

**ఈ రోజు నైవేద్యం :** సకినాల పండిని వేపకాయ పరిమాణంలో చేసి నూనెలో వేయిస్తారు.(వేపకాయ బతుకమ్మ)

# అందమైన అమ్మ నగలు

శరన్నరాత్రులు

అద్వితీయమైన అందం.. అమ్మది. దసరా ఉత్సవాల్లో మాత్రమే అలంకరించే ఈ నగలతో.. బెజవాడ దుర్గమ్మ అందం రెట్టింపవుతుంది. స్వర్ణకవచం, అభయముద్రలు, త్రిశూలంతో స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి మెరిసిపోతుంటే, బాల త్రిపుర సుందరీదేవి బంగారు కిరీటం, ముత్యాల హారాలతో మురిసిపోతుంది. ఇక సరస్వతీదేవి రూపం.. బంగారువీణ, పగడాల హారం, వడ్డాణంతో చూడ్డానికి రెండుకళ్లూ సరిపోవు. కాసులపేరు పూలజడ ఏ రూపానికైనా ఒదిగిపోతాయి.






















# నవరాత్రుల్లో ఉపవాసం ..

నవరాత్రుల వంటి ప్రత్యేక పర్వ దినాల్లో చాలామంది ఉపవాసానికి ఉపక్రమిస్తుంటారు. ఈ క్రమంలో కొంత మంది రోజంతా ఏమీ తినకుండా కడుపు మాడ్చుకుంటుంటారు. నిజానికి ఉపవాసం పేరుతో అలా కడుపు మాడ్చుకోవడం వల్ల లేనిపోని అనారోగ్యాల బారిన పడతామంటున్నారు పోషకాహార నిపుణులు. నిర్ణీత వ్యవధుల్లో సాత్వికాహారం తీసుకుంటూ అటు శరీరానికి శక్తి అందిస్తూనే, ఇటు ఆరోగ్యాన్నీ సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు. ఈ క్రమంలో అమ్మవారిని కొలిచే అతివలు ఆరోగ్యానికి లోటు లేకుండా, ఉత్సాహం తగ్గకుండా ఉప వాసం ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం రండి..

**రోజును ఇలా ప్రారంభించండి.** కొంతమందైతే రోజంతా నోట్లో పచ్చి మంచినీళ్లైనా పోయకుండా ఉపవాసం చేస్తుంటారు. కానీ అది సరైన పద్ధతి కాదు. ముందుగా మనం లేవగానే మన శరీరంలోని మలినాలను బయటికి పంపించాలి. అప్పుడే జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. అలాగే జీవక్రియలూ చురుగ్గా మారతాయి. కాబట్టి ఉపవాసం ఉన్నప్పటికీ ఉదయం లేవగానే నిమ్మరసం కలిపిన గ్లాసు గోరువెచ్చటి నీళ్లు తాగాలి. ఆపై ఏదైనా హెర్బల్ టీ (పుదీనా ఆకులు, అల్లం, తులసి ఆకులు, మిరియాలు, లవంగాలు, సోంపు, జీలకర్ర, వంటి పదార్థాలతో తయారుచేసుకోవచ్చు) తీసుకోవాలి. ఇక దీని తర్వాత నానబెట్టిన నట్స్, గింజలు లేదంటే ఏదైనా పండు తినచ్చు.

**శారీరక శక్తి కోసం..** ఉపవాసం పేరుతో రోజంతా తినకుండా ఉంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయులు పడిపోతాయి. కాబట్టి ఉపవాసం ఉన్నా పూర్తిగా కడుపు మాడ్చుకోవడం అస్సలు కరక్ట్‌కాదు. నిర్ణీత వ్యవధుల్లో పండ్లు తీసుకోవాలి. ఇక మధ్యమధ్యలో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి అందుతుంది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఎలాగూ ఉపవాసం కదా.. అన్నం తినడం లేదు కదా అని స్వీట్లు, డీప్ ఫ్రై చేసిన స్నాక్స్.. అస్సలు తీసుకోవద్దు.

**వాటిక ప్రత్యామ్నాయంగా...** ఉపవాసం సమయంలో చాలామంది మహిళలు అన్నానికి బదులుగా గోధుమ పిండి, బియ్యప్పిండితో చపాతీలు, ఇతర పిండి వంటలు చేసుకొని తీసుకుంటుంటారు. కానీ ఈ సమయంలో వీటికి బదులుగా రాజ్‌గిరా, బక్‌వీట్, వాటర్ చెస్ట్ నట్స్.. వంటి పదార్థాలతో తయారుచేసిన పిండి (ఇవన్నీ సూపర్ మార్కెట్స్‌లో దొరుకుతాయి)ని ఉపయోగించాలి. తద్వారా ఎక్కువ సేపు ఆకలేయకుండా ఉంటుంది. ఇతర పదార్థాలపకి మనసు మళ్లదు.




**మంచి కొవ్వులే మేలు !** ఇక ఉపవాసం సమయంలో చాలామంది పాలు, మజ్జిగ.. వంటివి తీసుకుంటూ ఉంటారు. అయితే ఈ క్రమంలో కొవ్వులు అధికంగా ఉండేవి కాకుండా.. కొవ్వు తొలగించినవి లేదంటే తక్కువ కొవ్వులున్న పాలు, మజ్జిగ.. వంటివి తీసుకోవడం మంచిది. ఇలా చేయడం వల్ల శరీరంలో కొవ్వు స్థాయులు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే మచి కొవ్వులు పుష్కలంగా లభించే పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి అదుతుంది. వాటిలోని పీచు పదార్థాం ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తుంది. అలాగే జీర్ణక్రియ సాఫీగా సాగేందుకు ఉపకరిస్తుంది.

**నీటి స్థాయులు తగ్గకుండా ...** శరీరంలో నీటి శాతం తగ్గపోయినా నీరసించిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఉపవాసం సమయంలో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలంటే నీళ్లు తాగడం, మధ్యమధ్యలో మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు, నిమ్మరసం–తేనె కలిపిన నీళ్లు తీసుకోవడం మంచిది. వీటితో పాటు కీరా, టొమాటో.. వంటి కాయగూరల్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయురలు తగ్గకుండా కాపాడుకోవచ్చు. తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉండడంతో పాటు ఇతర అవయవాల పనితీరుపై కూడా ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపడవచ్చు.

**వీరికి ఉపవాసం వద్దు...** వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, గర్భం ధరించిన మహిళలు ఈ పండగ సమయంలో ఉపవాసం ఉండకపోవడమే ఉత్తమం. ఎందుకంటే ఉపవాసం వల్ల సరైన సమయానికి ఆహారం అందక.. వారిక ఇరక్తంలో చక్కెర స్థాయులు పడిపోయే అవకాశం ఉంది తద్వారా లేనిపోని అనారోగ్యాలు కొనితెచ్చుకున్నట్లవుతుంది. కాబట్టి ఇలాంటి వారు ఉపవాసం జోలికి పోకుండా కడుపునిండా పోషకాహారంతీసుకోవడంతో పాటు నిపుణులు చెఇప్పనట్లుగా ఆరోగ్యవంతైన ఆహార నియమాలు పాటించడం వల్ల ఈ దసరి శరన్నరాత్రుల్ని ఆనందంగా ఉత్సాహంగా గడపచ్చు.



## చెలి చిట్కా



నిమ్మపండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑

నవరాత్రుల్లో మనమేమో పూజలతో హడావుడిగా ఉంటాం. పిల్లలకేమో సెలవులు. వాళ్లేమో ఏమీ తోయడం లేదంటూ గోల పెడుతుంటారు. పండగ వైశిష్ట్యం తెలియజేస్తూనే.. వాళ్లూ ఉత్సాహంగా గడిపేయాలా? అయితే..

# ఈ సెలవుల్లో పిల్లలు ఉత్సాహంగా..

**నవరాత్రులు, బతుకమ్మ..** వీరి వెనుక కథలను చెప్పండి. దసరా ఎందుకు చేసుకుంటామో వివరించండి. శ్రద్ధగా వింటారు. దీని ద్వారా సంప్రదాయాన్ని పరిచయం చేసిన వారవుతారు. పురాణ కథల పుస్తకాలను కొనడమో, వాటిని నెట్‌లోంచి ప్రింట్ తీసివ్వడమో చేయండి. చదివి వాళ్లకేం అర్థమైందో చెప్పమనాలి. లేదా రాయమనండి. దీంతో పుస్తక పఠనం అలవాటవుతుంది. అప్పుడప్పుడూ క్విజ్, పరీక్షల్లా పెట్టి బహుమతుల్వివ్వండి. ఇంకాస్త ఉత్సాహంగా కొనసాగిస్తారు.

**పండగలంటే ఎంత పని?** ఇల్లు శుభ్రం చేయడం, సర్దడం వంటివన్నీ ఒక్కరే చేయకండి. పూలు కోయడం, పూజగది అలంకరణలో సాయం, వస్తువులు తుడవడం వంటివి ఇల్లలకు అప్పజెప్పండి. భోజనాలు సర్దడం, అదరికీ మంచినీరు అందించం లాంటివీ చేయించండి. వేడుకలతో ఆనందమే కాదు. దాని వెనక ఉండే శ్రమా అర్థమవుతుంది బాధ్యతా అలవాటవుతుంది.


క్లే, కలర్ పేపర్లు, చార్టులు తెచ్చిపెట్టండి. వాటితో అమ్మఆరు, రావణుడి బొమ్మలు తయారు చేయమనండి, ఒక్కసారిగా చేయాలంటే వాళ్లకీ కష్టమే! యూట్యూబ్ వీడియోల సాయం తీసుకోమనచ్చు. వాటిని ఇంట్లో అలంకరణ వస్తువులుగా ఉంచడమో, ప్రేములుగా చేసి గోడలకు వేలాడదీస్తే కొత్త ఆలోచనలకు పదును పెడతారు. తద్వారా సృజనాత్మకతా అలవడుతుంది.

- పిల్లలందరినీ ఓ చోట చేర్చండి. వారాంతాల్లో వాళ్లకి నచ్చిన ఆహార పదార్థాలు తయారు చేయండి. బయటికి తీసుకెళ్లడమో, ఇంట్లోనే పార్టీలా ఏర్పాటు చేస్తే సరి. నలుగురి లో కలవడం, వాళ్ల వస్తువులు పంచుకోవడం అలవాటవుతుంది. ఫొటో



సెషన్‌నీ ఏర్పాటు చేస్తే వాళ్లకీ మంచి జ్ఞాపకాలు ఇచ్చినవారవుతారు. ❑

# ఓపిక తగ్గుతోంటే..



వాతావరణ మార్పులు ఒక కారణమైతే.. వేళకి తినకపోవడం, పనంటూ ఉరుకులు పరుగులు.. లాంటివన్నీ మనకు నీరసం తెప్పించేవే? అందుకే పని అలా పూర్తవగానే ఒంట్లో సత్తువంతా ఆవిరై పోయినట్లుగా కూర్చుండి పోతాం. దీనికి చెక్ పెట్టాలంటే..

- ఇంట్లోవాళ్లకి బాగోకపోతే దగ్గరఉండి సపర్యలు చేస్తాం. మన విషయానికొచ్చేసరికి ఒక ట్యాబ్లెట్ వేసుకొని తిరిగి పనిలో పడతాం. తగినంత విశ్రాంతి లేకపోతే శరీరం మాత్రం ఎలా కోలుకుంటుంది? ఇలాంటప్పుడూ అన్నీ దగ్గరుండి చేయాలన్న తాపత్రయం వద్దు. ఇంకాస్త నీరసపడిపోతారు.

చిన్నచిన్న పనులు వరకూ సరే! మిగతావి ఇంట్లోవాళ్లకి అప్పజెప్పండి.

- పిల్లలు మిగిల్చారనో, అప్పటికప్పుడు ఆకలికి చెక్ చెపొప్పచ్చని చల్లగా మారినవి. టీ బిస్కెట్లను తీసుంటున్నారా? ఇవి నీరసాన్ని పెంచేవే.

సమయం లేదనుకున్నప్పుడు పల్లీలు. నట్స్, పండ్లు వంటివి తీసుకోండి. వృథా అవుతాయని మీ పొట్టలో మాత్రం వేయొద్దు.

- రోజూ మీ ఆహారంలో పప్పుధాన్యాలు, గింజలను తప్పనిసరి చేసుకోండి. తగినంత ప్రొటీన్ అందితేనే శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. తేలికపాటి వ్యాయామాల్నీ దినచర్యలో తప్పక భాగం చేసుకోవాలి. విటమిన్ ఇ కణాలపై ఒత్తిడి కలగకుండా చూసుకుంటుంది. ఇది ఎక్కువగా ఉండే గుమ్మడి విత్తనాలు. బాదం వంటివాటిని ఎక్కువగా తినాలి.
- చివరగా.. పనంతా పూర్తయ్యాక తప్పదు కాబట్టి నిద్ర ఆన్నట్లుగా కాక ఒక సమయాన్ని నిర్దేశించుకోండి. పని పూర్తయినా కాకపోయినా ఆ సమయానికి పడుకునేలా చూసుకోండి. నిద్రలేమి కూడా నీరసానికి కారణమే. సమయం ఉంటే పగలైనా చిన్న కునుకు తీయండి. దీంతోపాటు తగినంత నీరూ తీసుకుంటే నీరసానికి చెక్ పెట్టేయడం సులువే. ❑

# నువ్వుల బొబ్బట్లు

**కావలసినవి :** తెల్లనువ్వులు : 2 కప్పులు, బెల్లం తురుము : 2 కప్పులు, యాలకులపొడి : ఒకటిన్నర టీస్పూన్లు, జాజిపువ్వు పొడి : పావుటీస్పూను, మైదా పిండి : ఒకటిన్నర కప్పులు, నూను లేదా నెయ్యి: వేయించడానికి సరిపడా, ఉప్పు: చిటికెడు.

తయారుచేసే విధానం : మైదాపిండిలో ఉప్పు, కొద్ది నెయ్యి వేసి కలపాలి. తరవాత తగినన్ని నీళ్లుపోసి, పూరీపిండిలా కలిపి తడిబట్ట కప్పి ఉంచాలి. బాణలిలో నువ్వులు వేసి బంగారు వర్ణంలోకి వచ్చేవరకూ వేయించాలి. చల్లారిన తరవాత బెల్లం తురుము వేసి రెండూ కలిపి మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. లేదా రోట్లో దంచినా మంచిదే. తరవాత యాల కులపొడి, జాజిపువ్వు పొడి కూడా కలిపి ఉంచాలి. మైదా పిండిని చిన్న ఉండలగా చేసుకోవాలి. ఒక ఉండని పూరీ లా వత్తి అందులో నువ్వుల మిశ్రమం పెట్టి బొబ్బట్లు మాదిరిగా వత్తాలి. ఇలాగే అన్నీ చేసు కుని నూనె లేదా నెయ్యి వేస్తూ పెనంమీద కాల్చి తీయాలి. ❑



ఆట

# టి20 ప్రపంచకప్ విజేతకు ప్రైజ్‌మనీ రూ.13కోట్లు!




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా వేదికగా అక్టోబరు 16నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ సందడిచేస్తుంది. ఈ మెగా టోర్నీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. మరోవైపు ఐసిసి ఈ టోర్నీ విజేతకు ప్రైజ్‌మనీకింద ఎంతమొత్తం దక్కుతుందోకూడా వెల్లడించింది. ఐసిసి టి20 ప్రపంచకప్ 2022 టోర్నీ విజత జట్టుకు ప్రైజ్‌మనీకింద 1.6 మిలియన్ డాలర్లు అందుతాయి. అంటే భారతీయ కరెన్సీలో సుమారు 13కోట్ల రూపాయలు. రన్నరప్ టీమ్‌కు ఎనిమిది లక్షల డాలర్లు అంటే 6.5 కోట్లు అందచేస్తారు. ఇక సెమిఫైనల్ విజేతలు, గ్రూపుదశలో విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీ కూడా వెల్లడించింది. ఈ టోర్నీలో అన్ని జట్లకు ప్రైజ్ మనీ అందించేందుకు ఐసిసిమొత్తం 5.6 మిలియన్ డారల్లు అంటే 45.68కోట్లు ఖర్చుచేస్తోంది. సెమి ఫైనల్‌లో ఓటమి పాలయిన రెండుజట్లకు నాలుగు లక్షల డాలర్లు అంటే 3.25కోట్లు ఇస్తారు. సూపర్ 12దశనుంచి వైదొలిగిన ఎనిమిది జట్లకు 70వేల డాలర్లు అందిస్తారు. టోర్నీ మొదైలన నాటినుంచి కిందటి ఏడాది తరహాలోనే ఒక్కోజట్టుకు ఒక్కో విజయానికి 40 వేల డాలర్లుచొప్పున అంటే 32 లక్షలచొప్పునప్రైజ్‌మనీ ఇస్తారు. సూపర్12 దశలో ఇలాంటివి మొత్తం 30 మ్యాచ్‌లుంటాయి.

ఈసారి పొట్టిక్రికెట్ ప్రపంచకప్ కోసం 16 టీమ్‌లు పోటీపడుతున్నాయి. భారత్‌తో పాటు అస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌జట్లు నేరుగా సూపర్12 దశకు నామినేట్ అయ్యాయి. మిగిలిన నాలుగుస్థానాలకోసం మరో 8 జట్లు శ్రీలంక వెస్టిండీస్, నమీబియా, నెదర్లాండ్, యుఎఇ, స్కాట్లాండ్, ఐర్లాండ్, జింబాబ్వేలు పోటీపడతాయి. ఈ టీమ్‌లమధ్య జరిగేమ్యాచ్‌ల్లో విజేతలుగా నిలిచిన నాలుగుజట్లు సూపర్12దశకు అర్హత సాధిస్తాయి. ఆస్ట్రేలియా వేదికగా 2ఈనెల 16నుంచి నవంబరు 13వరకూ ఈ మెగ ఆటోర్నీ జరుగుతుంది.



## రోహిత్‌కు అభిమాని పాదాభివందనం

**తిరువనంతపురం:** నగరంలోని గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ గ్రౌండ్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టి20లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ఫ్యాన్ ఒకరు భద్రతా సిబ్బందికళ్లుగప్పి మైదానంలోకి పరుగెత్తుకొచ్చాడు. నేరుగా రోహిత్‌శర్మవద్దకు వచ్చి పాదాభివందనంచేసాడు. అనంతరం రోహిత్‌ను రిక్వెస్ట్‌చేసి సెల్ఫీ తీసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌అయ్యాయి. దక్షిణాఫ్రికాపై టాస్ గెలిచి ఫీల్డింగ్ తీసుకున్న రోహిత్ అప్పుడే క్రీజులోకి అడుగుపెడుతుండగా ఈ ఘటనజరిగింది. ఈ పరిణామానికి రోహిత్‌సహా ఆటగాళ్లంతా ఆశ్చర్యపోయారు. సదరు అభిమాని చెప్పులు లేకుండా మైదానంలోకి రావడం గమనార్హం. తన దేవుడిని కలిసి కాళ్లు మొక్కేందుకు ఆ ఫ్యాన్ చెప్పులు లేకుండా మైదానంలోకి వచ్చాడు చూసారా అది నిజమైన భక్తిఅంటూ నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ అభిమానిని వెంటనే అక్కడినుంచి పంపించివేసారు. మైదానంచుట్టూ రోహిత్‌శర్మ, కోహ్లీల భారీ కటౌట్లను అభిమానులు ఏర్పాటుచేసారు.



## నేటినుంచే మహిళల ఆసియాకప్ షురూ

### బంగ్లాదేశ్‌లో తొలిరోజు శ్రీలంకతో భారత్ పోటీ

**న్యూఢిల్లీ:** భారత మహిళల టి20 ఆసియా క్రికెట్ కప్ నాలుగో ఎడిషన్ ఝశనివారంనుంచే బంగ్లాదేశ్‌లోప్రారంభం అవుతోంది. ఈ టోర్నీలో మొత్తం ఏడుజట్లు పోటీపడుతున్నాయి. రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతుంది. ప్రతిజట్టు ఆరుమ్యాచ్‌లు ఆడుతుంది. మొదటినాలుగుజట్లు సెమిఫైనల్‌కు వస్తాయి. లీగ్‌దశ అక్టోబరు 11వరకూ కొనసాగుతుంది. సెమీఫైనల్స్ అక్టోబరు 13, ఫైనల్ మ్యాచ్ అక్టోబరు 15న జరుగుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన బంగ్లాదేశ్ టోర్నమెంట్ తొలిమ్యాచ్‌లో థాయిలాండ్‌తో ఆడుతుంది. అదేరోజు భారత్ రెండోమ్యాచ్‌లో శ్రీలంకతో పోటీపడుతుంది. ఈ టోర్నీలో భారత్ టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుంది. టీమిండియా వుమన్ జట్టులో కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన, దీప్తిశర్మ, షెఫాలీవర్మ, జెమీమా రోడ్రిగ్స్, సబ్బినేని మేఘన, రిచాఘోష్ వికెట్‌కీపర్, స్నేహరాణా, దయాళన్ హేమలత, మేఘనాసింగ్, రేణుకా ఠాకూర్, పూజావస్త్రాకార్, రాజేశ్వరి గైక్వాడ్, రాధా యాదవ్, కెపినవ్‌గిరేలుంటారు. రిజర్వు ప్లేయర్లుగా తానియా సప్నాభాటియా, సిమ్రాన్‌దిల్ బహాదూర్‌లుంటారు.

## బుమ్రాస్థానంలో హైదరాబాదీ మహ్మద్ సిరాజ్!



**న్యూఢిల్లీ:** గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు దూరం అయిన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా స్థానంలో హైదరాబాద్‌క్రికెటర్ మహ్మద్‌సిరాజ్‌కు స్థానం దక్కింది. దక్షిణాఫ్రికాతో మూడు టి20 సిరీస్‌లలో మిగిలిన రెండుమ్యాచ్‌లకోసం పేసర్ మహ్మద్‌సిరాజ్‌ను బిసిసిఐ ఎంపికచేస్తూ శుక్రవారం ప్రకటించింది. వెన్నెముక గాయం కారణంగా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కు దూరం అయినట్లు బిసిసిఐ వెల్లడించింది. ప్రస్తుతం బుమ్రా వైద్యబృందం పర్యవేక్షనలో ఉన్నాడు. అలాగే బుమ్రా వచ్చే ప్రపంచకప్‌కు అందుబాటులోకి రావడం కూడా అనుమానమే. బుమ్రా దూరం అయితే స్టాండ్‌బై బౌలర్ల జాబితాలో ఉన్న మహ్మద్‌షమీ, దీపక్‌చాహర్‌లలో ఒకరిని తీసుకునే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకూ ఐదు టి20లు ఆడిన 28 ఏళ్ల సిరాజ్ చివరిసారి ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన శ్రీలంకతో టి20 సిరీస్‌లో ఆడాడు. ప్రస్తుతం వార్విక్‌షైర్‌తరపున కౌంటీల్లోఆడుతున్నాడు. ఇటీవలే సోమర్‌సెట్‌తోజరిగినమ్యాచ్‌లో తన ప్రదర్శనతో చెలరేగాడు.మ్యాచ్‌లో ఏకంగా ఐదు వికెట్లు తీసాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో త్రివేంద్రం మ్యాచ్ భారత్ గెలిచింది. ఇతర మ్యాచ్‌లు అక్టోబరురెండున గౌహతిలోని బర్సపరా క్రికెట్‌స్టేడియం, నాలుగోతేదీ ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలలో జరుగుతాయి.



## గోల్ఫ్‌స్టార్‌గా ధోనీ

**ముంబయి:** మిస్టర్‌కూల్‌ధోనీ కొత్త అవతారం ఎత్తాడు. క్రికెటర్‌నుంచి మరో కొత్త రూట్‌కు వచ్చాడు. గోల్ఫ్‌తో కొత్తకెరీర్‌ను ప్రారంభించాడు. ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్‌ఆఫ్ ఇండియా తమ సోషల్‌మీడియాలో ధోనీ గోల్ఫ్ ఆడిన విడియోను షేర్‌చేసింది. కెప్టెన్‌కూల్ ఇన్‌ది గోల్ఫ్‌హౌస్ అంటూ క్యాప్షన్ జతచేసింది. ధోనీతోపాటు టీమిండియా దిగ్గజం కపిల్‌దేవ్‌కూడా గోల్ఫ్‌ఆటలో భాగస్వామి అయ్యాడు. ధోనీ గోల్ఫ్‌అడుతుంటే ఒకప్రొఫెషనల్ ప్లేయర్‌గా కనిపించాడు.

## పివిసింధు హోంటూర్ చేసిన అనుపమ్‌ఖేర్!



**హైదరాబాద్:** పివిసింధు స్వగృహానికి విచ్చేసిన ప్రముఖ బాలివుడ్‌నటుడు అనుపమ్‌ఖేర్ ఆమెకు లభించిన అవార్డులు,పతకాలుచూసి ఆశ్చర్యపోయారు. భారత్‌కు రెండు ఒలింపిక్ పతకాలుతెచ్చిన మన తెలుగు కిరీటి పివిసింధూ హోంటూర్ ఇపుడు ట్రెండింగ్ అవుతోంది. కాశ్మీరీఫైల్స్, కార్తికేయ2 ఫేమ్ నటుడు అనుపమ్‌ఖేర్ ఇటీవల పివిసింధు ఇంటికి వచ్చినసందర్భంగా ఆమె పతకాలను తన కెమేరాలో బంధించి హోమ్‌టూర్‌చేసారు. ఆమె విజయాలనుచూసిన ఖేర్ కన్నీళ్లసైతం పెట్టుకున్నాడు. ఇల్లు మొత్తం అవార్డులు, ట్రోఫీలతో నిండిపోయింది. ఆమెతో కలిసి ఒక విడియోనుచేసిన అనుపమ్ ఆ విడియోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ సింధు విజయాలపై వ్యాఖ్యానించారు. నాకు చాలా అవార్డులున్నాయని ఇప్పటివరకూ గర్వపడేవాడినని, అంతకుమించిన అద్భుతం పివిసింధు అని అన్నారు. అసలు ట్రోఫీలుపెట్టేందుకు ఎక్కడా స్థలమే లేదని ఆవెను ప్రశంసించారు. ఎనిమిదేళ్లవయసునుంచి ఆమె విజయాలు తనకు ఆశ్చర్యం కలిగించాయన్నారు. సింధు దేశానికి గర్వకారణమని, ఆమె ఈ దేశపు బిడ్డ అని మనందరికీ మోటివేషనల్ హీరో అంటూ అనుపమ్ తనభావాలుపంచుకున్నారు. భారతీయ సినిమా గర్వించదగిన నటుల్లో ఒకరైన ఖేర్ తన ఇంటికా రావడం తనకు లభించిన అరుదైన అదృష్టమని పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.